ప్రకటనల కోసం
సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి


www.janamsakshi.org

RNI NO.TELTEL / 2013 /50370

శుక్రవారం 18.07.2025 | సంపుటి :11 సంచిక : 360 | పేజీలు :12 వెల : రూ. 4/-

సామాన్యుని స్వరం
JANAMSAKSHI TV

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



## అహ్మదాబాద్ విమాన ప్రమాదం..

# పైలెట్ల తప్పిదమే..

అమెరికా పత్రిక వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనం

ఖండించిన ఇండియా పైలెట్ల ఫెడరేషన్

న్యూఢిల్లీ(జనంసాక్షి):ఎయిరిండియా ఏఐ 171 దర్యాప్తు పూర్తికాకుండానే ముందస్తుగానే పైలట్లపై నిందలు వేయడంపై ది ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు బుధవారం రాత్రి ఓ ప్రకటన జారీ చేసింది. ప్రాథమిక దర్యాప్తులోని అంశాలు, విమాన ప్రమాదంపై వస్తున్న వ్యాఖ్యానాల పైనా మండిపడింది. ''పైలెట్స్ అసోసియేషన్ ప్రతినిధులను దర్యా ప్తు నుంచి దూరంగా మిగతా 2లో..



## పరిశుభ్రతలో మరోసారి సత్తాచాటిన నగరం..

# మళ్లీ ఇండోరే..

వరుసగా ఎనిమిదోసారి 'స్వచ్ఛ సర్వేక్షణ్' అవార్డు కైవసం

'వ్యర్థాల రహిత నగరం' కేటగిరీలో హైదరాబాద్‌కు 7 స్టార్ రేటింగ్

న్యూఢిల్లీ(జనంసాక్షి):మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నగరం పరిశుభ్రతలో మరోసారి సత్తా చాటింది. దేశంలోనే అత్యంత పరిశుభ్ర నగరాల జాబితాలో తొలిస్థానం దక్కించుకొంది. 2024-25 సంవత్సరానికి గానూ ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు ల్లో వరుసగా ఎనిమిదోసారి కైవసం చేసుకుంది. గుజరాత్‌లోని సూరత్ రెండో స్థానాన్ని దక్కించుకుంది. మిగతా 2లో..





## హైకోర్టులో సీఎం రేవంత్‌కు ఊరట

గచ్చిబౌలి పిఎస్‌లో నమోదైన కేసు కొట్టివేత 12లో

## సెమీ కండక్టర్ ప్రాజెక్టులను

# ఆమోదించండి

## నూతన రైల్వే ప్రాజెక్టులను మంజూరు చేయండి



కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. చిత్రంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, రఘువీర్ రెడ్డి

కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయండి

కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

ఢిల్లీ(జనంసాక్షి): తెలంగాణలో సెమీకండక్టర్ ప్రాజెక్టులకు త్వరగా ఆమోదం తెలపాలని కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, నూతన ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణం, ప్రపంచ స్థాయి పరిశోధన, అభివృద్ధి కేంద్రాల తెలంగాణలో ఉన్నందున ప్రతిపాదిత అడ్వాన్స్‌డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజీ టెక్నాలజీస్ ప్రాజెక్ట్, మైక్రో ఈఓంపీ ఎల్ఈడీ డిస్ప్లే ఫ్యాబ్ ప్రాజెక్ట్ క్రిస్టల్ మ్యాట్రిక్స్ కు ఆమోదం తెలపాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రైల్ భవన్‌లో గురువారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ముచ్చెర్లలో హైటెక్ ఎలక్ట్రానిక్స్ పార్క్ ఏర్పాటుకు ఈఎంసీ 2.0 పథకం కింద తెలంగాణ వినతిని కేంద్ర మంత్రి మిగతా 2లో..

# గత ప్రభుత్వంపై విచారణ సాగుతోంది

- క్లైమాక్స్‌లో అసలు నేరస్థుల అరెస్టు తప్పదు
- కేంద్రం పిలిస్తే వెళ్లకుండా కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు వెళ్లాలా?
- కేంద్రంతో చర్చించకుంటే సమస్యలెలా పరిష్కారమెలా?
- కల్వకుంట్ల కుటుంబం కడుపునిండా విషమే
- పక్క రాష్ట్ర సీఎంలతో చర్చలు జరపకుంటే ఎలా?
- తుమ్మడిహట్టికోసం మహారాష్ట్ర సీఎంతో మాట్లాడుతా
- కేంద్రమంత్రికిషన్ రెడ్డి లేఖలుకాదు..ప్రణాళికతో రావాలి
- అన్ని కేసులపైనా పక్కా విచారణ జరుగుతోంది
- సిబిఐ పేరుతో రాజకీయం చేయాలనుకుంటున్న బిజెపి
- నా సవాల్ కేసీఆర్‌కే తప్ప కేటీఆర్‌కు కాదు
- ఢిల్లీలో మీడియా చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ(జనంసాక్షి): కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకుని మాట్లాడుతోందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి తగిన సూచనలు ఇవ్వాలని.. వాటిని స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులతో జరిగిన సమావేశాల అనంతరం మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పలు అంశాలపై స్పష్టత ఇచ్చారు. తన పాలనపై విమర్శలు చేసే ప్రత్యర్థులపై సూటిగా వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా బీజేపీ, మిగతా 2లో..

ఫోన్ ట్యాపింగ్ కేసు..

# బండికి సిట్ నోటీసులు

24న హాజరు కావాలని కేంద్రమంత్రికి తాఖీదులు

హైదరాబాద్(జనంసాక్షి):ఫోన్ ట్యాపింగ్ కేసులో ఈనెల24న విచారణకు రావాలని కోరుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కి సిట్ నోటీసులు జారీ చేసింది. కేంద్ర మంత్రితోపాటు పీఆర్వో, పీఏలకూ సిట్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. హైదరాబాద్ లేక్ వ్యూ గెస్ట్ హౌజ్ లో స్టేట్ మెంట్ ఇచ్చేందుకు బండి సంజయ్ అంగీకరించారు. మిగతా 11లో..



# ముఖ్యమంత్రి రేవంత్‌వి అసత్య ఆరోపణలు

నాపై తప్పుడు ఆరోపణలు చేసినందుకు ఆయన్ను కోర్టుకు లాగుతా: కేటీఆర్

మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరిక



## కేటీఆర్ పిటిషన్లపై హైకోర్టులో విచారణ

ఆగస్టు 5కి వాయిదా వార్త 2లో

హైదరాబాద్(జనంసాక్షి): మీడియాతో చిట్‌చాట్ పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి తనపై అసత్య ఆరోపణలు చేశారని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. దిల్లీలో సీఎం చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. ''నాపై ఏదైనా డ్రగ్స్ కేసు నమోదైందా?దానితో నాకు సంబంధమున్నట్లు ఆధారాలున్నాయా?దమ్ముంటే బయటపెట్టాలని సీఎంను సవాల్ చేస్తున్నా. నేరుగా నా ముందు నిలబడే ధైర్యం లేక చిట్‌చాట్లు చేస్తున్నారు. ఇలా వ్యక్తిత్వ హననానికి పాల్పడటం సీఎంకు కొత్తకాదు. రేవంత్‌రెడ్డి.. మిమ్మల్ని కోర్టుకు లాగుతా. తప్పుడు ఆరోపణలకు మూల్యం చెల్లించుకోక తప్పదు. సీఎం క్షమాపణ చెప్పకపోతే మిగతా 2లో..

## న్యాయ నిపుణులతో సంప్రదించాకే



# బీసీ ఆర్డినెన్స్‌కు మద్దతిచ్చా

నా బాటలోకే బీఆర్ఎస్ నేతలు రాకతప్పదు.. కవిత సంచలన వ్యాఖ్యలు

- బీఆర్ఎస్ నాయకులు బీసీ ఆర్డినెన్స్‌పై మొహం చాటేశారని విమర్శలు
- తీన్మార్ మల్లన్న విమర్శలను ఖండించకపోవడంపై జాగృతి అధ్యక్షురాలు ఆగ్రహం

హైదరాబాద్(జనంసాక్షి): బీఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్సీ కవిత ఊహించని షాక్ ఇచ్చారు. ఇంటిపార్టీపై కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ కరెక్టే అని.. బీఆర్ఎస్ వాళ్ళు ఆర్డినెన్స్ వద్దని చెప్తున్నారు.. అది తప్పు అని కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ వాళ్ళు మెల్లగా తన దారికి రావాల్సిందే అని చెప్పారు. తాను న్యాయపరంగా అందరినీ సంప్రదించే కాంగ్రెస్ తెచ్చిన ఆర్డినెన్స్‌ను సమర్థిస్తున్నానని చెప్పుకొచ్చారు. ఇందుకోసం వారు నాలుగు రోజులు టైం తీసుకుంటారేమో అంతే అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. 2018 చట్ట సవరణ చేసి ఆర్డినెన్స్ తేవడం సబబే అని రేవంత్ సర్కార్ కు బహిరంగ మద్దతును ప్రకటించారు. న్యాయనిపుణులతో చర్చించిన తర్వాతే ఆర్డినెన్స్‌కు తాను మద్దతు ఇస్తున్నట్లు చెప్పారు. తనపై తీన్మార్ మల్లన్న చేసిన కామెంట్స్ కు బీఆర్ఎస్ పార్టీ రియాక్ట్ కాలేదని.. దానిని వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. హైదరాబాద్ లోని తన నివాసంలో మీడియా చిట్ చాట్ లో ఎమ్మెల్సీ కవిత ఈ వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే ఎమ్మెల్సీ కవిత, కేటీఆర్ మధ్య దూరం పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. అన్నా చెల్లాల మధ్య గ్యాప్ రావడానికి కారణాలు ఏంటి అనేది ఇప్పటికి ఇంకా తెలియరాలేదు. ఇదిలా ఉంటే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటీఆర్.. కవితకు షాక్ ఇచ్చారు. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఇంఛార్జ్‌గా ఉన్న కవిత స్థానంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నియమించారు. కేటీఆర్ తీసుకున్న ఈ నిర్ణయం గులాబీ పార్టీలో, మిగతా 2లో..

# యూపీలో తుపాకీ రాజ్యం



## 8 ఏళ్లు.. 15వేల ఎన్‌కౌంటర్లు



ఎన్‌కౌంటర్ (ఫైల్ ఫోటో..)

- హతులందరూ ఒకే వర్గానికి చెందినవారు
- ప్రత్యర్థులంతా ఒకే వర్గానికి, ప్రత్యర్థి వర్గానికి చెందినవారు
- ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అణిచివేస్తున్నట్టు వెల్లడిస్తున్న పోలీసులు
- గతం నుంచీ తప్పుబట్టిన సుప్రీం కోర్టు, ఎన్‌హెచ్ఆర్‌సీ
- ఎన్‌కౌంటర్ విధానాలను బేషరతుగా ఆపివేయాలని సర్వత్రా డిమాండ్లు
- ఇవి రాజకీయ హత్యలే అంటున్న ప్రతిపక్షాలు

లక్నో (జనంసాక్షి) : బూటకపు ఎన్‌కౌంటర్లు జరుపుతున్నట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉత్తర్ ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ సర్కారు మారణహోమాన్ని సృష్టిస్తున్నట్టు తెలుస్తోంది. ఎన్‌కౌంటర్లు చేసిన తీరు, ఆ తరహా చర్యలపైనా ఎన్నో ప్రశ్నలు, విమర్శలు వ్యక్తమవుతున్నాయి. చంపబడ్డవారు ఒక వర్గానికి చెందినవారని తెలుస్తుండగా.. ప్రత్యర్థులంతా కూడా ఒకే వర్గానికి, ప్రత్యర్థివర్గం వారుగా బహిర్గతమవుతుండగా గమనార్హం. యోగి ఎన్‌కౌంటర్ విధానాలపై ఇప్పటికే జ్యూడీషియల్ కమిషన్ సైతం ఏర్పాటుకాగా, న్యాయస్థానాలూ, పౌరహక్కుల సంఘాలూ సర్కారు తీరును తప్పుబట్టాయి. అయినప్పటికీ గత ఎనిమిదేళ్ల కాలంలో 15వేల ఎన్‌కౌంటర్లు మిగతా 9లో..

# మా ప్రయోజనాలు మేం చూసుకుంటాం

మీరు చెప్పినట్లు ఆడాల్నా..?

నాటో చీఫ్ వ్యాఖ్యలపై భారత్ ఘాటు ప్రతిస్పందన





న్యూఢిల్లీ(జనంసాక్షి):రష్యాతో వాణిజ్య బంధాన్ని తెంచుకోకుంటే సుంకాలు విధిస్తామంటూ నాటో చీఫ్ చేసిన వ్యాఖ్యలపై భారత్ ఘాటుగా స్పందించింది. 'నాటో'వి ద్వంద్వ ప్రమాణాలుగా అభివర్ణించింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ మీడియాతో మాట్లాడారు. నాటో చీఫ్ వ్యాఖ్యలు, జరుగుతున్న పరిణామాలను దగ్గర నుంచి పరిశీలిస్తున్నామని జైశ్వాల్ అన్నారు. భారత ప్రజల ఇంధన అవసరాలను తీర్చడం అత్యంత ప్రాధాన్య అంశమని పునరుద్ఘాటించారు. ఇందుకోసం మార్కెట్లలో అందుబాటులో ఉన్న అంశాలు, ప్రస్తుత ప్రపంచ పరిస్థితుల ఆధారంగా నడుచుకుంటామన్నారు. అదే సమయంలో 'ద్వంద్వ ప్రమాణాల' పట్ల అంతే జాగ్రత్త వహిసామని పేర్కొన్నారు. ఉక్రెయిన్‌తో యుద్ధం విషయంలో రష్యా వైఖరిపై ఇటీవల ట్రంప్ ఆగ్రహంగా ఉన్నారు. యుద్ధం ముగింపునకు 50 రోజుల్లో ఒప్పందం కుదుర్చుకోకుంటే పెద్దఎత్తున టారిఫ్‌లు విధిస్తామని మాస్కోను హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో నాటో సెక్రటరీ మిగతా 2లో..

శాంతిభద్రతల రక్షణలో సర్కారు

# విఫలం

- బీఆర్ఎస్ నేతల ఇళ్లపై దాడులు.. కేటీఆర్‌పై చిల్లర విమర్శలు మానాలి
- బీఆర్ఎస్ నేత హరీశ్ ఆగ్రహం



హైదరాబాద్(జనంసాక్షి) రాష్ట్రంలోలా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలం అయిందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర స్థాయి లో ధ్వజమెత్తారు. మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఇంటి పైన దాడి, నా క్యాంపు కార్యాలయం, పాడి కౌశిక్ రెడ్డి ఇంటి పైన, సునీత లక్ష్మారెడ్డి పైన , మర్రి రాజశేఖర్ రెడ్డిపైన దాడి చేస్తున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడి యాతో చిట్ చాట్ చేశారు. రాష్ట్రంలో పూ ర్తిగా శాంతి భద్రతలు కరువై హత్యలు, ఎక్కువ అవుతున్నాయి. మిగతా 2లో..

పసలేని వాదనలతో ప్రజలను

# తప్పుదోవ పట్టిస్తున్నాడు

- ఉనికి చాటుకునేందుకు హరీశ్ యత్నం
- దమ్ముంటే అసెంబ్లీలో ప్రాజెక్టులపై చర్చకు కేసీఆర్ రావాలి : టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



హైదరాబాద్(జనంసాక్షి): హరీష్‌రావు ఆరు అడుగులు పెరిగాడే తప్ప అర అంగుళం మెదడు పెంచు కోలేదని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ విమర్శించారు. హరీష్‌రావు వాదనలలో పసలేదన్నారు. ఢిల్లీ మీటింగ్‌లో ఏం జరిగిందో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ చెప్పిన తర్వాత హరీష్ రావు పిచ్చి వాగుడు వాగుతూ తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. సిఎంల భేటీపై హరీష్‌రావు చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ మిగతా 2లో..



# ఇరాక్‌లో ఘోర అగ్ని ప్రమాదం

షాపింగ్ మాల్‌లో మంటలు చెలరేగి 50 మంది మృతి

బాగ్దాద్(జనంసాక్షి):ఇరాక్‌లోని షాపింగ్‌మాల్‌లో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో 50 మంది ప్రాణాలు కోల్పోయారని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఆల్‌కుట్ ప్రాంతంలో జరిగిన ఈ ప్రమాదం బారినపడి మృతిచెందిన వారిలో పిల్లలు, చిన్నారులే ఎక్కువగా ఉన్నారని పేర్కొన్నాయి. సోషల్ మీడియాలో వెలుగులోకి వచ్చిన దృశ్యాల్లో మాల్‌లో చాలాభాగం మంటల్లో చిక్కుకుపోయినట్లు కనిపించింది ఐదంతస్థుల మాల్‌లో చోటుచేసుకున్న ఈ ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. 48 గంటల్లో ప్రాథమిక దర్యాప్తు వివరాలు వెల్లడిస్తామని స్థానిక యంత్రాంగం వెల్లడించింది. ఈ ఘటన నేపథ్యంలో ఆ భవనం, షాపింగ్ మాల్ యజమానిపై పలు కేసులు ఫైల్ అయ్యాయి.

పునరుత్పాదక ఇంధనాలపై

# సహకారం అందించాలి

సౌరవిద్యుత్ ఉత్పత్తి జోన్‌లను గుర్తించాలి

ప్రాజెక్టులకు అవసరమైన భూ సేకరణకు మద్దతు

ముఖ్యమంత్రి రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ

హైదరాబాద్(జనంసాక్షి): పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలకు తెలంగాణ ప్రభుత్వం సహకారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. తెలంగాణలోని అధిక సౌర విద్యుదుత్పత్తి సామర్థ్యం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు-చేయాలన్నారు. గ్రిడ్ స్టెబిలిటీ- మిగతా 2లో..

### అహ్మదాబాద్ విమాన ప్రమాదం..

# పైలెట్ల తప్పిదమే

ఉంచడంపై మా అసంతృప్తిని తెలియజేశాం. ప్రాథమిక నివేదికను అన్వయించడం, దానిని బహిర్గతం చేసిన విధానంపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాం. కాక్‌పిట్ వాయిస్ రికార్డర్‌లో ఎంచుకొన్న అంశాలను మాత్రమే ప్రస్తావించారు. అది పైలట్ల తప్పు అని చిత్రీకరించేటట్లు ఉంది. అటువంటి వైఖరి వల్ల ప్రయోజనం లేదు. సభ్యులు, ప్రజలు ఇప్పుడే ఓ నిర్ణయానికి రావొద్దని కోరుతున్నాం.అసలు పారదర్శకత, డేటా ఆధారిత, సమగ్ర దర్యాప్తు జరగకుండానే నిందను మోపడం తొందరపాటు అవుతుంది. అలాంటి వ్యాఖ్యలు అత్యున్నత స్థాయి శిక్షణ పొందిన సిబ్బంది ప్రొఫెషనలిజంను దెబ్బతీస్తాయి. దీంతోపాటు వారి కుటుంబసభ్యులు, ఆత్మీయులను అనవసరమైన బాధకు గురిచేస్తాయి" అని పేర్కొన్నారు.ఇక ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఎయిర్‌లైన్ పైలట్స్ కూడా ముందస్తుగా నిర్ణయాలకు రావడంపై హెచ్చరించింది. ప్రాథమిక నివేదిక సహజంగానే ఎటువంటి సమాధానాలు అందించదని.. మరిన్ని ప్రశ్నలు లేవనెత్తిందని పేర్కొంది. దర్యాప్తు పూర్తయ్యేవరకు సంయమనం పాటించాలని కోరింది. ఎయిరిండియా 171 విమాన కెప్టెనే ఇంధన స్విచ్‌ను షట్‌డౌన్ చేశారని వాల్‌స్ట్రీట్ జర్నల్ పత్రిక అమెరికా అధికారులను ఉటంకిస్తూ కథనం ప్రచురించడాన్ని తప్పుపట్టారు.ఎయిరిండియా ఏఐ 171 ప్రమాదంపై ఇటీవలే ప్రాథమిక నివేదిక విడుదల చేశారు. విమానం గాల్లో ఉండగా ఇంజిన్లన్నీ షట్‌డౌన్ కావడం, ఆ తర్వాత చేసిన రికవరీ ప్రయత్నాలు విఫలం కావడం వల్లే ప్రమాదం జరిగిందని నిర్ధరించారు. ఇక ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో కీలక భాగాలను విశ్లేషించింది. దీంతోపాటు పోస్టుమార్టం రిపోర్టులు, పరికరాల తనిఖీలను ఇంకా నిర్వహిస్తోంది. ఇప్పటికే బోయింగ్ 787-8కు సంబంధించి, జీఈఎన్‌ఎక్స్-1బీ ఇంజిన్లకు సంబంధించి ఎటువంటి అడ్వైజరీని జారీ చేయలేదు.ఈ ఘటన తర్వాత ఎయిరిండియా సంస్థ తమ బోయింగ్ 787-8 విమానాల్లో ఇంధన స్విచ్‌ల తనిఖీలు నిర్వహించింది. వీటిల్లో అన్నీ సజావుగానే ఉన్నట్లు తేలిందని సంస్థ వెల్లడించింది.

## ముఖ్యమంత్రివి అసత్య ఆరోపణలు

పర్యవసానాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది" అని కేటీఆర్ అన్నారు. కేటీఆర్‌పై సీఎం చేసిన వ్యాఖ్యలను మాజీ మంత్రి హరీశ్‌రావు ఖండించారు. బనకచర్లపై సీఎం అడ్డంగా దొరికారని.. చిట్‌చాట్ పేరుతో తప్పును కప్పిపుచ్చుకునేందుకు యత్నించారని ఆరోపించారు. బనకచర్లపై తాను చేసిన సవాల్‌ను సీఎం రేవంత్ స్వీకరించలేదన్నారు. ఈ అంశంలో ఏపీకి వత్తాసు పలకడాన్ని తప్పుపడుతున్నట్లు హరీశ్ చెప్పారు.

### పరిశుభ్రతలో మరోసారి సత్తాచాటిన నగరం..

# మళ్లీ ఇండోరే..

గత ఏడాది ఇండోర్‌తో పాటు సూరత్ కూడా సంయుక్తంగా తొలి ర్యాంక్‌లో నిలిచిన సంగతి తెలిసిందే. మూడో స్థానంలో నవీ ముంబయి నిలిచింది. ఇక, ఈసారి తెలుగు రాష్ట్రాల నుంచి విజయవాడ సత్తా చాటింది. ఈ జాబితాలో నాలుగో స్థానాన్ని కైవసం చేసుకుంది.3-10 లక్షల జనాభా జాబితాలో నోయిడా నగరం తొలి స్థానంలో ఉంది. చండీగఢ్, మైసూర్ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. దిల్లీలోని విజ్ఞాన్‌భవన్‌లో గృహ, పట్టణ వ్యహారాల మంత్రిత్వశాఖ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీముర్ము గురువారం స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులను ప్రదానం చేశారు. ఈ మిషన్ కింద 4,500 నగరాలను పరిశీలిస్తారు. పారిశుద్ధ్యం, చెత్త నిర్వహణ, సేవల అందుబాటు వంటి పలు కొలమానాలను పరిగణనలోకి తీసుకుంటారు.స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఐదు అవార్డులకు ఆంధ్రప్రదేశ్‌లోని 5 నగరాలు ఎంపికయ్యాయి. గ్రేటర్ వైజాగ్ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ, రాజమహేంద్రవరం, గుంటూరు, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్లకు అవార్డులు దక్కాయి. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి సూపర్ స్వచ్ఛ లీగ్ అవార్డుల్లో 10 లక్షల కంటే ఎక్కువ జనాభా కేటగిరీలో విజయవాడ, 3-10 లక్షల్లోపు కేటగిరీలో గుంటూరు, 50వేల నుంచి లక్ష లోపు జనాభా కేటగిరీలో తిరుపతి నగరపాలక సంస్థలు అవార్డులకు ఎంపికయ్యాయి. కార్పొరేషన్ల కమిషనర్లతో కలిసి మంత్రి నారాయణ.. రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. కేంద్రమంత్రి మనోహర్‌లాల్, ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభితో పాటు ఆయా కార్పొరేషన్ల అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నంబర్ వన్..

క్లీనెస్ట్ కంటోన్మెంట్ బోర్డ్ కింద ఇచ్చిన అవార్డుల్లో సికింద్రాబాద్ కంటోన్మెంట్ తొలిస్థానాన్ని సొంతం చేసుకుంది. 'వ్యర్థాల రహిత నగరం' కేటగిరీలో తెలంగాణ రాజధాని హైదరాబాద్ 7 స్టార్ రేటింగ్ సాధించింది. గతంలో 5 స్టార్ రేటింగ్ ఉండేది. ప్రామిసింగ్ స్వచ్ఛ షహర్ నగరాల జాబితాలో తెలంగాణ నుంచి హైదరాబాద్ చోటు దక్కించుకుంది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రామిసింగ్ స్వచ్ఛ షహర్‌గా రాజమండ్రి నిలిచింది.

## నటి రన్యారావుకు ఏడాది జైలు

### స్మగ్లింగ్ నివారణ బోర్డు కీలక ఉత్తర్వులు

**బెంగళూరు(జనంసాక్షి):** అక్రమంగా బంగారం తీసుకొస్తూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయి సంచలనం సృష్టించిన కన్నడ నటి రన్యారావు కేసులో తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంది. రన్యారావుకు ఏడాది పాటు జైలు శిక్ష పడింది. విదేశీ మారక ద్రవ్య పరిరక్షణ, స్మగ్లింగ్ కార్యకలాపాల నివారణ బోర్డు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో రన్యారావుతో పాటు- మరో ఇద్దరు నిందితులైన తరుణ్ కొండారు రాజు, సాహిల్‌లకు కూడా ఇదే శిక్ష విధించినట్లు బోర్డు తెలిపింది. అక్రమ రవాణాకు సంబంధించి బలమైన ఆధారాలు ఉన్న నేపథ్యంలో శిక్షా కాలంలో వారు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం లేదని తెలిపింది. దీంతో ముగ్గురు నిందితులు ఏడాది పాటు- జైల్లోనే ఉండాల్సిఉంది. ఈ కేసులో ప్రతి మూడు నెలలకు ఒకసారి విచారణలు జరుగుతాయని పేర్కొంది. ఇలా ఏడాది వరకు కొనసాగుతాయని వెల్లడించింది. దుబాయ్ నుంచి బంగారాన్ని అక్రమంగా తరలిస్తూ మార్చి తొలి వారంలో రన్యారావు బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయంలో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన వ్యవహారం దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. ఆమె నుంచి 14.3 కిలోల బంగారాన్ని డీఆర్ఐ అధికారులు స్వాధీనం చేసుకొని అరెస్టు చేశారు. ఈ కేసు విచారణ సమయంలో ఆమె నివాసంలో ఈడీ అధికారులు సోదాలు చేసి రూ.34.12 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేశారు. ఇక, అక్రమంగా బంగారం తరలించడంలో రన్యారావు సహచరులైన తరుణ్ కొండూరు రాజు, సాహిల్ జైన్‌లు కీలక పాత్ర పోషించినట్లు- దర్యాప్తులో వెల్లడైంది. దీంతో వారిని కూడా అధికారులు అరెస్టు చేశారు.

## రాబర్ట్ వాద్రాపై ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**రాబర్ట్ వాద్రాపై షికోపుర్ ల్యాండ్స్ వ్యవహారానికి సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తాజాగా ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఈ కేసుకు సంబంధించి ఆయన్ను పలుమార్లు దర్యాప్తు సంస్థ విచారణకు పిలిపించి.. ప్రశ్నించింది. ఈడీ ప్రకారం.. వాద్రా కంపెనీ 2008 ఫిబ్రవరిలో గురుగ్రామ్‌లోని షికోపూర్‌లో 3.5 ఎకరాల స్థలాన్ని ఓంకారేశ్వర్ ప్రాపర్టీ నుంచి కొనుగోలు చేసింది. దీని విలువ రూ.7.5 కోట్లు. ఆ తర్వాత వాద్రా కంపెనీ ఆ భూమిని రియల్ ఎస్టేట్ కంపెనీ అయిన డీఎల్‌ఎఫ్‌కు రూ.58 కోట్లకు విక్రయించింది. ఈ డీల్‌పై మనీలాండరింగ్ ఆరోపణలు వచ్చాయి. ఈనేపథ్యంలో ఈడీ విచారణ జరుపుతోంది.ఈ కేసుకు సంబంధించి 2018 సెప్టెంబర్‌లో వాద్రా పేరు ఎఫ్ఐఆర్‌లో నమోదైంది. ఆయనతోపాటు నాటి హరియాణా సీఎం భూపిందర్ సింగ్ హుడా, రియల్ ఎస్టేట్ సంస్థ డీఎల్‌ఎఫ్, ఓ ప్రాపర్టీ డీలర్ పేరును దీనిలో ప్రస్తావించారు.

# సెమీ కండక్టర్ ప్రాజెక్టులను ఆమోదించండి



దృష్టికి సీఎం తీసుకెళ్లారు. రీజినల్ రింగు రోడ్డు సమీపంలో నూతన ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు.

**రీజినల్ రింగ్ రైలు.. డ్రైపోర్ట్-బందరు ఓడ రేవు అనుసంధాన మార్గాలు**

తెలంగాణలో రైల్వే అనుసంధానత పెంపు కోసం నూతన ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డుకు సమాంతరంగా రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టును ప్రతిపాదించామని... ఇందుకు రైల్వే బోర్డు ఇప్పటికే ఫైనల్ లొకేషన్ సర్వేకు అనుమతి ఇచ్చిందని సీఎం తెలిపారు. రూ.8 వేల కోట్ల విలువైన ఈ రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్ట్ కు త్వరగా అనుమతులు ఇవ్వాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. రీజినల్ రింగ్ రైలుతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అనుసంధానత పెరగడంతో పాటు హైదరాబాద్ నగరంలోని ప్రధాన స్టేషన్లలో ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. రీజినల్ రింగు రైలు ప్రాజెక్టుతో గ్రామీణ పేదరికం తగ్గడంతో పాటు పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని సీఎం తెలిపారు. హైదరాబాద్ డ్రైపోర్ట్ నుంచి బందరు ఓడ రేవుకు అనుసంధానంగా రైలుమార్గం మంజూరు చేయాలని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఔషధాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఫుడ్ ప్రాసెసింగ్ ఉత్పత్తుల ఎగుమతులకు ఈ మార్గం దోహదపడుతుందని సీఎం కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణ రాష్ట్రంలో రైల్వే ఆపరేషన్స్ ను మరింత సమర్థంగా నిర్వహించేందుకు కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి సీఎం అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రయాణికులకు భద్రత, వేగవంతమైన సేవలు అందించేందుకు కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. తెలంగాణలో వివిధ ప్రాంతాల అనుసంధానత, పారిశ్రామిక, వ్యవసాయక ఎగుమతులు, దిగుమతుల కోసం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నూతన రైలు మార్గాలు మంజూరు చేయాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇందులో భాగంగా వికారాబాద్-కృష్ణా (122 కి.మీ.- అంచనా వ్యయం రూ.2,677 కోట్లు, కల్వకుర్తి-మాచర్ల (100 కి.మీ.-అంచనా వ్యయం రూ.2 వేల కోట్లు, డోర్నకల్-గద్వాల (296 కి.మీ.-అంచనా వ్యయం రూ.6,512 కోట్లు), డోర్నకల్-మిర్యాలగూడ (97 కి.మీ.- అంచనా వ్యయం 2,184 కోట్లు) మార్గాలను వంద శాతం రైల్వే శాఖ వ్యయంతో మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. సమావేశంలో ఎంపీలు పోరిక బలరాం నాయక్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కుందూరు రఘువీర్ రెడ్డి, రామసహాయం రఘురాంరెడ్డి, సురేశ్ షెట్కార్, రాష్ట్ర పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, ఆర్ అండ్ బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, కేంద్ర ప్రభుత్వ పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వంపై విచారణ సాగుతోంది

బీఆర్ఎస్ నేతలపై ఘాటైన పదజాలంతో ప్రస్తావించారు. కేంద్రంతో చర్చలు జరుపకుంటే సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ప్రశ్నించారు సీఎం. రాష్ట్రానికి సంబంధించి పలు ముఖ్యమైన అంశాలను ఢిల్లీలో కేంద్ర మంత్రులతో చర్చించామని తెలిపారు. ఇండియా, పాకిస్తాన్ మధ్యే నీటి పంపిణీపై చర్చలు జరుగుతుంటే, నేను పక్క రాష్ట్రం సీఎంతో మాట్లాడితే తప్పేంటని ఆయన ప్రశ్నించారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానని సీఎం తెలిపారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చి తీరుతామన్నారు. బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్ తప్ప పాత పథకాలన్నీ అమల్లోనే ఉన్నాయని చెప్పారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖలు రాయడం కాదని.. ప్రణాళికతో ముందుకు రావాలని సూచించారు. ఆయనతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు రేవంత్ తెలిపారు. నదుల అనుసంధానం కోసం కేంద్రం ప్రయత్నిస్తోంది. ఇచ్చంపల్లి నుంచి కావేరికి అనుసంధా నించాలనే ప్రతిపాదన ఉంది. ప్రతిపక్షనేత పదవి ఇవ్వాలని కేసీఆర్‌ను కేటీఆర్ అడుగుతున్నారు. దానికి కేసీఆర్ అంగీకరించడం లేదు. సొంత వివాదాలతోనే ఆ కుటుంబానికి సరిపోతోంది. కేటీఆర్ నాయకత్వాన్ని కవిత ఒప్పుకోవడం లేదు. కేంద్రం పిలిచినప్పుడు వెళ్లకుండా.. కేసీఆర్ ఫాంహౌస్‌కు వెళ్లాలా?అక్కడికి వెళ్తే సమస్యలు ఎలా పరిష్కారమవుతాయి?హైదరాబాద్‌లో లోకేశ్‌ని కేటీఆర్ చీకట్లో ఎందుకు కలిశారు? కేదార్ అనే వ్యక్తితో కలిసి కేటీఆర్ దుబాయ్‌లో డ్రగ్స్ తీసుకున్నారు. డ్రగ్స్ కలగలిపి తీసుకోవడం వల్లే కేదార్ మరణించాడు. ఆయన మరణంపై పూర్తినివేదిక ఉంది. మద్యంలో కాక్టెయిల్ విన్నాం.. డ్రగ్స్‌లో తొలిసారి కాక్‌టెయిల్ అని వింటు-న్నాం. అవసరమైనప్పుడు కేదార్ మరణానికి గల కారణాల రిపోర్టును బయటపెడతాం. ఆ రిపోర్టును అసెంబ్లీలో పెట్టడానికీ సిద్ధమే. నేను చర్చిస్తానంటోంది ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో మాత్రమే.. కేటీఆర్‌తో కాదని స్పష్టం చేశారు. ఢిల్లీకి వెళ్లడం నేరంగా మాట్లాడుతున్నారు.. కేంద్రానికి సంబంధించిన అంశాలపై కేంద్రంతోనే మాట్లాడాలన్నారు. ఢిల్లీకి వెళ్లకుండా ఎక్కడికి వెళ్లాలి.. ఫామ్ హౌస్ కి వెళ్ళాలా? అని ఫైర్ అయ్యారు. 33, 34 సార్లు ఢిల్లీకి వచ్చానని.. 48 సార్లు వచ్చానని మాట్లాడుతున్నారన్నారు. తన ప్రియారిటి రాష్ట్రమని.. వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ , వివాదాలను పరిష్కరించుకోవడం ముఖ్యమన్నారు. వ్యూహంతో పని చేస్తున్నామని.. గత ప్రభుత్వం సాధించనివి ఎన్నో.. తాను సాధించానన్నారు. ఢిల్లీలో కేంద్రం ఉన్నప్పుడు, ఇక్కడికి వచ్చే రాష్ట్రం కోసం మాట్లాడాలన్నారు. తాను ఎవరికైనా భయపడితే రేవంత్ రెడ్డిని కాదని ఫైర్ అయ్యారు.. రాష్ట్ర అవసరాల కోసం ఢిల్లీతోపాటు, అవసరమైతే రాష్ట్రాలకు కూడా వెళ్లాల్సి ఉంటుందన్నారు. త్వరలోనే మహారాష్ట్రకు వెళ్తామని.. నీటి ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై అక్కడ వాట్లాడుతామన్నారు. బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర జలశక్తి శాఖ ఎలాంటి చర్చలు జరగలేదని ప్రకటించిందని సీఎం తెలిపారు. అయితే, తాను ఇప్పటికే మూడు సమస్యలను పరిష్కరిం చానని పేర్కొన్నారు. మిగిలిన సమస్యలపై అధికారులు, సాంకేతిక నిపుణుల కమిటీ- చర్చిస్తుందని వివరించారు. నేను ఇంజనీర్ కాదు... సాంకేతిక అధ్యయనం తర్వాతే నిర్ణయం మిగిలిన సమస్యలపై అధికారులు, సాంకేతిక నిపుణుల కమిటీ- చర్చిస్తుందని వివరించారు. నేను ఇంజనీర్ కాదు... సాంకేతిక అధ్యయనం తర్వాతే నిర్ణయంతీసుకుంటాం అని పేర్కొన్నారు. ప్రజలు నాకు అధికారం ఇచ్చారు.. రాష్ట్ర సమస్యలను కేంద్రానికి తీసుకెళ్లడం నా బాధ్యతని సీఎం స్పష్టం చేశారు. ఢిల్లీకి కాకుండా ఫామ్ హౌస్‌కు వెళ్తే సమస్యలు పరిష్కారం కావు అని పరోక్షంగా కేసీఆర్‌పై విమర్శలు చేశారు. నెలకు ఖచ్చితంగా రెండు సార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులతో సమన్వయం చేసుకుంటానని హామీ ఇచ్చారు.ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో అసెంబ్లీలో చర్చకు తాను సిద్ధమని స్పష్టం చేశారు. కేటీఆర్ నాయకత్వాన్ని చెల్లెలే అంగీకరించడం లేదు. గతంలో సవాల్ విసిరితే పారిపోయారని అంటూ తీవ్ర విమర్శలు చేశారు. గంజాయి బ్యాచ్‌కి నేను భయపడను. భయపడి ఉంటే నేను రేవంత్ రెడ్డి అవుతానా? అంటూ విరుచుకుపడ్డారు. బీసీ రిజర్వేషన్లపై మా వ్యూహం మాకుందని, కేటీఆర్ డ్రగ్స్ కేసుపై, గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుందన్నారు. విలన్లు క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారని, కేటీఆర్ లోకేష్ ల మీటింగ్ సంగతేంటని ఆయన ప్రశ్నించారు. కిషన్ రెడ్డికి బీసీ రిజర్వేషన్లపై సవాల్ విసిరిన రేవంత్.. ఫోన్ ట్యాపింగ్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రంతో కలిసి పని చేస్తామని, కేసీఆర్ సభకు రావాలన్నారు. తనపై ఉన్న కేసులపై హడావుడి చేయడం లేదని, చట్టం తన పని తాను చేసుకుంటుందన్నారు. నేను హడావుడి చేస్తే మళ్లీ మీడియానే ప్రశ్నిస్తుంది అంటూ వ్యాఖ్యానించారు. బీజేపీ సీబీఐ కేసుల పేరుతో రాజకీయాలు చేయాలని చూస్తోందని ఆరోపించారు. రెండేళ్ల తర్వాత కార్పొరేషన్ నామినే-టె-డ్ పోస్టులను మళ్లీ భర్తీ చేస్తామని సీఎం ప్రకటించారు. గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుంది. విలన్లు ఎప్పుడైనా క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారు. కాళేశ్వరం, ఫోన్ టాపింగ్, హెచ్ఎండిఏ ఎన్నో కేసులో విచారణ జరుగుతుంది. ఫోన్ టాపింగ్ కేస్ హైకోర్టు పర్యవేక్షణలో జరుగుతుంది. కేసుల వివరాలను ఎప్పటికప్పుడు హైకోర్టుకు వివరిస్తున్నాం. ప్రభాకర్ రావు ఇండియాకు ఆలస్యంగా రావడానికి కారణం కేంద్ర ప్రభుత్వమే.. కేంద్రం ఎందుకు ప్రభాకర్ రావును తీసుకురాలేదని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కేసును సీబీఐకి ఇవ్వాలని కొందరు అడుగుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తులో ఏం తప్పులున్నాయో ఎత్తి చూపించండి. రాష్ట్రంలో దర్యాప్తు జరుగుతున్న పలు కేసులను ఈడీ తీసుకుంది. ఈ కేసుల విచారణలో పురోగతి ఎందుకు లేదో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పాలి. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ ఢిల్లీకి వెళ్లవచ్చు. రాష్ట్రం కోసం ఆయన పనిచేస్తానంటే ఎవరూ అడ్డుకోరు. గతంలో డ్రగ్స్ కేసులో హైకోర్టు నుంచి స్టే తెచ్చుకుంది నేను కాదు. ఛాలెంజ్ చేయడం.. కోర్టుకెళ్లి స్టే తెచ్చుకోవడం కేటీఆర్‌కు అలవాటే. శాఖాపరమైన విచారణలు రాత్రికి రాత్రి పూర్తికావని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై మాకు వ్యూహం ఉంది. 50 శాతం రిజర్వేషన్లు వద్దని 2018లో పంచాయతీరాజ్ చట్టంలో కేసీఆర్ మార్పులు చేశారు. 2014కు ముందు 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 23 శాతానికి కుదించారు. రిజర్వేషన్ల కుదింపును సవరిస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. దీనిపై అవగాహన లేకుండా చాలా మంది మాట్లాడుతున్నారు. ముస్లిం రిజర్వేషన్లు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచే ఉన్నాయి. భాజపా పాలిత రాష్ట్రాల్లోనూ వారికి రిజర్వేషన్లు అమలవుతున్నాయి. భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు ఎత్తివేసిన తర్వాతే కిషన్‌రెడ్డి మాట్లాడాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

## కేటీఆర్ పిటిషన్లపై హైకోర్టులో విచారణ

**హైదరాబాద్(జనంసాక్షి):**

భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. నకిరేకల్ పీఎస్‌లో నమోదైన రెండు కేసులను కొట్టేయాలని కేటీఆర్ పిటిషన్ దాఖలు చేశారు.పదో తరగతి ప్రశ్నాపత్రాల లీకేజీ నిందితులతో తమకు సంబంధం ఉందంటూ కేటీఆర్ 'ఎక్స్'లో పోస్టు చేశారని నకిరేకల్‌కు చెందిన రజిత, శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. ఓ న్యూస్ వెబ్ సైట్‌లో వచ్చిన వార్తని షేర్ చేశారని పేర్కొన్నారు. వారిచ్చిన ఫిర్యాదు మేరకు కేటీఆర్‌తో పాటు మన్నె క్రిశాంక్, కొణతం దిలీప్‌పై మార్చి 25న కేసులు నమోదు చేశారు. ఈ కేసులను కొట్టేయాలని హైకోర్టులో కేటీఆర్ పిటిషన్ దాఖలు చేశారు.ఒకే ఘటనపై వేర్వేరు కేసులు నమోదు చేశారని ఆయన తరఫు న్యాయవాది రమణారావు తెలిపారు. వాదనలు విన్న హైకోర్టు.. పబ్లిక్ ప్రాసిక్యూటర్‌తో పాటు రజిత, శ్రీనివాస్‌లకు నోటీసులిచ్చింది. తదుపరి విచారణను ఆగస్టు 5కి వాయిదా వేసింది.

## పసలేని వాదనలతో ప్రజలను తప్పదోవ పట్టిస్తున్నాడు

కుమార్ గౌడ్ ఘాటుగా స్పందించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మీటింగ్‌లో ఏయే అంశాలు మాట్లాడారో సీఎం రేవంత్ రెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి చెప్పినా కూడా హరీష్ రావు మెదడుకు ఎక్కనట్టు ఉంది అంటూ సెటైర్ విసిరారు. హరీష్ అడ్డగోలు వాదనతో, అర్థం లేని తర్కంతో పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. సీఎం మాట్లాడగానే ఏదో ఒకటి మాట్లాడి తన ఉనికిని చాటు కోవాలన్న తపన తప్ప హరీష్ రావుకు రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం కాదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో మాజీ సీఎం, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్‌కు సవాల్ విసిరారన్నారు. అసెంబ్లీకి వచ్చి చర్చల్లో పాల్గొనండి లేదా తామే ఫామ్ హౌస్‌కు వచ్చి అక్కడ మాక్ అసెంబ్లీ పెడుతాము పాల్గొనండి అని సవాల్ చేస్తే అక్కడ నుంచి నోరు లేవలేదన్నారు. మళ్ళీ సిగ్గు లేకుండా సవాళ్ల గురించి మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్ర ప్రాజెక్టులు కట్టుకున్నా సమస్య లేదు. రాయలసీమను రతనాల సీమ చేస్తాను. బెసిన్లు లేవు, భేషజాలు లేవు అని కేసీఆర్ అంటేనే కదా ఈరోజు వాళ్ళు బనకచర్ల, రాయలసీమ ఎత్తిపోతల పథకాలు కడుతున్నది. తెలంగాణకు ద్రోహం చేసి మళ్లీ మీరే సిగ్గులేకుండా కాంగ్రెస్ మీద, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై ఆరోపణలు చేస్తున్నారు. మీకు దమ్ముంటే అసెంబ్లీలో పెట్టే చర్చలకు నువ్వు, మీ మామ కేసీఆర్ వచ్చి మీ వాదన చెప్పండని సవాల్ చేశారు. అప్పుడు ఎవరు ఏంటో తెలుస్తుందని అన్నారు. ప్రెస్‌మీట్‌లు పెట్టి కోడిగుడ్డు మీద ఈకలు పీకుదామని చూస్తే జనం నమ్మరంటూ వ్యాఖ్యలు చేశారు.

# న్యాయ నిపుణులతో సంప్రదించాకే బీసీ ఆర్డినెన్స్‌కు మద్దతిచ్చా

రాజకీయవర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కవితకు పార్టీలో, అనుబంధ సంఘాల్లోనూ ప్రాధాన్యం తగ్గుతోందంటూ సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం జరుగుతోంది. తాజాగా ఎమ్మెల్సీ కవిత.. బీఆర్ఎస్ పార్టీపై చేసిన ఆరోపణలతో ఆ పార్టీకి, ఆమెకు దూరం పెరిగినట్లు కనిపిస్తోంది. అన్నపై ఉన్న కోపంతో కవిత ఈ వ్యాఖ్యలు చేశారనే చర్చ రాష్ట్ర రాజకీయాల్లో జోరందుకుంది. తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై బిఆర్ఎస్ నేతలు స్పందించకపోవడమనేది దారుణమని ఎంఎల్‌సి కవిత మండిపడ్డారు. ఈ విషయం బిఆర్ఎస్ నేతల విజ్ఞతకే వదిలివేస్తున్నానని, తన దారికి భారత రాష్ట్ర సమితి నేతలు రావాల్సిందేనని స్పష్టం చేశారు. న్యాయ నిపుణులతో చర్చించిన తరువాతనే బిసి రిజర్వేషన్ ఆర్డినెన్స్ ఒక నిర్ణయానికి వచ్చామన్నారు. రెండు బిల్లులు పెట్టాలని తొలుత డిమాండ్ చేసింది కూడా తానేనని తెలియజేశారు. బనకచర్లపై చర్చకు వెళ్లనని సిఎం రేవంత్ రెడ్డి మేకపోతు గాంభీర్యం ప్రదర్శించారని, బుధవారం ఢిల్లీ సమావేశంలో ఎజెండాలో మొదటి అంశమే బనకచర్ల అని పేర్కొన్నారు. బనకచర్లపై చర్చే జరగలేదని రేవంత్ రెడ్డి బుకాయించడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. ఎపి, తెలంగాణ ముఖ్యమంత్రుల మధ్య బనకచర్ల ప్రాజెక్టుపై చర్చలు జరిపారని తెలియజేశారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తే గోదావరి జలాలు హక్కులు తెలంగాణ రాష్ట్రం కోల్పోతుంద న్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు గోదావరి జలాలను ఎపి సిఎం చంద్రబాబు నాయుడు చేతిలో పెట్టారని దుయ్యబట్టారు. బనకచర్లతో తెలంగాణకు జరుగుతున్న నష్టం గురించి చెప్పడం లేదని కవిత చురకలంటించారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తే తెలంగాణ ఏడారిగా మారే అవకాశం ఉందన్నారు. తెలంగాణ హక్కులను చంద్రబాబు నాయుడు కాళ్ల దగ్గర తాకట్టు పెట్టారని, దీంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరిపాలించే హక్కులేదని, తక్షణమే రాజీనామా చేయాలని కవిత డిమాండ్ చేశారు. గోదావరి రివర్ మెనేజ్‌మెంట్ బోర్డు హైదరాబాద్‌లో ఉంటే కృష్ణా రివర్ మెనేజ్‌మెంట్ విజయవాడలో ఉంటుందని విభజన చట్టంలో ఉందని చెప్పారు. రెండు నదులకు సంబంధించిన బోర్డు విషయంలో రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదని చురకలంటించారు. మన భూభాగంలో ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ రిపేర్లు తెలంగాణ ప్రభుత్వం చేయాలని, ఎపి భూభాగంలో ఉన్న శ్రీశైలం ప్రాజెక్ట్ రిపేర్లు చంద్రబాబు ప్రభుత్వం చేయాలని విభజన చట్టంలో ఉందన్నారు. నదులు అనుసంధానం విషయంలో కమిటీలు ఉన్నాయని, ఇప్పుడు కొత్తగా తీసుకొచ్చింది ఏమీ లేదని కవిత మండిపడ్డారు.

## పునరుత్పాదక ఇంధనాలపై సహకారం అందించాలి

ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాలని చెప్పారు. పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలు అధ్యయనం చేయాలని తెలిపారు. ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం ప్రభుత్వ మద్దతు అవసరమని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థలు ప్రతిపాదించిన పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలపై తెలంగాణ ప్రభుత్వ సహకారం కోరుతూ లేఖ రాశారు. బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు, ముఖ్యంగా కోల్ ఇండియా లిమిటెడ్, నేవేలీ లిగ్నయిట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం కుదుర్చుకుని, సౌర, పవన విద్యుత్ ఎ÷-లాంట్లు-, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు , బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ వంటి కీలకమైన పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులు వచ్చే మూడేళ్లలో దాదాపు రూ.10 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించనున్నాయన్నారు. తెలంగాణలోని అధిక సౌరవిద్యుదుత్పత్తి సామర్థం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను అభివృద్ధి చేయడం గురించి ప్రస్తావించారు. గ్రిడ్ స్టెబిలిటీ-, ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ను అభివృద్ధి చేయడం ముఖ్యమని అన్నారు. ఈ ప్రతిపాదనలు, ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మద్దతు అవసరమని కేంద్రమంత్రి లేఖలో పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు విజయవంతంగా అమలుకావడానికి రాష్ట్ర ప్రభుత్వం, సీపీఎస్‌యూల మధ్య నిర్మాణాత్మక భాగస్వామ్యం, సరైన సమన్వయం అత్యంత అవసరమని వెల్లడించారు. ఇందుకోసం ముఖ్యమంత్రి ప్రత్యేకమైన చొరవతీసుకోవాలని కోరుతున్నామన్నారు. పునరుత్పాదక విద్యుదుత్పత్తిలో తెలంగాణ సామర్థ్యాన్ని గుర్తిస్తూ రాష్ట్రంలో హరితాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణమైన చిత్తశుద్ధితో సహకారం అందిస్తోందని చెప్పారు. ఇది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. భారతదేశ సుస్థిర విద్యుత్ వ్యవస్థలో తెలంగాణ పాత్ర కీలకం కానున్న సందర్భంలో ఈ ప్రాజెక్టుల ప్రాధాన్యత మరింత పెరగనుందన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు-గా ఆత్మనిర్భరతతో కూడిన భవిష్యత్‌ను ఏర్పర్చుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నిర్మాణాత్మక సహకారం అవసరమని లేఖలో పేర్కొన్నారు.

## శాంతిభద్రతల రక్షణలో సర్కారు విఫలం

కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్ర ఆదాయం పడిపోయింది. చిల్లర మాటలు బంద్ చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశాడు. ఎవడో దుబాయ్‌లో చనిపోతే మా కేటీఆర్‌కు ఏం సంబంధం. ఆ రిపోర్ట్ నీ దగ్గర ఏమైనా ఉంటే రేవంత్ రెడ్డి ముక్కులో పెట్టు-కో. ఈడీ ఎందుకు రేవంత్ రెడ్డిని అరెస్ట్ చెయ్యడం లేదు, కిషన్ రెడ్డి రేవంత్ రెడ్డికి అండగా ఉంటు-న్నాడు. కేంద్రంతో సఖ్యతతో ఉంటానని పేరుకే అంటు-న్నావు, నీ వల్ల రాష్ట్రానికి ఒక్క ఉపయోగం జరగలేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కేటీ-ఆర్ పైన చేసిన ఆరోపణల్లో రుజువు ఉంటే చూపించు లేదంటే కేటీఆర్‌కు బహిరంగంగా క్షమాపణ చెప్పు రేవంత్ రెడ్డి. లోకేష్, కేటీఆర్‌ను అర్ధరాత్రి పూట కలిశాడు అని రేవంత్ రెడ్డి అంటు న్నాడు. అర్ధరాత్రి పోయి కలిసే అలవాటు- రేవంత్ రెడ్డికే ఉన్నది, మా కేటీఆర్‌కు లేదు. ఈ రాష్ట్రం కోసం, ప్రజల కోసం మేము భయపడం. ఏదో ఒకటి చేసి మా పైన కేసులు పెడితే మేము భయపడతాం అని రేవంత్ రెడ్డి అనుకుంటు-న్నాడు. మా పై తెలంగాణ ఉద్యమంలో 300 పైగా కేసులు పెట్టారు. ఎన్ని కేసులు పెట్టిన భయపడేది లేదు. మా పైన ఇంటిలిజెన్స్ వ్యవస్థతో రేవంత్ రెడ్డి నిఘా పెడుతున్నాడన్నారు.

## మా ప్రయోజనాలు మేం చూసుకుంటాం

జనరల్ మార్క్ రుట్టె అమెరికా సెనెటర్లతో సమావేశం అనంతరం మాట్లాడుతూ.. రష్యా నుంచి చైనా, భారత్, బ్రెజిల్ దేశాలు చమురు, గ్యాస్ కొనుగోలు చేస్తే తీవ్రంగా పరిగణిస్తామన్నారు. ఆయా దేశాలపై 100 శాతం సుంకాలు విధిస్తామని హెచ్చరించారు. పుతిన్ శాంతి చర్చలకు ఒప్పించేలా ఆయా దేశాలు ఒత్తిడి తీసుకురావాలని, లేకుంటే ఆ మూడు దేశాలకు భారీ ఎదురుదెబ్బలు తప్పవని హెచ్చరిక ధోరణితో వ్యాఖ్యలు చేశారు. దీనిపై భారత్ తాజాగా స్పందించింది. మరోవైపు కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పురీ మాట్లాడుతూ.. రష్యా చమురుపై ఆంక్షలు విధిస్తే భారత్‌కు ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఒకప్పుడు 27 దేశాల నుంచి ముడి చమురు దిగుమతి చేసుకునేవాళ్లమని, ఇప్పుడు ఆ సంఖ్య 40కి పెరిగిందన్నారు.

# బీసీ బిల్లు దేశానికే ఆదర్శం

**ధర్మపురిలో జరిగిన అభినందన సభలో పీసీసీ ఉపాధ్యక్షులు,ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్**



**జగిత్యాల (జనంసాక్షి) :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంలో ఇచ్చిన హామీ మేరకు ఇవాళ రాష్ట్ర ప్రభుత్వం తన చిత్త శుద్ధిని నిరూపించుకున్నదని పీసీసీ ఉపాధ్యక్షులు, ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్ అన్నారు. బీసీ బిల్లును గవర్నర్ కు పంపి, ఆర్డినెన్స్ తేవాలని ప్రభుత్వం నిర్ణయించడంతో జగిత్యాల జిల్లా ధర్మపురిలో అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, కరీంనగర్ జిల్లా పార్టీ ఇంచార్జీ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్, ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్, కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. బీసీల బిల్లు విషయంలో ప్రభుత్వ నిర్ణయాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత స్వాగతించడాన్ని తాము అభినందిస్తున్నామని అన్నారు. ఆమె వ్యక్తిగతంగా కాకుండా వాళ్ల పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ తో బీసీ బిల్లుకు మద్దతు పలికించాలని, ప్రభుత్వ నిర్ణయాన్ని అభినందించాలని చెప్పారు. లేకుంటే బీఆర్ఎస్ పార్టీలో నుంచి బయటకు వచ్చి ఆ పార్టీ బీసీలకు వ్యతిరేకమని చెప్పాలి, అప్పుడు కవిత బీసీలకు అండగా నిలిస్తే స్వాగతిస్తామని చెప్పారు. 'మనమెంతో.. మనకంత' అన్న రాహుల్‌గాంధీ నినాదాన్ని అమలు చేయడానికి తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని అన్నారు. ఇలాంటి చారిత్రాత్మక ఘట్టంలో భాగస్వామ్యం దక్కడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు

**హైదరాబాద్, జూలై17 (జనంసాక్షి) :** రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. బీబీ నగర్, సదాశివపేట, జడ్చర్లలో సోదాలు జరిగాయి. బీబీనగర్‌లో లెక్క చూపని రూ.61,430 నగదును స్వాధీనం చేసుకున్న ఏసీబీ.. 12 మంది ఏజెంట్లను గుర్తించింది. జడ్చర్లలో రూ.30,900, సదాశివపేటలో రూ.5,500 నగదును స్వాధీనం చేసుకుంది. జారీ చేయాల్సిన భారీగా రిజిస్ట్రేషన్ దస్త్రాలను సిబ్బంది తమ వద్దే ఉంచుకున్నట్లు ఏసీబీ నిర్ధరించింది. కార్యాలయాల్లో సీసీ కెమెరాలు లేనట్టు- గుర్తించింది. ఏజెంట్ల ద్వారా డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో ఎసిబి రంగంలోకి దిగింది.

# అలర్జీతో గురుకుల బాలికల అవస్థలు

- పరిశీలించిన జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు
- జిల్లా ఆస్పత్రిలో చికిత్సలు.. కోలుకుంటున్న విద్యార్థినులు





**న్యాల్‌కల్, జూలై 17 (జనంసాక్షి) :** ఐదుగురు విద్యార్థినీలు శ్వాసకోస సంబంధిత అలర్జీతో అస్వస్థతకు గురైన సంఘటన సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ లోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థినీలు స్వప్న బాయి, పూజ, మీనాక్షి, సాక్షి, 9వ తరగతికి చెందిన సోనా భాయిలు రాత్రి తీవ్రమైన దగ్గు, శ్వాసకోస సంబంధిత, తదితర అనారోగ్య సమస్యలతో అస్వస్థత గురయ్యారు. కస్తూర్బా గాంధీ గురుకులంలో విధుల్లో ఉన్న సిబ్బంది వెంటనే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్సలు చేయించారు. అనంతరం మెరుగైన చికిత్సల కోసం 108 వాహనంలో జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అస్వస్థతకు గురైన విద్యార్థినీలకు అవసరమైన చికిత్సలు నిర్వహించిన అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశం మేరకు, మరింత మెరుగైన చికిత్సల కోసం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జిల్లా ఆసుపత్రిలో వైద్యాధికారులు పలు రకాల రక్త పరీక్షలు, అవసరమైన చికిత్సలు నిర్వహించారు. ప్రస్తుతం విద్యార్థినీల ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యాధికారులు స్పష్టం చేశారు. న్యాల్ కల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జైన్ అమృత్ రాజ్, ఆసుపత్రి సిబ్బంది గురుకులం లోని మరో 190 మంది విద్యార్థినీలను పరిశీలించి చికిత్సలు చేశారు.

### జిల్లా విద్యాధికారి పరిశీలన

కస్తూర్బా గాంధీ గురుకులంలో పలువురు విద్యార్థినీలు అస్వస్థతకు గురైన విషయాన్ని తెలుసుకున్న జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు తక్షణమే న్యాల్ కల్ లోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. తహసిల్దార్ ప్రభులు, మండల విద్యాధికారి మారుతి రాథోడ్, ఎంపీడీవో శ్రీనివాస్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ జైన్ అమృత్ రాజ్ లతో కలిసి పరిశీలించారు. వంటశాల గది, తరగతి గదులు, శౌచలయాలు, త్రాగునీటి సరఫరా, పాఠశాల ఆవరణలో నెలకొన్న పారిశుద్ధ్యాన్ని పరిశీలించారు. గురుకులంలో మరింతగా మెరుగైన పారిశుధ్యం ఉండేలా దృష్టి సారించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా ఆస్పత్రిలో చికిత్సలు పొందుతున్న విద్యార్థినీల వద్దకు నేరుగా వెళ్లి పరిశీలించారు. అందుతున్న ఆరోగ్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మరింతగా మెరుగైన వైద్య సేవలు అందేలా వైద్యాధికారులు దృష్టి సారించాలని సూచించారు.

### గతేడాది ఈ 5 గురికే అస్వస్థత

గత ఏడాది అక్టోబర్ 23న పాఠశాలకు చెందిన ఈ ఐదుగురి విద్యార్థినీలు దగ్గు, శ్వాస కోస సంబంధిత సమస్యతో సతమతమై తీవ్ర అస్వస్థకు గురయ్యారు. జహీరాబాద్, సంగారెడ్డి ఆస్పత్రిలో చికిత్సలు పొందారు. తాజాగా ఈ ఐదుగురు విద్యార్థినీలకు తిరిగి దగ్గు, శ్వాస కోస సంబంధిత సమస్యలతో అస్వస్థత గురి కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, పోషకులు ఒకింతగా ఆందోళనకు గురయ్యారు. వాతావరణ మార్పుల కారణంగానే విద్యార్థినీలు అస్వస్థతకు గురయ్యారని స్థానిక వైద్యాధికారులు స్పష్టం చేస్తున్నారు. ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని, త్వరలోనే కోలు కుంటారని వైద్యాధికారులు స్పష్టం చేశారు.

# ఎండీఎస్ కన్వీనర్ కోటా సెకండ్ ఫేజ్ వెబ్ ఆప్షన్లకు నోటిఫికేషన్

**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఎండీఎస్ కన్వీనర్ కోటా సెకండ్ ఫేజ్ వెబ్ ఆప్షన్ల నమోదుకు కాళోజీ హెల్త్ యూనివర్సిటీ నోటిఫికేషన్ విడుదల చేసింది. గురువారం ఉదయం 8 గంటల నుంచి శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల వరకూ వెబ్‌ఆప్షన్ల నమోదుకు గడువు ఇచ్చింది. మొదటి విడత కౌన్సెలింగ్‌లో సీటు వచ్చినా, కాలేజీల్లో చేరని విద్యార్థులు రెండో విడత కౌన్సెలింగ్‌కు అనర్హులు అని యూనివర్సిటీ స్పష్టం చేసింది. మొదటి విడతలో సీటు పొందని విద్యార్థులు, మొదటి విడతలో సీటు వచ్చి, కాలేజీల్లో చేరిన వారు.. రెండో విడత కౌన్సెలింగ్‌లో పాల్గొనేందుకు అర్హులుగా పేర్కొంది. రెండో విడత కౌన్సెలింగ్‌కు అందుబాటులో ఉన్న సీట్ల వివరాలను యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో **%http://knruhs.telangana.gov.in%** పొందుపర్చారు. వెబ్ ఆప్షన్ల నమోదులో సమస్యలు, సందేహాలు ఉంటే కింద హెల్ప్ లైన్ నంబర్లల సంప్రదించాలని వర్సిటీ సూచించింది. టెక్నికల్ సహాయం కోసం 9059672216 / 7842136688 నెంబర్లను, పేమెంట్ గేట్‌వే సమస్యలపై 9618240276 నెంబర్‌ను, రెగ్యులేషన్స్ కోసం 7901098840 / 9490585796 నెంబర్లను సంప్రదించాలని వర్సిటీ పేర్కొంది.

# సమన్వయంతో సమస్యల పరిష్కారమే లక్ష్యం

- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ రూరల్, జూలై17 (జనం సాక్షి) :** జిల్లా అభివృద్ధిలో కీలక అంశాలపై శాఖల మధ్య సమన్వయం అవసరమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాదకద్రవ్యాల నిర్మూలన, బాల్యవివాహాల నివారణ, నకిలీ విత్తనాల అమ్మకాలు, స్కానింగ్ కేంద్రాల తనిఖీలు,రోడ్డు భద్రత తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నకిలీ విత్తనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, విత్తన దుకాణాల్లో నిరంతరం తనిఖీలు జరపాలని,రైతులకు నష్టం జరగకుండా తక్షణ స్పందనతో వ్యవహరించాలని సూచించారు.ఆపరేషన్ ముస్కాన్ లో భాగంగా ఇప్పటివరకు 32 బాల కార్మికులు గుర్తించగా,19 కేసులు నమోదయ్యాయని చెప్పారు.చిన్నారులను ప్రభుత్వ వసతిగృహాల్లో చేర్చాలని, యజమానులపై కేసులు నమోదు చేసి వ్యాపార లైసెన్సులు రద్దు చేయాలన్నారు. బాల్యవివాహాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ ఏడాది 12 బాల్యవివాహాలు అడ్డుకున్నామని తెలిపారు. పాఠశాలల్లోని 72,876 విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాల్యవివాహాలపై అవగాహన కల్పించామని చెప్పారు.పీసీ-పీఎన్‌డీటీ చట్టం ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే కేంద్రాలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్‌ఎంపీల చట్టవిరుద్ధ కార్యకలాపాలపై వైద్యాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని నిబంధనలకు విరుద్ధంగా చికిత్సలు చేసేవారిపై కేసులు నమోదు చేయాలనీ ఆదేశించారు. ఎస్సీ,ఎస్టీ చట్టం అమలులో ఇప్పటివరకు 51 కేసులు నమోదవగా,39 కేసులకు పరిహారం చెల్లించామని, 12 కేసులు వివిధ దశల్లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.మాదక ద్రవ్యాల రహిత నిర్మల్ జిల్లా లక్ష్యంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కడ్తాల్,సోన్ గ్రామస్తులు, ఇతర గ్రామాల పరిధిలోని నేషనల్ హైవే రూట్లపై ప్రమాదాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో బిక్షాటన నిర్మూలన, ట్రాఫిక్ సమస్యలపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, బాల్యవివాహాల నియంత్రణలో సంక్షేమ, పోలీసు శాఖల మధ్య సమన్వయం కొనసాగుతుం దన్నారు. చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మాదకద్రవ్యాల నియంత్రణకు తనిఖీలను తీవ్రతరం చేశామని, ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.ఈ సమావేశంలో డీఎల్ఎస్ఏ కార్యదర్శి రాధిక,అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్,అదనపు ఎస్పీ ఉపేంద్ర రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌ను ఆపివేయాలి

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాల్పుల విరమణ ప్రకటించాలి
- అమరుల స్ఫూర్తితో ఉద్యమిస్తాం
- నేడు ఎస్వీకేలో అమరుల యాదిలో సదస్సులు

**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఆపరేషన్ కగార్‌ను ఆపివేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాల్పుల విరమణ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ నేడు ఎస్వీకేలో సదస్సు నిర్వహించనున్నట్టు అమరుల బంధుమిత్రుల సంఘం పేర్కొంది. తొలుత ఉదయం 9 గంటలకు సికింద్రాబాద్ సుభాష్‌నగర్ స్తూపం వద్ద అమరుల సంస్మరణ ఉంటుందని, అనంతరం మధ్యాహ్నం 2:30 గంటల నుంచి రాత్రి 9 గంటల దాకా సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సదస్సు ఉంటుందని తెలిపింది. అధ్యక్షతన లక్ష్మణ్‌రావు చట్టాలు-మృతదేహాల హక్కులు అన్న అంశంపై బేలాభాటియా, డి.సురేష్ మాట్లాడతారని, కగార్ అంటే ప్రజలపై యుద్ధం అన్న అంశంపై సాదినేని వెంకటేశ్వర్లు వక్తగా మాట్లాడతారని పేర్కొంది. అంజమ్మ అధ్యక్షతన స్త్రీ విముక్తిలో వర్గ విముక్తిలో విప్లవ మహిళా ఉద్యమం అన్న అంశంపై బి.అనురాధ, విప్లవోద్యమంలో ఈ తరం విద్యార్థులు అంశంపై ఎస్ఏ డేవిడ్, కాల్పుల విరమణ అవసరం అన్న అంశంపై ఎన్.వేణుగోపాల్ వక్తగా మాట్లాడుతారని పేర్కొంది. మావోయిస్టు ఉద్యమాన్ని నిర్మూలించగలరా? అన్న అంశంపై పాణి వక్తగా మాట్లాడుతారు. ఈ కార్యక్రమాలతోపాటు అరుణోదయ, ప్రజానాట్యమండలి, విరసం సాంస్కృతిక కార్యక్రమాలుంటాయని పేర్కొంది.

# గాంధీ ఆస్పత్రిలో కాలం చెల్లిన మందులు

- అధికారుల తీరుపై మండిపడ్డ హెచ్‌ఆర్‌సి




**హైదరాబాద్, జూలై 17 (జనంసాక్షి) :** హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో గడువు ముగిసిన హెప-టైటిస్-బి వ్యాక్సిన్‌లను నిర్లక్ష్యంగా ఇవ్వడం పై రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఓ బాధితుడు హెచ్‌ఆర్సీని ఆశ్రయించాడు.. ఇదే అంశం పై గతంలో రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ సుమోటో కేసు సైతం నమోదు చేసింది.. ఈ తాజా అంశంపై విచారించిన హెచ్‌ఆర్సీ .. బాధితుల ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహించడం సరికాదని అసహనం వ్యక్తం చేసింది. ఆసుపత్రి సూపరిండెంట్‌తో పాటు- బాధ్యులైన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేసింది. ఈ అంశంలో కాలం చెల్లిన వ్యాక్సిన్ ఇచ్చిన ప్రతి బాధితునికి రూ.1,25,000/ చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని ఆదేశించింది. మందుల సేకరణ.. నిర్వహణ ప్రక్రియలో తగిన జాగ్రత్తలు.. చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి కమిషన్ సూచించింది. ఈ సిఫార్సులు రెండు నెలల్లోపు అమలు చేయాలని కమిషన్ ఆదేశించింది.

# దేవాలయాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి

- గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆలయాల అభివద్ధిని పూర్తిగా విస్మరించింది
- జీవోలు జారీ చేసి నిధులు కేటాయించలేదు
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- చిట్యాలలో ఇందిరా మహిళాశక్తి సంబురాల సభాస్థలాన్ని జిల్లా కలెక్టర్‌తో కలిసి పరిశీలన



**చిట్యాల/మొగుళ్ళపల్లి(జనంసాక్షి) :** రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గొప్ప కార్యాచరణతో ముందుకు సాగుతున్నదని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ మేరకు గురువారం భూపాలపల్లి నియోజకవర్గంలోని చిట్యాల, మొగుళ్లపల్లి జిల్లాలో జడ్పీ సీఈవో, దేవాదాయ శాఖ అధికారులు, ఇతర శాఖల అధికారులతో కలిసి కామన్ గుడ్ ఫండ్(సీజీఎఫ్)పథకం నిధులతో చిట్యాల మండలం చల్లగరిగ లో శ్రీ అయోధ్య ఆలయం, ముచినిపర్తి లో శ్రీ హనుమాన్ ఆలయం, మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో శ్రీ పోచమ్ ఆలయాలల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు టెంకాయలు కొట్టి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో ఏర్పాటు చేసిన సభా వేదికల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆలయాల అభివద్ధిని పూర్తిగా విస్మరించిందని, పదేళ్లలో ఒక్క యాదగిరిగుట్ట నిర్మాణం తప్ప రాష్ట్రంలో ఎక్కడా ఆలయాలను గుర్తించి పట్టించుకోలేదని విమర్శించారు. జీవోలు జారీ చేసి నిధులు కేటాయించలేదని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత యాదగిరిగుట్టతో పాటు రాష్ట్రంలోని అన్ని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు.

నేటి ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాల మైదానంలో నిర్వహించ తలపెట్టిన ఇందిరా మహిళాశక్తి సంబురాల సభాస్థలాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిట్యాలలో నిర్వహించ తలపెట్టిన మహిళా సంబరాలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) రానున్నారని, ఇట్టి సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

### నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకనే తప్పుడు మాటలు

భూపాలపల్లి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పనులను చూసి ఓర్వలేకనే మాజీ ఎమ్మెల్యే తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం హయాంలో కేవలం కొత్తపల్లిగోరి మండలాన్ని మాత్రమే ఏర్పాటు చేసిందని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ఏర్పడిన కొన్ని నెలల్లోనే ఎమ్మార్వో, ఎంపీడీవో భవనాలను మంజూరీ చేశానని అన్నారు. మరో రెండు మూడు రోజుల్లోనే కొత్తపల్లిగోరిలో పోలీస్ స్టేషన్ ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి తక్కువ ధరకు ఇసుకను అందిస్తుంటే అది చూసి మాజీ ఎమ్మెల్యే తట్టుకోలేక ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇకనైనా ఇలాంటి తప్పుడు ఆరోపణలు మానుకోవాలని మాజీ ఎమ్మెల్యేకు ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా నాయకులు ముకిరాల మధువంశీకృష్ణ, దొడ్డికిష్టయ్య, చిలుకల రాయకుమురు, బుర్ర శ్రీనివాస్ గౌడ్, అనిల్ కుమార్, అల్లకొండ కుమార్, బుర్ర లక్ష్మణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ అభిప్రాయ సేకరణ

- పరిశీలించిన కేంద్ర మంత్రిత్వ శాఖ బృందం

**గణపురం, జులై 17(జనం సాక్షి):** మండలంలోని కొండాపూర్ గణపురం గ్రామాల్లో గురువారం కేంద్ర మంత్రిత్వ శాఖ నుండి స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ అభిప్రాయ సేకరణ కార్యక్రమం చేపట్టారు. గణపురం కొండాపూర్ గ్రామాల్లోని మరుగుదొడ్లు. ఇంకుడు గుంతలు. తడి పొడి చెత్తను స్మశాన వాటిక, డంపింగ్ యార్డ్, మార్కెట్ యార్డ్ లను కేంద్ర మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో వచ్చిన రేవంత్,రాజు, ఎస్ బి ఎం జిల్లా అధికారి వెంకటేష్, భాస్కర్ రెడ్డి లు పరిశీలించారు. గ్రామాల్లో గ్రామ పంచాయతీల పనితీరు డ్రైనేజీ తదితర అంశాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు విజేందర్, రమేష్, ఇంచార్జ్ ఏ పి ఓ రాజు, టి ఏ లు శ్రావణ్ కుమార్, సంపత్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు న్యాయం

- నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**లింగాల గణపురం, జూలై 17 ( జనం సాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేద ప్రజలకు న్యాయం జరుగు తుందని, దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. లింగాల ఘనపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో నూతన రేషన్ కార్డులపంపిణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బీజేపీకి బిసిల పైన ప్రేమ ఉంటే వెంటనే బిసి రిజర్వేషన్లకు చట్టభద్దత కల్పించాలని డిమాండ్ చేశారు. ఇంకా కొత్త రేషన్ కార్డు రాని వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం లోనే పేదలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18నెలల కాలంలో మునుపెన్నడూ లేని విదంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని వెల్లడించారు. ప్రతి పక్షాలు వాళ్ళ రాజకీయ ఉనికి కోసమే ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయని కానీ ఇక్కడ జరిగే అభివృద్ధి మాత్రం వాళ్ళ కళ్ళకు కనిపిం చడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకన్న, డిఎస్ఓ, ఇతర అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.


# ఆరోగ్యశ్రీ పథకంతో అనాథ పిల్లలకు రక్షణ

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, జూలై 17 (జనంసాక్షి) :** అనాథ పిల్లల రక్షణ, ఆరోగ్య సంరక్షణ కొరకు ఆరోగ్య పథకం వర్తింపజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ జిల్లా మహిళ, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమశాఖ అధికారి రౌఫ్ ఖాన్, బాలల సంరక్షణ సమితి అధికారి ఆనంద్ లతో కలిసి అనాథ పిల్లలకు ఆరోగ్యశ్రీ కార్డులను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని బాలల పరిరక్షణ సమితి పరిధిలోని బాలల సంరక్షణ కేంద్రాలలో ఆశ్రయం పొందుతూ సంరక్షణ, రక్షణ అవసరం ఉన్న అనాథ పిల్లలందరికీ ఆరోగ్య సేవలు ఉచితంగా అందాలనే ఉద్దేశ్యంతో ఆరోగ్యశ్రీ కార్డులు అందించడం జరిగిందని తెలిపారు. ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సి.ఈ.ఓ., వైద్యశాఖ సహకారంతో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, జిల్లా సంక్షేమశాఖ సమన్వయంతో జిల్లాలోని 6 సంరక్షణ కేంద్రాలలో ఆశ్రయం పొందుతున్న 85 మంది అనాథ పిల్లలకు ఆరోగ్యశ్రీ కార్డులను అందించామని తెలిపారు. ఈ కార్డు ద్వారా బాలలు రాష్ట్రంలో ఎక్కడైనా 10 లక్షల రూపాయల వరకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్యశ్రీ సమన్వయకర్త డాక్టర్ రాధిక, సిబ్బంది పాల్గొన్నారు.

# ధనికులు.. పేదలు. ఎలా ఏర్పడతారు?



నేడు మనం ఉన్న సమాజంలో కొందరి రోజువారి ఆదాయం 18 వేల కోట్లు పైన ఉంటే మరికొందరి ఆదాయం రోజుకు 200 రూపాయలకు మించి లేదు. ఈ పరిస్థితికి కారణమేమిటి ?కొంతమంది ఎలా కోటానుకోట్ల సంపాదిస్తున్నారు? కొంతమంది ఎన్ని రకాల ప్రయత్నాలు చేసినా పేద వారిగా లేదా కింది మధ్య తరగతి వారిగా ఎందుకు ఉంటున్నారు? కారణమేమిటి ?అంటే మనుషులు శ్రమ చేయడం లేదా? సంపాదించాలని ఆలోచించడం లేదా? మధ్యతరగతి వారు ఇంకా కింది మధ్యతరగతి వారుగా, కింది మధ్యతరగతి వారు కూలీలుగా ఎందుకు మారుతున్నారు.?

ఈ పరిస్థితికి ప్రధాన కారణం శ్రమ దోపిడీ .శ్రమ దోపిడీ ఎలా జరుగుతుందో అర్థమైతే కొంతమంది వద్ద అత్యధిక డబ్బు ఎలా చేరుతుందో ,కొంతమంది ఎందుకని పేద వారుగా ఉంటారో అర్థమవుతుంది .గత వ్యాసాల్లో బానిసలు ఎలా ఏర్పడ్డారో మనం తెలుసుకున్నాము .ఒక ప్రాంతం వ్యవసాయక ప్రాంతంగా ఉండి చేతివృత్తుల మీద ఆధారపడి అత్యధిక వ్యవసాయ ఉత్పత్తులు చేసినప్పుడు, మరో ప్రాంతం వారు ప్రధానంగా వేట మీద జీవించేవారుగా ఉన్నప్పుడు వ్యవసాయ ఉత్పత్తులు దోచుకోవడానికి వేటాడే వారు దాడి చేయడం జరిగింది. ఆయుధాలు ఉన్నందువలన వేటాడే వృత్తి గలవారు గెలవడం జరిగింది .గెలిచినవారు ఓడిన వారి సమస్త భూములను, సమస్త సంపదలను స్వాధీనం చేసుకున్నారు. ఓడిన వారిని తమ బానిసలుగా చేసుకొని వారి చేత వ్యవసాయపనులు ఇతర అన్ని పనులు చేయించడం ప్రారంభించారు. ఈ విధంగా యజమాని బానిస వ్యవస్థ వచ్చింది .ఒక జమీన్ దారుకు లేదా ఒక బడా భూస్వామికి 100 ఎకరాల భూమి ఉంటే ఆ భూమిలో శ్రమ చేసేది ఆ భూ స్వామి కింద పనిచేసే రైతులు ,కూలీలు .రైతు కూలీలే భూమిని దున్నుతారు .పంట చేతికి వచ్చేంతవరకు అన్ని పనులు వారే చేస్తారు .చివరకు పండిన పంటలు మార్కెట్లో కి తీసుకెళ్లి అమ్మేది కూడా వారే. ఉత్పత్తి రవాణా అన్ని పనులు చేసేది రైతులు ,కూలీలు. కానీ ఆ పంట వల్ల వచ్చే లాభంలో దాదాపు 60 శాతం 70 శాతం ఆ జమీందారు లేదా భూస్వామి తీసుకుంటే రైతులకు కూలీలకు 25 శాతం 30 శాతం లభ్యమైతే ఎక్కువే .ఈ విధంగా కూలీల రైతుల శ్రమ వల్ల జరిగిన ఉత్పత్తిలో అత్యధిక భాగం భూస్వాములు తీసుకోవడం వల్ల వారు ధనవంతులుగా తయారయ్యారు .ఎప్పుడైతే పారిశ్రామిక అభివృద్ధి జరిగిందో ఆ ధనవంతులే వ్యాపారస్తులు గా,పెట్టుబడుదారులు గా మారి భారీ దోపిడీ చేయడం ప్రారంభమైంది.

ఉదాహరణకు ఒక డైనింగ్ టేబుల్ లేదా ఒక సోఫా సెట్ తయారీ గురించి తయారీ గురించి చర్చిద్దాం. ఒక డైనింగ్ టేబుల్ తయారు చేయడానికి కర్రలు ఇతర మెటీరియల్ మొత్తం కలిపి 10,000 రూపాయల మెటీరియల్ అవసరం అయిందనుకోండి .అప్పుడు షాప్ యజమాని ఇద్దరు వడ్రంగులను పనిలో పెట్టుకొని రోజుకు 2,000 /రూపాయలు వారికి ఇచ్చి పని చేయించుకొని మూడు రోజులలో ఒక సోఫా సెట్ లేదా ఒక డైనింగ్ టేబుల్ సెట్ తయారు చేయిస్తాడు.షాపు నిర్వాహణకు, విద్యుత్ శక్తి తదితర ఖర్చులకు ఒక మూడు వేల రూపాయలు లెక్క కట్టి చూద్దాం . వడ్రంగులకు ఇచ్చిన డబ్బు 12 వేల రూపాయలు మెటీరియల్ ఖర్చు పదివేల రూపాయలు నిర్వహణ ఖర్చు 3000 మొత్తం ఖర్చు 25 వేల రూపాయలు అవుతుంది. కానీ అదే సోఫా సెట్ లేదా డైనింగ్ టేబుల్ సెట్ రు 50 వేలకు లేదా రు 45 వేలకు అమ్ముతారు. అంటే ఆ షాప్ నిజమా నికి 20,000 25,000 అదనంగా వచ్చాయి. ఇవి ఎలా వచ్చాయి .ఆ మెటీరియల్ అలాగే ఉంచితే వాటి విలువ పెరుగుతుందా ?లేదా షాప్ ను అలాగే ఉంచితే విలువ పెరుగుతుందా? అలాగే ఉంచితే షాపు విలువ మెటీరియల్ విలువ పెరగదు. అయితే పదివేల రూపాయల మెటీరియల్ రు.40,000 సోఫా సెట్ గా ఎలా మారింది అంటే దానిని శ్రమ ద్వారా సోఫా సెట్ గా మార్చడం వలన ఆ విలువ వచ్చింది .అంటే అదనంగా వచ్చిన రు 20,000 లేదా 25000 కేవలం శ్రమ వల్ల దానికి కల్గిన (జమైన ) విలువ .ఈ విధంగా అంటే శ్రమ విలువను అంటే శ్రామికుల కష్టాన్ని యజమాని దోచుకోవడం వల్ల లేదా ఉంచుకోవడం వల్ల ఆయన ఆస్తిపాస్తులు విపరీతంగా పెరుగుతాయి .దీనినే అదనపు విలువ అంటారు. పెట్టుబడిదారులు వ్యాపారాల్లో అనుసరించే ఇతర అక్రమ మార్గాలు, కల్తీ వ్యాపారాలు చేయడం ,సరుకులు దాచి ధరలు పెంచడం ,ఇలాంటి వాటి వల్ల కూడా విపరీతంగా డబ్బులు సంపాదిస్తారు .మరోవైపు కట్టవలసిన పన్నులు ఎగ్గొట్టిడం. అమ్ముడుపోయిన సరుకు యొక్క సరి అయిన లెక్కలు చూపకుండా పన్నులు ఎగ్గొట్టి డబ్బులు సంపాదిస్తారు. బ్యాంకు నుంచి ప్రభుత్వం నుంచి తీసుకున్న అప్పులను ఎగ్గొట్టి డబ్బులు సంపాదిస్తారు. ఇక అధికారంలో ఉన్నవారు, ప్రభుత్వ అధికారులు తమ అధికారాన్ని దుర్వినియోగం చేసి విపరీతంగా లంచాలు తీసుకొని కోటాను కోట్లు సంపాదిస్తారు.

ఈ విధంగా కొంతమంది వద్ద వందల,వేల లక్షల కోట్ల రూపాయలు వచ్చి చేరతాయి .ఈ డబ్బుతోనే ఎన్నికల్లో ఖర్చు చేసి తమ వారు ఎన్నికల్లో గెలిచే టట్లు చూస్తారు.మరోవైపు మధ్యతరగతి వారు, పేదవారు అధిక ధరల వల్ల ,కల్తీల వలన తమ ఆదాయం ఎంతో కోల్పోతారు. ఏ రకంగా దోచుకునే అవకాశం ఉంటే ఆ రకంగా దోచుకుంటారు.ఈ రకమైన దోపిడీ సమాజంలో విద్యను వైద్యాన్ని ఇతర అన్ని రకాల సేవలను వ్యాపార దృష్టితో నడపడం వల్ల ప్రైవేట్ విద్యాలయాలు ,, కార్పొరేట్ విద్యాసంస్థలు ,కార్పొరేట్ యూనివర్సిటీలు వస్తాయి ,ప్రైవేటు వైద్యశాలు,కార్పొరేటర్ హాస్పిటల్స్ వచ్చి ప్రజలను విద్యాపరంగా ,వైద్య పరంగా దోచుకోవడం జరుగుతుంది. కళలను అంటే సినిమాలను, టీవీలను కూడా వ్యాపార ప్రయోజనాల కోసమే ఉపయోగించుకోవడం జరుగుతుంది.పత్రికలను కూడా తమ వ్యాపార ప్రయోజనాల కొరకే ఉపయోగిస్తారు.అంటే దేని వలన లాభం వస్తుందో అది చేయడం ఈ సమాజంలో జరుగుతుంది. దీనివల్ల కొంతమంది కోటాను కోట్లు సంపాదించడం, సమస్త ప్రజలు మధ్య తరగతివారుగా, పేదవారుగా ఉండిపోవడం జరుగుతుంది. ఉత్పత్తి సమాజ అవసరాల దృష్ట్యా కాకుండా లాభాల కోసం చేయడం వల్ల రవాణా సమాజ అవసరాల కోసం కాకుండా లాభాల కోసం చేయడం వల్ల ,విద్యను, వైద్యాన్ని కళలను లాభాల కోసం ఉపయోగించడం వల్ల సమాజంలో డబ్బు ఉంటేనే ఏదైనా సాధించవచ్చు అనే భావన ఏర్పడి మానవ విలువలు మంటగలసి పోతాయి.

సమాజంలో జరిగే ఈ దోపిడి గురించి పెట్టుబడిదారీ వ్యవస్థలో ఎంత పై చదువులు చదివినా ఏ కోర్సులో కూడా ఈ విషయాలు చెప్పబడవు. అంటే కార్మికులు మధ్యతరగతివారు ఎలా దోచుకోబడుతున్నారో ఆ విషయం ప్రజలకు తెలియకుండా ఉండడానికి పాలకులు, టీవీల వారు పత్రికలవారు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తారు. కార్మిక వర్గానికి ప్రాతినిధ్య వహించే కొన్ని రాజకీయ పార్టీలు కొన్ని పత్రికలు ఈ విషయం గురించి కొంత ప్రయత్నం చేసినప్పటికీ ప్రజలకు సవివరంగా వివరించడంలో విజయవంతం కాలేదని చెప్పవచ్చు. అంటే కమ్యూనిస్టు లు కార్మిక వర్గం ప్రజలు ఎలా వర్గ దోపిడికి గురవుతున్నారో ప్రజలకు కార్మికులకు తెలిపి వారికి వర్గ చైతన్యం కలిగించడంలో పూర్తి విజయం సాధించలేక పోయారని చెప్పవచ్చు.

జస్టిస్ చంద్రకుమార్
8978385151

# ఎరువుల కొరతకు కారకులెవరు?

## ఎరువుల భారం తీరేదెట్లా...




రాష్ట్రంలో ఎరువుల కష్టాలు మళ్లీ మొదలయ్యాయి.ఉమ్మడి రాష్ట్రంలో అనుభవించినటువంటి రైతుల కష్టాలు స్వరాష్ట్రమైన తెలంగాణ రాష్ట్రములో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మళ్లీ మొదలయ్యాయని చెప్పకనే చెప్పవచ్చు. యూరియా కోసం రైతులు బారులు తీరుతున్న పరిస్థితి రాష్ట్రంలో రానే వచ్చింది. సరిపడినంత యూరియా లేదని ఒక్కొక్కరికి కేవలం రెండు బస్తాలు మాత్రమే ఇస్తున్నారు అధికారులు. రైతులు చేసేది ఏమీ లేక ప్రైవేటు డీలర్లను ఆశ్రయించాల్సిన పరిస్థితి దాపరించింది. రాష్ట్రాలకు సరఫరా చేస్తున్న ఎరువుల్లో కేంద్రం భారీగా కోత పెట్టింది. కాంగ్రెస్ సర్కారు ఏడాదిలోనే రైతులకు మళ్లీ ఎరువుల కరువు తెచ్చింది. సరఫరాపై చేతులెత్తేయడంతో యూరియా కోసం క్యూలో చెప్పులు, కుస్తీలు మొదటికొచ్చాయి.ఎంత తక్కువ ఎరువులు వాడితే అంత ప్రోత్సాహకాలు ఇస్తామంటూ స్పష్టం చేసింది.ఉమ్మడి పాలనలో ఎరువుల కోసం రైతులు పడ్డ గోసకు మాజీ సీఎం కేసీఆర్ చరమగీతం పాడారు.సాగు రెట్టింపైనా, ఎరువుల వినియోగం రెండింతలైనా ఎక్కడా కొరత లేకుండా చూసుకు న్నారు. సీజన్‌కు ముందే ఎరువులు తెప్పించి జిల్లా కేంద్రాల్లో నిల్వ చేయించి వానలు కురియగానే రైతులకు అందించారు.కేంద్ర ప్రభుత్వం ఎరువుల సబ్సిడీని భారీగా తగ్గించింది.నత్రజని,భాస్వరం,పొటాషియం, సల్ఫర్ లకు ఇప్పుడు ఇస్తున్న సబ్సిడీకి భారీగా కోతలు పెట్టింది.2023-2024 లో సబ్సిడీని తగ్గించడంతో పాటు 2023 జనవరి నుంచి ఏప్రిల్ కాలానికి సబ్సిడీని సైతం సవరించింది.ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో అంతర్జాతీయంగా ఎరువుల తయారీకి ఉపయోగించే ముడి పదార్థాలు, ఇంధన ధరలు గణనీయంగా తగ్గడమే సబ్సిడీ కోతకు కారణమని పేర్కొంది. గత ఏడాది యూరియా ధర టన్నుకు 627 డాలర్లు ఉంటే ప్రస్తుతం 330 డాలర్లుగా ఉంది. అదే విధంగా డిఏపి గత ఏడాది 925 డాలర్లు కాగా, ఈ సంవత్సరం 540 డాలర్లకు తగ్గింది. నిరుడు కంటే ఈ ఏడు 42% మేరా తగ్గిందని చెప్పవచ్చు. డీఏపీ ధర నిరుడు టన్నుకు 1030 డాలర్లకు పెరిగింది.పాస్పరిక్ యాసిడ్, అమోనియా ధరలు ఏడాది వ్యవధి లో 35% తగ్గాయి. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది ఎరువులపై ఇచ్చే సబ్సిడీ నిధుల్లో కేంద్రం 22.25% కోత విధించింది. దీనికి ప్రధాన కారణం రాష్ట్రాలకు ఎరువుల కోటాను కుదించిన కేంద్రం రసాయనాల వాడకం తగ్గించాలంటూ ఆదేశాలు ఇచ్చింది. ఎంత తగ్గిస్తే అంత ఎక్కువ ప్రోత్సాహకాలు ఇస్తామని తెలిపింది. అందుకే అటు కేంద్రం, ఇటు రాష్ట్రం రైతులను మోసం చేస్తుందని చెప్పొచ్చు. గత యాసంగి పంట సీజన్ కు నత్రజని,భాస్వరం, పోటాష్,సల్ఫర్ వంటి ఎరువులకు అక్టోబర్ 1, 2022 నుండి మార్చి 31, 2023 వరకు సబ్సిడీ కింద రూ. 51,875 కోట్లను కేటాయిస్తే, ఈసారి రూ. 22,303 కోట్లు కేటాయించింది. అనగా 57% కోత విధించింది.ఒకవైపు అంతర్జాతీయంగా ఎరువుల ధరలు తగ్గుతున్నప్పటికీ ఆ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దాచిపెడుతున్నది.రైతుల్లో 95% చిన్న, సన్నకారు రైతులే ఉంటారు. వీరిపై ఎరువుల భారం పడకుం డా చూసేందుకు ప్రభుత్వాలు ఎరువులను సబ్సిడీపై అందించాలి. కానీ కొన్ని సంవత్సరాలు పాలించినటువంటి కాంగ్రెస్ ఇప్పుడు పాలిస్తున్నటు వంటి బిజెపి రైతులను పట్టించుకున్న పాపాన పోలేదు.సబ్సిడీలను ఎత్తివేయడం జరిగింది.కొన్ని ఏళ్లుగా దేశంలో సాగుభూమి విస్తీర్ణం పెరగడంతో వాణిజ్య పంటల సాగు కూడా పెరిగింది. తద్వార రసాయన ఎరువుల వాడుకం కూడా పెరిగింది. సేంద్రీయ సాగును ప్రోత్సహించే పీఎం ప్రణామ్ పథకాన్ని తీసుకువచ్చి ఇందులో యాసంగి సీజన్ కు 57% కోత విధించడం మూలాన రైతులు ఇబ్బంది పడుతున్నారు.2022-2023 ఆర్థిక సంవత్సరంలో ఎరువులపై మొత్తంగా సబ్సిడీ రూ. 2.54 లక్షల కోట్లు ఉండగా,ఆర్థిక సంవత్సరం రూ. 1.75 లక్షల కోట్లకు తగ్గించినట్లు కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు కూడా సబ్సిడీని భారీగా తగ్గించింది.ఈ పథకం అమలు ద్వారా క్రమంగా ఎరువుల పంపిణీకి కోత పెట్టేందుకు ప్రోత్సాహస్తుందనే ఆరోపణలు ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు పరోక్షకంగా సంకేతాలు ఇచ్చి ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సబ్సిడీ మొత్తాన్ని ఇతర అవసరాల కోసం కేటాయిస్తామని ఆశ చూపింది.ఎక్కువ రాష్ట్రాలతో పోల్చినప్పుడు తెలంగాణలో భూగర్భ జలాలు పెరగడంతో పాటు కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు కెసిఆర్ ప్రభుత్వ వ్యవసాయ సంక్షేమ చర్యలతో రాష్ట్రంలో సాగు విస్తీర్ణం,పంటల ఉత్పత్తి బాగా పెరిగింది. గ్రామాల్లో ఎక్కడ చూసినా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ముందు,ఎరువుల షాపుల ముందు క్యూలైన్లు దర్శనమిస్తున్నాయి.ఎరువుల అవసరాలకు సంబంధించిన అంచనాలకు,వాస్తవ పంపిణీకి మధ్య భారీ వ్యత్యాసం కనిపిస్తున్నది.ఈ సీజన్‌లో అన్ని ఎరువులు కలిపి సుమారు 23 లక్షల టన్నులు అవసరమని ప్రభుత్వం అంచనా వేసింది.2025 ఏప్రిల్ నుంచి జూలై వరకు అన్ని ఎరువులు కలిపి 16.52 లక్షల టన్నుల మేర కంపెనీలు సరఫరా చేయాలి.ప్రస్తుతానికి 7.8 లక్షల టన్నుల ఎరువులను మాత్రమే సరఫరా చేసిన కంపెనీలు 8.72 లక్షల టన్నులకు కోతపెట్టాయి.గత ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతు బీమా,రుణమాఫీ,వ్యవసాయానికి 24 గంటల నిరంతర నాణ్యమైన విద్యుత్తు, రైతు వేదికలు,రైతుబంధు సమితిలను ఏర్పాటు చేసి,75 సంవత్సరాల భారతదేశ చరిత్రలో 65 లక్షల మంది రైతులకు 65 వేలకోట్ల రూపాయల భారీ మొత్తాన్ని పంట పెట్టుబడి సాయంగా అందించిన ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం.కాబట్టి రైతులకు కావలసినటువంటి ఎరువులను, విత్తనాలను సకాలంలో అందించి రైతులకు అన్ని విధాలుగా తోడుగా నిలిచింది.యూరియా కొరత రాకుండా నాడు కేసీఆర్ రాష్ట్రంలో బఫర్‌స్టాక్‌ను 2 లక్షల టన్నుల నుంచి 5 లక్షల టన్నులకు పెంచి,ఆ మేరకు నిల్వ ఉండేలా చర్యలు తీసుకున్నారు.అయితే, ప్రస్తుత ప్రభుత్వం బఫర్‌స్టాక్‌ను మూడు లక్షల టన్నులకు తగ్గించినట్టు సమాచారం.అందుకే కెసిఆర్ ప్రభుత్వంలో కాళేశ్వరం ప్రాజెక్టుతో పంట విస్తీర్ణం ఎప్పుడూ లేని విధంగా గణనీయంగా పెరిగింది.అలాగే రాష్ట్రము లో ఇప్పుడున్న ప్రభుత్వం వ్యవసాయ విస్తీర్ణం పెరిగింది అని చెప్పుతున్నప్పటికీ అందులో వాస్తవం లేదు. ప్రస్తుత ప్రభుత్వం ముందస్తు గా మేలుకోలేదు.ముందుగానే ఎరువుల గురించి ఆలోచిస్తే రైతులకు ఈ ఇబ్బంది వచ్చేది కాదు.ఏది ఏమైనాప్పటికీ కూడా లైన్లో నిలబడటం గాని, చెప్పులు పెట్టి ఎరువుల కోసం ఎదురు చూడటం గత ప్రభుత్వ హాయంలో చూడలేదు.కానీ ఇప్పుడు రైతులు ఇబ్బంది పడుతున్నారు.ఇప్పుడున్న ప్రభుత్వ హాయంలో బారులు తీరాడం జరుగుతుంది.అందుకు అనుకూలంగా ఎరువుల వినియోగం కూడా పెరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పెంచి రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తే రైతులు ఇబ్బంది పడే అవకాశం ఉంటుంది.అంతర్జాతీయ మార్కెట్ లో రికార్డు స్థాయిలో ఎరువుల ధరలు పెరుగుతున్నప్పటికీ ఆ భారన్ని రైతులపై మోపట్లేదని, ఎరువుల ధరలు ఎంత మాత్రం పెంచట్లేదని మొసలి కన్నీరు కారుస్తుంది కేంద్ర ప్రభుత్వం.ఈ ఫలితంగా ఎరువుల ధరలు తగ్గడంతో రైతులకు చేరాల్సిన ఆర్థిక ప్రయోజనం కేంద్ర ఖజానాకు మల్లుతున్నట్టు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.భారతీయ రైతులకు ఎరువుల ఉత్పత్తులు ప్రభావితం చేస్తున్న సమయంలో ఈ కోతలు వచ్చాయి.సమృద్ధిగా నిల్వలు ఉన్నప్పటికీ డిమాండ్ కు తగ్గ సప్లై లేక ప్రైవేటు డీలర్లను రైతులు ఆశ్రయించి ఎక్కువ డబ్బులు పెట్టి రసాయన ఎరువులను కొంటున్నారు. దీన్ని ఆసరాగా తీసుకున్నటువంటి ప్రైవేట్ డీలర్లు సైతం జింక్ బస్తా లేదా ఘంట గోలీలు కొంటేనే యూరియా ఇస్తామని పెట్టడం, లేనిచో ఎక్కువ ధరకు యూరియాను మార్కెట్లో అమ్ముకోవడం చేస్తున్నారు.అందుకే ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితులలో యూరియాకు లైన్లు కట్టి నిలుచునేటువంటి పరిస్థితి దాపరించింది. కేంద్రం పెట్టినటువంటి ఆదేశాలతో రాష్ట్ర వ్యవసాయ శాఖ రసాయన ఎరువుల లో చర్యలు చేపట్టాలని నిర్ణయించి, పచ్చరొట్ట, కంపోస్ట్ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాలని భావించింది. ఇప్పుడు ఏర్పడినటువంటి ప్రభుత్వము దూరదృష్టి తో ఆలోచించి, సకాలంలో రైతులకు ఎరువులు అందించి,రైతులకు అన్యాయం జరగకుండా,అధిక దిగుబడి వచ్చేలా ఎరువుల కొరతను అధిగమించాలని ఆశిద్దాం.



డాక్టర్ మోటె చిరంజీవి
సామాజికవేత్త, విశ్లేషకులు
సెల్ : 9949194327

# కెసీఆర్ తప్పొప్పులు-రేవంత్ కర్తవ్యాలు



సకాలంలో చికిత్స చేయకపోతే చీమే గదా అనుకుంటే గాంగ్రిన్ అయి కాలు కొట్టేయాల్సి వస్తుంది. ఇంకా ఆలస్యం చేస్తే శరీర మంతా పాకి ప్రాణాలకే ముప్పు వస్తుంది. ఏడాదిన్నర దాటి పోయింది. సకాలంలో చత్వర న్యాయం చేయక పోతే అసంతృప్తి దారి మళ్లి అనుకూలురు, తటస్తులు వ్యతిరేకులుగా మారుతారు. సరైన సమగ్ర దృష్టి గల సలహా దారులు లేక కాంగ్రెస్ పాలనలో అనేక రంగాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. దశాబ్దాలుగా నిరీక్షిస్తున్న తెలంగాణ ఉద్య కారులకు ఎన్నికల ప్రణాళికలో హామీ ఇచ్చిన చేయూత, పెన్షన్, ఇళ్ల స్థలం జిల్లాల వారీగా వెంటనే ప్రారంచడం అవసరం. ప్రతి జిల్లాలో రచయితలు కళాకారులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. గురుకుల పాఠశాలలకు, హాస్టల్లకు లైబ్రరీలకు, స్కూల్లకు కాలేజీలకు తెలంగాణ రచయితల పుస్తకాలు కొంటే వందల కోట్లు ఖర్చేమీ కాదు. కాని వేలాది రచయితలు, లక్షలాది విద్యార్థులు సంతోష పడుతారు. వీరంతా వాయిస్ గ్రూపు. పత్రికలకు ప్రకటనల కోసం వందల కోట్లు ఖర్చు చేస్తున్నారు. వీరికి చేసే ఖర్చును కూడా అలా భావించాలని చెప్పే సలహా దారులే ప్రభుత్వంలో కరువయ్యా రు. తెలంగాణ సారథి వెలుపల గల వేలాది కళాకారులకు గత కాంగ్రెస్ కాలంలో కల్పించినట్టు అవకాశాలు కల్పిస్తే వారికి గౌరవం ప్రభుత్వానికి ప్రచారం వారికి ఉపాధి లభిస్తుంది.

జూన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పలు రంగాల వారికి లక్ష నగదుతో సత్కరించారు. మహనీయుల జన్మదినోత్సవాలలో వారి పేరిట, మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు లక్ష చొప్పున పురస్కారం అందజేశారు. రేవంత్ ఇటీవల కటి రూపాయల పురస్కారం వల్ల రేంజి పెరిగింది . ఇపుడు కనీసం పది లక్షల చొప్పున సీనియర్లకు, అయిదు లక్షలు రెండు లక్షలు జిల్లా స్థాయి, యాభయి వేల చొప్పున మండల స్థాయి పురస్కారాలివ్వడం సమాజంలో వారికే కాకుండా ప్రభుత్వానికి గౌరవం పెరుగుతుంది. శ్రీకృష్ణ దేవరాయలు అందరివంటి రాజే . కవులను ఆదరించడం వల్ల చరిత్రలో నిలిచి పోయారు.

**ఇక కెసిఆర్ తప్పొప్పులు**

ఇంత కాలం రాయవద్దనుకున్నాను. ఎందుకంటే వారుతప్పులు సరిదిద్దుకొని తిరిగి అధికారంలోకి రాకూడదని! అయితే ఇపుడు రాసేటప్పుడు కేసిఆర్ సన్నహితుడుగా పలు విషయాలు తెలిసిన వాడిగా ఏక పక్షంగా కాకుండా తప్పొప్పులు రెంటినీ రాయడం భావ్యం. తద్వారా అందరికీ మేలు జరుగుతుంది.

కేసిఆర్ పాలన విశిష్టత

తీసుకోవలసినంత మందిని ఉద్యమ కారులను ప్రభుత్వ సేవలో , ప్రజాసేవలోకి తీసుకోవలసిన దాంట్లో 25 శాతమే తీసుకొని మిగతా అంతా ఇతరులతో నిప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అది కూడా మానేసి అయిదు శాతం కూడా ఉద్యమ కారుల సేవ లు వినియోగించుకోవడం లేదు. వారు బిజేపి వంటి వాటికి మద్దతుగా మలుపు తిరుగుతున్నారనే సోయి కాంగ్రెస్ కోల్పోయి యూ ట్యూబ్ డియా కన్న ముందునాటి పాత రాజకీయాలను నడుపుతున్నది. నేను కెసిఆర్ కార్యక్రమాలను పథకాలను ప్రశంసిస్తూ పరిచయం చేసూ 5 పుస్తకాలు రాసాను. అవన్ని ముందుగా పత్రికలలో వచ్చినవే. . అభివృద్ధికి వెలుగు నీడలున్నట్టే కెసిఆర్ కార్యక్రమాలలోని లోపాలను ప్రత్యక్షంగా గమనిస్తూ వచ్చాము. సంస్థాగతంగా కలిసి పని చేసాం గనక అంతర్గతంగా వివరించాము. సందేహాలు వ్యక్తం చేసాము. మాట ఒకటి చేసేది మరొకటి ఎలా సాగుతూ వచ్చిందో గమనించి అనేక వ్యాసాలు రాసాను. టీవీ ప్రసంగాలు చేసాము.

**2009లో బహిరంగ విమర్శ**

2009 జూన్ లోనే ఆంధ్రభూమిలో " తెలంగాణను కాటేస్తున్న కారు దొరతనం" వ్యాసం రాసాము. పుస్తకాలలోను పాజిటివ్ కోణంలో కూడా వివరించాము. మేము అవినీతి గురించి కాకుండా ఇతర అంశాలను, పరిపాలన విధానాలను కుల తత్వం, కుటుంబ తత్వం, బీసీల పట్ల వారి నాయత్వం ఎదుగుదల పట్ల విముఖత , స్త్రీల నాయకత్వం పట్ల వ్యతిరేకత, గమనించాము.

**ఓటు బ్యాంకు నిర్మాణానికి పరిమితమైన దృష్టి**

చివరకు తేలిందేమంటే ప్రతి పథకం ఓటు బ్యాంకు నిర్మాణానికే పరిమితమై పోతున్నదని తెలిసి వచ్చింది. సమగ్ర కుటుంబ సర్వే వివరాలు, విశ్లేషణలు, బీసీ కమిషన్ చైర్మన్‌గా తెప్పించుకుని అధ్య నం చేశాక, 2005 నుండి కలిసి మాట్లాడుతున్న ఆదర్శాలకు, ముఖ్యమంత్రి పని చేస్తున్న కార్యక్రమాలకు, ఆలోచనలకు గల వైరు ధ్యాన్ని గమనించాము. వాటన్నిటిని పేర్కొనడం కుదరని పని.

**కెసిఆర్ చేసిన మంచి పనులు**

కెసిఆర్ చేసిన మంచి పనుల్లో కొత్త జిల్లాల ఏర్పాటు, కొత్త రెన్యూ డివిజన్లు కొత్త మొనడలాల ఏర్పాటు. గురుకుల పాఠశాలల ఏర్పాటు. మెడికల్ కాలేజీలల ఏర్పాటు. విదేశాల్లో ఉన్నత విద్యకు ఓవర్ సీస్ స్కాలర్ షిప్ ల ఏర్పాటు. ఒంటరి మహిళలకు, బీడీ కార్మికులకు , వృద్ధులకు 42 లక్షల మందికి ఆసరా పథకం ప్రవేశ పెట్టడం. ఇది చాలా గొప్ప కార్య క్రమం. కోటి ఇరవై లక్షల మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా చేయూతనిచాయి. 42 లక్షల కుటుంబాలు బాగుపడ్డాయి. కులవృత్తుల వారీగా చేపలు , గొర్రెల పెంపకం మొదలైనవి. ఇవి కాగితాల మీద ఖర్చు రాసిన స్కీములు.


**కెసిఆర్ చేసిన పొరపాట్లు తక్కువేమీ లేవు.**

ప్రతిపక్షం లేకుండా కలిపేసుకోవడం అతి పెద్ద పొరపాటు. అది నియంతృత్వానికి దారి తీసింది. బీసీ , ఎస్సీ వర్గాలకు స్వయం ఉపాధి పథకాలను ఆర్థిక చేయూతని నిలిపి వేయడం హేయమైన చర్య. మరొక ఘోరమైన తప్పు ఉన్నత విద్యను శిథిలం చేయడం. ప్రజలు కలువ లేని ముఖ్యమంత్రిగా మారడం. సెక్రెటేరియట్ కు రాకకుండా ఇంటికాడికే రప్పించుకొని ఇంటికాన్నుంచి నడపడం. మంత్రులకు ఏ విషయంలోనూ నిర్ణయాలు తీసుకోకుండా చొరవ చంపడం,మంత్రులకు ఏ అధికారాలు లేకుండా చేయడం ప్రజా స్వామ్యాన్ని పరిహాసం చేయడం జరిగింది. ఇది గిన్నిస్ బుక్ లో ఎక్కాల్సిన దుష్ట సంస్కృతి.

పరిపాలన ఎలా సాగుతున్నదో పర్యవేక్షించక పోవడం, ఫీడ్ బ్యాక్ పట్ల నిర్లక్ష్యం. దీన్ని పదే పదే ప్రకటనలతో బయటికి రాకుండా కట్టడి చేయడం. ప్రజల మధ్య లేకపోవడం వల్ల చెప్పుడు మాటలు విని నిర్ణయాలు తీసుకోవడం. ఈ కోటరీని ఛేదించి ఎవ రూ కలువలేని స్థితి. మద్యం, మత్తులో మునిగితేలడం, అన్నీ తనకు తెలుసనుకోవడం. తనకు తెలియని రంగాల్లో స్వంత నిర్ణయాలు తీసుకోవడం. ఎదుగుతున్నవారిని సహించలేక పోవడం అతి చెడ్డ గుణం. ఎదుగుతుంటే సహించ లేకపోవడం. ఆలే నరేంద్రను, ఈటల రాజేంద్రను ఒకే విధంగా అకస్మాత్తుగా వేటువేసి బయటకు పంపడం. బండ ప్రకాశ్ ను అకస్మాత్తుగా రాజ్య సభ నుండి తప్పించి ఎమ్మెల్సీ చేయడం. ఈ విషయంలో నరేంద్ర మోడీకి అనుకూలంగా మారడం. ఇలా బీసీ నాయకత్వం ఎదగడం పట్ల తన అసహనంతో కిందకు పడదోయడం.

ఇలా అభివృద్ధి సంక్షేమ పథకాల లిస్టులలెనే ఈ లిస్టుకూడా చాంతాడంత వుంటుంది. ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పు ప్రజల మీద రుద్దడం. మద్యం ఏరులై పారించి యువత జీవితాలను నాశనం చేయడం. ఉపాధి కల్పన గాలికి వదిలేయడం . రైతుబంధు, ధరణి పేరిట దశాబ్దాలుగా దున్నుకుంటున్న ఫీల్డు మీది రైతులకు కాకుండా వారికి అవకాశం లేకుండా కౌలుదారు, ఆక్రమణదారు, అనుభవదారు కాలం తొలగించి ఎపుడో ఆశ వదులుకున్న భూములను తిరిగి భూస్వాములకు, ధనిక రైతులకు, ప్రభుత్వానికి దఖలు పరిచి భూ నిర్వాసితులను చేయడం . దీని వల్ల లక్షలాది రైతుకూలీల జీవితాలు నాశనమయ్యాయి.

కేసీఆర్ హయాంలో అంచనాల వ్యయాలు ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయి. ఇతర రాష్ట్రాలతో, ఇతర దేశాలతో పోల్చి చూడవచ్చు. అన్ని రంగాలలో కలిపి ఒక సంవత్సరం రాష్ట్ర బడ్జెట్ అంత వెనకేసుకొని అది చూసుకొని విర్ర వీగడం .. ఇదంతా ఆంధ్రా లాబీలు, తెలంగాణ ఉద్యమాల పట్ల విర్ర వీగిన క్రమం లాంటిదే. ప్రజల నుండి ప్రభుత్వాల నుండి దోచి దాచిన డబ్బుతో ఏ పార్టీతోనైనా ఒప్పందాలు కుదుర్చుకొని తిరిగి అధికారం సంపాదించాలని ఆరాటం. లేకపోతే క్రమం ఆ సంపదంతా అనేక ప్రభుత్వ చర్యల ద్వారా ఎట్లా వచ్చిందో అట్లా తుడిచి పెట్టుకు పోతుందనే భయం నేడు వారి రాజకీయాలను నడిపిస్తున్నది. తమ మాట విశ్వసనీయత కోల్పోయిందని, సామాజిక, సాహిత్య ఉద్యమ కారులను పావులుగా కదిలిస్తూ తెలంగాణ అస్తిత్వం కోల్పోతున్నది అనే గగ్గోలుకు తెర తీసారు. వారే తెలంగాణకు ప్రతినిధులైనట్టు ఇంకెవరూ మేధావులు కళాకారులు జర్నలిస్టులు, రచయితలు లేనట్టు బయలు దేరారు. అది బీఆర్ ఎస్ విభాగమే తప్ప మరొకటి కాదు అని తెలియనంత అమాయకులు కారు ప్రజలు. ఫలానా పోస్టు నింప లేదు కాబట్టి ఆంధ్ర లాబీతో ఏకమయ్యారు అని ప్రచారం చేయడం ఒక దిగ జారుడు తనం.. కేసీఆర్ అనేక రాజ్యాంగ పోస్టులను కోర్టులు ఆదేశించేదాక నియమించ లేదని, ఏండ్ల తరబడి యూనివర్సిటీవీసీలను నియమించలేదని గుర్తు చేసుకోవడం అవసరం



యుగకర్త సామాజిక తత్వవేత్త
బి.ఎస్ రాములు
తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ తొలి చైర్మన్
8331966987

## వాన జపం

రైతు గుబులు
కురువని మబ్బులు
రాలని చిన్కు

నేల బీటలు
మొలకల దీనస్వరం
లేదు పశుగ్రాసం
కరువు కనుసన్నల్లో...

మూడు కాలల్లో
వాన కాలం మే జీవాధారం
కురువని తెల్లమేఘాలు
ఆకాశాన్ని ఆక్రమించాయి
మెరుపు మరకలు ఉరుములు లేవు...

నేల విలాపం
రైతు విషాదం
ధరల సింహనాదం...

వాన కురువాలి
నేల తడవాలి
రైతు జనం నవ్వాలి
కరువు పరారు

రేడియమ్
929527757

## శూన్యంలోకి ప్రయాణం

కమ్మిన మబ్బు నేలకి పాకింది
దూరం పెరిగిన కొద్దీ,
దారి తగ్గుతూ,
ఇరు పక్కల భూమే లేక
సన్నని దారే మిగిలింది.

ఆకాశాన చంద్రుడు
అమావాస్య దాటిన రెండు నాళ్ళ
చంద్రవంకలానే ఉన్నాడు.
అతడు అనంతంలోంచి
శూన్యంలోకి కాలినడకనే
ప్రయాణిస్తున్నాడు.



బాలాజీ పోతుల
8179283830

## ఎన్కేపల్లి రైతులకు న్యాయం జరిగింతే వరకు బీజేపీ పోరాటం



**మొయినాబాద్, జూలై 17 (జనం సాక్షి) :** ఎన్కేపల్లిలోని ప్రభుత్వ భూమిలోని సర్వే నంబర్ 180లోని 99 ఎకరాల 14 గుం టల భూమిలో అదే గ్రామానికి చెందిన రైతులు 70 ఏళ్ల నుంచి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని గోశాల ఏర్పాటుపై ఉన్నట్టుండి వారి నుంచి భూములను గుంజుకోవడం సరికాదని తెలంగాణ బీజేవైఎం రాష్ట్ర చేవెళ్ల మహేందర్ సూచించారు. ఎన్కేపల్లి రైతులకు బీజేపీ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. వారికి న్యాయం చేయాలని ఉద్దేశంతో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్.రత్నం, మొయినాబాద్ బీజేపీ మండల అధ్యక్షుడు దారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అధ్వర్యంలో ఎన్కేపల్లిలో గోశాల స్థలంలో గత 11 రోజులుగా నిరసన చేస్తున్నారని పేర్కొన్నారు. గోశాలకు తాము వ్యతికేమం కాదని సాగుకు పనికిరాని ప్రదేశాల్లో ఏర్పాటు చేస్తే సంపూర్ణ మద్దతు ఉంటుంది హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు సికిందర్, ఈశ్వర్, విఘ్నేష్, పాటు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కంజర్ల ప్రకాష్, షాబాద్ కిషన్, మొయినాబాద్ మండల బీజేపీ అధ్యక్షుడు దారెడ్డి చంద్రశేఖర్, సుధింద్ర పంతులు, ప్రశాంత్ గౌడ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. పలువురు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కల్పించాలి



**తాండూరు, జూలై 17 (జనంసాక్షి) :** ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్ పేర్కొన్నారు. గురువారం తాండూరు పట్టణంలోని బస్ డిపో మేనేజర్ సురేష్ బాబు ను బిజెపి పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం అద్వర్యం లో బిజెపి నాయకులతో కలిసి వివిధ సమస్యలతో కుడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్ మాట్లాడుతూ తాండూరు బస్ డిపో బస్టాండ్ లోని ప్రయాణికులకు ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. రాత్రి వేళలో విద్యుత్ దీపాలు లేకపోవడం, మూత్రశాలలు నిర్వహణ లేకపోవడం, మంచినీటి సదుపాయము అదేవిధంగా ఆటో జీప్ రవాణా సౌకర్యాల కోసం స్థలాని కేటాయించడం వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న శ్రావణమాసం సందర్భంగా హిందువులకు ప్రత్యేక పూజల నిమిత్తం పుణ్యక్షేత్రాలకు బస్సుల నియ మించాల్సిందిగా కోరారు. దీంతో స్పందించిన డిపో మేనేజర్ సురేష్ బాబు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వేల్లడించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్ , కార్యదర్శి బంటారం భద్రేశ్వర్ తాండూర్ బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు దోమ కృష్ణ, కందనెల్లి సంగమేశ్వర్, పట్టణ ప్రధాన కార్యదర్శి అంతారం కిరణ్, మంతటి రాజు, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు బండారి శ్రీకాంత్, బబ్లు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**సంగారెడ్డి ప్రతినిధి, జూలై 17 (జనం సాక్షి) :** ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులకు సూచించారు. గురువారం మునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో ని రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ప్రతి ఒక్క రోగికి మెరుగైన వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో వ్యాక్సినేషన్, జ్వరం సర్వేను పరిశీలించి ,మెడికల్ స్టాక్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మునిపల్లి తాహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు . ఈ సందర్భంగా మండలంలో భూభారతి ప్రోగ్రెస్ ,కొత్త రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల ప్రోగ్రెస్ పై మునిపల్లి తాహసిల్దార్, ఎంపీడీవోలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ ... భూభారతి రెవెన్యూ సదస్సులో తీసుకున్న దరఖాస్తులను పరిశీలించి క్షేత్ర స్థాయిలో విచారణ చేసి, ధ్రువీకరణ పూర్తి చేసి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ కార్యాలయం ఆవరణలలో మొక్కలు నాటారు. హరితహారం లక్ష్యాన్ని చేరుకోవాలని నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ గంగభవాని , ఎంపీడీవో సంబంధితశాఖల అధికారులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి

- ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్ వీర్లపల్లి శంకర్



**రాజేంద్రనగర్, జూలై 17 (జనం సాక్షి) :** అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్సేనని ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, వీర్లపల్లి శంకర్లు పేర్కొన్నారు. గురువారం సెంట్రల్ రోడ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ నిధుల సౌజన్యంతో రెండు కీలకమైన అప్రోచ్ రోడ్ల నిర్మాణా పనులను షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్తో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎక్కడా కూడా అభివృద్ధి పనులు ఆగకుండా శరవేగంగా జరుగుతున్నాయని, ఈ రోడ్ల నిర్మాణం వలన ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయన్నాయన్నారు. పిల్లోనిగూడ, తిమ్మాపూర్, ముక్తగూడ నానాజీపూర్ గ్రామాలకు రవాణా సౌకర్యాలను గణనీయంగా మెరుగుపరుస్తుందని అన్నారు. ఈ రెండు రోడ్ల నిర్మాణం వలన ఆయా గ్రామాల ప్రజలకు ప్రయాణ సమయం తగ్గడమే కాకుండా, వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్కు తరలించడానికి, విద్యార్థులు పాఠశాలలు కళాశాలలకు చేరుకోవడానికి అత్యవసర సేవలకు వేగంగా అందుబాటులో ఉండటానికి ఎంతగానో సహాయపడుతుందని, ప్రజల ప్రయోజనాల కోసం త్వరలో ప్రారంభించి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని వారు సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, మాజీ జెడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి అసిస్టెంట్ సిటీ ప్లానర్ అండతో రెచ్చిపోతున్న దళారులు, బిల్డర్లు

**శేరిలింగంపల్లి, జూలై 17 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి సర్కిల్ పట్టణ ప్రణాళిక విభాగం అసిస్టెంట్ సిటీ ప్లానర్(ఏసిపి) అండదండలతో శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో దళారులు, బిల్డర్లు రెచ్చిపోతున్నారని, అడ్డు అదుపు లేకుండా ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలను చేపడుతూ కోట్ల రూపాయలను సొమ్ము చేసుకుంటున్నారని శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ పరిధి శ్రీ రాజరాజేశ్వరి నగర్ ప్రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆరోపించింది. ఈ మేరకు గురువారం శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోరడేకు పూర్తి ఆధారాలతో సవివరంగా ఫిర్యాదు చేసింది. అనంతరం శ్రీ రాజరాజేశ్వరి నగర్ ప్రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ... గతంలో ఎన్నడూ లేని విధంగా శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణదారులు, దళారులు, బిల్డర్లు పెట్రేగిపోతున్నారని, బరితెగింపు ధోరణితో వ్యవహరిస్తూ రాత్రికి రాత్రే ఎక్కడపడితే అక్కడ, ఎలా పడితే అలా ప్రభుత్వ స్థలాలలో, ప్రజా ప్రయోజనాలకోసం కేటాయించిన స్థలంలో అడ్డగోలుగా భవన నిర్మాణాలను చేపడుతూ దుందుడుకు చర్యలకు దిగుతున్నారని అసోసియేషన్ ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఏడాదిలోగా సర్కిల్ పరిధిలో వందల కొద్ది అక్రమ నిర్మాణాలు ఊపదుకోవడంతోపాటు స్టీల్ ప్లస్ ఆరు, ఏడు అంతస్తులలో భారీ భవనాలు నిర్మితమవుతున్నాయని, తెర వెనుక ఎవరిస్తున్న ధైర్యంతో వీరు ఇంతలా రెచ్చిపోతున్నారో తాము విచారిస్తే విశ్వసనీయ సమాచారం మేరకు శేరిలింగంపల్లి సర్కిల్ ఏసిపి వెంకటరమణ మొత్తం చక్రం తిప్పుతున్నాడని, క్రింది స్థాయి సిబ్బందిని వినియోగిస్తూ వందల సంఖ్యలో భవనాలను నిర్మింప చేస్తున్నాడని నిజాలు నిగ్గు తేలాయన్నారు. ఒకటి కాదు రెండు కాదు... పదుల సంఖ్యలో అంతకన్నా కాదు. ఏకంగా వందల సంఖ్యలో భారీ బహులంతస్తుల నిర్మాణాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తుంటే శేరిలింగంపల్లి సర్కిల్ పట్టణ ప్రణాళిక విభాగం ఏం వరగబెడుతున్నారని, ఒక్కో భవనానికి ఎంత మొత్తం మూటగట్టుకుంటున్నారని వారు దుయ్యబట్టారు. శేరిలింగంపల్లి సర్కిల్ కిందిస్థాయి సిబ్బంది అక్రమ నిర్మాణాల వెనుక శేరిలింగంపల్లి ఏసిపి పేరును ఉపయోగిస్తూ కోట్ల రూపాయలను చేతులు మారుస్తున్నారని, పట్టపగలే ఇంత పెద్ద ఎత్తున దారుణాలు జరుగుతున్నా అటు సర్కిల్ ఉప కమిషనర్, ఇటు శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ చోద్యం చూస్తున్నారా అని వారు దుమ్మెత్తి పోశారు. చెరువు స్థలాలు, నాలా స్థలాలు, శిఖం భూములు, ప్రభుత్వ స్థలాలు ఇలా కనిపించిన ప్రతి భూమిని దిగమింగిన దళారులకు శేరిలింగంపల్లి సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు పూర్తిస్థాయి సహకారం అందించడం ఎంతవరకు సమంజసం అని, ఈ దుర్మార్గాన్ని అడ్డుకునే నిజాయితీ కలిగిన ఒక్క అధికారి కూడా రాష్ట్రంలో లేడా అని వారు వాపోయారు. పూర్తి నియమ నిబంధనల ప్రకారం ఏర్పాటు చేసుకున్న ప్రైవేటు వెంచర్లు, వెల్ఫేర్ అసోసియేషన్లలోని ప్రజల ప్రయోజనార్థం కేటాయించిన స్థలాలలోకి విచ్చలవిడిగా దిగిపోతూ ఎలా పడితే అలా అక్రమ నిర్మాణాలను చేపడుతూ రోడ్లను, పార్కు స్థలాలను, పాఠశాల భూములను, బహుళ



ప్రయోజనాల స్థలాలను సైతం దళారులు, శేరిలింగంపల్లి సర్కిల్ బిల్డర్లు కబ్జా చేస్తూ అక్రమ నిర్మాణాలను కొనసాగిస్తున్నారని, అదేమని ప్రశ్నిస్తే జిహెచ్ఎంసి లో చెప్పుకోండి, చేతనైంది చేసుకోండి అని అహంకారపూరిత మాటలు మాట్లాడుతూ మా వెనుక శేరీలింగంపల్లి ఏసిపి ఉన్నాడని, మీరు ఆయనను దాటి పోలేరని బాహాటంగా చెపుతుండడం శేరిలింగంపల్లి అక్రమాల పరాకాష్టకు నిలువెత్తు నిదర్శనంగా వారు అభిమానించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు శేరిలింగంపల్లి దుర్మార్గాలపై స్పందించి శేరిలింగంపల్లి ఎసిపిని విధులనుండి తొలగించాలని, కబ్జాలకు పాల్పడుతున్న బిల్డర్లను బ్లాక్ లిస్టులో పెట్టి నిర్మాణరంగం నుండి వారిని గెంటివేయాలని శ్రీ రాజరాజేశ్వరి నగర్ ప్రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు.

## మహిళల సంఘాల ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



**చేవెళ్ల, జూలై 17 (జనంసాక్షి) :** మహిళల సంఘాల ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తోందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్ లో ఇందిరా మహిళా శక్తి సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాలే యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ...స్వయం ఉపాధి కోసం డ్వాక్రా మహిళలు నిర్వహిస్తున్న వ్యాపారాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. మహిళా సంఘాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోడ్పాటు ఎప్పటికి ఉంటుందన్నారు. మహిళా బాగుంటే ఆ కుటుంబం కూడా బాగుపడుతుందన్నారు. ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా శక్తి సాధ్యమవుతుందన్నారు. అదేవిధంగా రూ.4కోట్ల 98లక్షలు, బ్యాంకు రుణాలు రూ.41కోట్ల 10లక్షలను మహిళా డ్వాక్రా సంఘాలకు చెక్కుల రూపేనా అందజేయడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాట్లాడుతూ...2004 లో వైఎస్సార్ ప్రభుత్వం లో ఇచ్చిన ఇందిరమ్మ ఇచ్చారని గుర్తు చేశారు. పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లను ఇవ్వలేదని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడ్డాక పేదలకు ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని హామీ ఇచ్చిన పేదలకు ఇందిరమ్మ కలలు కన్న నెరవేర్చామని అన్నారు. మహిళ శక్తి పతకం కింద డ్వాక్రా మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిఆర్ డివో శ్రీలత, ఆర్డీవో చంద్రకళ, ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజాఆగి రెడ్డి, మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సమత వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, గుడిమల్కాపూర్ వైస్ చైర్మన్ కావాలి చంద్రశేఖర్, డైరెక్టర్ పాండు యాదవ్, మాజీ సర్పంచ్ జహంగీర్, నాలుగు మండలాల వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు, నాయకులు, డ్వాక్రా మహిళా సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ఫామ్ తోటల సాగు లాభదాయకం

- మండల వ్యవసాయ అధికారి గీత



**నంగునూరు, జూలై 17 (జనం సాక్షి) :** నంగునూరు మండలంలో తిమ్మాయిపల్లి, మధిర గ్రామం భా గూడెంగ్రామంలో ఆయిల్ ఫామ్ సాగు ప్లాంటేషన్లో పలు రైతులు 20 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ చేయడం జరిగింది. ఈఇట్టి కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని కలకుంట్ల గురువయ్య వ్యవసాయ క్షేత్రంలో 4.20 ఎకరాలలో ప్లాంటేషన్ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి రైతులు, అధికారులు, మరియు ప్రజా ప్రతినిధులు హాజరు అవడం జరిగింది. వ్యవసాయ అధికారి గీత , మాజీ సర్పంచ్ మల్యాల నరసింహులు , మాజీ ఎంపీటీసీ కలకుంట్ల నర్సింలు, మాజీ ఉప సర్పంచి రాజు, రైతులు స్వామి, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రేమ్ సాగర్, చైత్యన, సాయి వర్మ, శిరీష, ప్రవళిక, రమ్య శ్రీ, పవన్, బాపూరాజు , ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ నితీష్ పాల్గొన్నారు.

## పీఆర్సీని వెంటనే ప్రకటించాలి

**యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. కృష్ణయ్య**



**వీపనగండ్ల, జూలై 17 (జనం సాక్షి) :** రెండవ పిఆర్సీని వెంటనే ప్రకటించి ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని టిఎస్యుటిఎఫ్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి డి.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల, గోవర్ధనగిరి, గోపల్ దిన్నె, సంగినేనిపల్లి, వీపనగండ్ల పాఠశాల గ్రామాలో పనిచేయుచున్న ఉపాధ్యాయులతో టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వం నమోదు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను వెంటనే ప్రకటించాలని కోరారు. ఉపాధ్యాయులసర్దుబాటు జీవో 25 సవరించాలని, శాస్త్రీయ పద్ధతిలో సర్దుబాటు ప్రక్రియను చేపట్టాలని డిమాండ్ చేశారు. మండలంలోని పలు పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. కులగణ సర్వేలో చేసిన ఉపాధ్యాయులకు సిసిఎల్, రెమ్యునరేషన్ చెల్లించాలని,2008 డీఎస్సీ ఒప్పంద ఉపాధ్యాయుల వేతనాలు చెల్లించాలని కోరారు. ఈకార్యక్రమంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.రామచంద్రయ్య, స్వామి సీనియర్ నాయకులు పి. శ్రీనివాసులు, వై.రామకృష్ణ, దేవేంద్రం,యం.కృష్ణయ్య, జితేందర్, డి మురళి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ కేసులు ఎత్తివేయాలి

- చేర్యాల కోర్టుకు హాజరైన ఉద్యమకారులు




**చేర్యాల, జూలై 17 (జనంసాక్షి) :** సమైక్య రాష్ట్రంలో మా తెలంగాణ మాకు కావాలనే ఉద్దేశంతో తెలంగాణ ఉద్యమంలో భాగంగా 2011 సంవత్సరంలో చేర్యాల మండలం చూంచనకోట గ్రామంలో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో తెలంగాణ వాణి వినిపించినందుకు ఆనాటి సమైక్య పాలకులు ఉద్యమకారులైన బూర్గు సురేష్ గౌడ్, కోనేటి స్వామి, ముసిని బాబుగౌడ్, బూడిద కిష్టయ్యలపై పలు కేసులు నమోదు చేయడం జరిగింది. అట్టి కేసు పై 15 సంవత్సరాల తిరుగుతూ అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. మన తెలంగాణ రాష్ట్రం మనకు ఏర్పడినప్పటికీ ఉద్యమకారులపై కేసులు ఎత్తివేకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉద్యమకారులపై ఉన్న కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

## ఉపాధ్యాయుల సర్దుబాటు పారదర్శకంగా చేయాలి




**నంగునూరు, జూలై 17 (జనం సాక్షి) :** ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి ఏకోపాధ్యాయ పాఠశాలలకు అదనపు ఉపాధ్యాయుని నియమించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీరకాయల తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలంలో గురువారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని వివిధ పాఠశాలల్లోని సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అదనపు ఉపాధ్యాయుల సర్దుబాటు విషయంలో విద్యాశాఖ అధికారులు గోప్యతను పాటిండం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో తపస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు గడీల శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి కత్తుల రాంరెడ్డి, సిద్దిపేట డివిజన్ కార్యదర్శి అనుముల వీరేశం, తపస్ నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు పయ్యావుల జైపాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ముంద్రాతి రాములు, శ్రీనివాస్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, సతీశ్, చంద్రకాంత్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# నడిగడ్డకు ప్రత్యేక అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలి

- సీనియర్ సిటిజన్ ఫోరం నాయకుల డిమాండ్

**గద్వాల నడిగడ్డ, జూలై 17 (జనం సాక్షి) :** వెనకబద్దతనానికి నిర్లక్ష్యానికి గురి అవుతున్న నడిగడ్డ కి ప్రత్యేక అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలని గురువారము పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి కి సీనియర్ సిటిజన్ ఫోరం నాయకులు కె .మోహన్ రావు,ఎస్. పెద్ద అచ్చన్న గౌడ్ వినతి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీ పునర్విభజన అనంతరము అభివృద్ధి పరంగా నడిగడ్డ వెనుకబడ్డతనానికి నిర్లక్ష్యానికి గురవుతున్న ప్రాంతానికి ప్రత్యేక అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేసేలా కేంద్రానికి సిఫారసు చేయాలని అందులో నీతి అయోగ్ వారు రాష్ట్ర ప్రభుత్వానికి లేఖలు రాస్తూ సాధ్యసాధ్యాలను సీనియర్ సిటిజన్ ఫోరం వారు ప్రతిపాదించిన పది అంశాలు పరిశీలన చేసి పంపమని 2019 సంవత్సరంలో గత టిఆర్ఎస్ ప్రభుత్వానికి విన్నవించిన ఇప్పటివరకు సఫలీకృతం చేయనందున హైదరాబాదు కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కర్ణాటక ప్రాంతానికి ఒక ప్రత్యేక అభివృద్ధి బోర్డు 2013లో చేసిన సంగతి మల్లు రవికి వివరిస్తూ నడిగడ్డ అభివృద్ధి చెందాలంటే ప్రత్యేక బోర్డుశరణ్యమని అందులో నీళ్లు నిధులు నియామకాలు ముఖ్యమని అదేవిధంగా రాజుల కాలంలో గద్వాల రైల్వే స్టేషన్లో 120 ఎకరాల స్థలములో ఒక ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మించడానికి కేంద్ర రైల్వే దృష్టికి తీసుకొని పోవాలని అదేవిధంగా గద్వాల రైల్వే స్టేషన్ నుండి రోజు 3,500 మంది ప్రయాణికులు ప్రయాణిస్తూ దాని దినసరి ఆదాయము మూడు లక్షల రూపాయల దాకా ఉన్నదని కాచిగూడ నుండి గుంతకల్ రైల్వే స్టేషన్ వరకు ఇంత ఆదాయం కలిగిన స్టేట్ వేరొకటి లేదని అందులో గద్వాల రాజుల సంస్థాన ఆధీనంలో ఉన్న పురాతన కట్టడాలు బావులు దేవాలయాలు గ్రామము చుట్టు కోట అలంపూర్ జోగులాంబ వారి దేవస్థానము దర్శించుటకు వివిధ ప్రదేశాల నుండి ప్రజలు వచ్చుటకు ఇక్కడి రైల్వే హాల్ టు ఇక్కడి చాలా ఎక్స్ప్రెస్ ట్రైన్స్ ఆగవలసి ఉన్నదని ఈ ప్రతిపాదనను



పరిష్కారం చేస్తారని మల్లు రవికి అభ్యర్థించగా వారు సానుకూలంగా స్పందిస్తూ పై రెండు విషయాలు ఈనెల 22 నుంచి వర్గాకాల పార్లమెంటు సమావేశాలలో చర్చకు తీసుకొని వస్తానని ప్రభుత్వాన్ని ఒప్పిస్తానని డాక్టర్ ఎంపీ మల్లురవి ని ఈ విషయాలన్నిటిని కూడా వనపర్తి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలిసి వివరించడం జరిగినదనీ వారన్నారు.

# విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను కలిగి ఉండాలి

- రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా

**కొత్తపల్లి, జూలై 17 (జనం సాక్షి) :** విద్యార్థులు ఉన్నతమైనటువంటి లక్ష్యాలను కలిగి ఉండాలని రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా అన్నారు. కొత్తపల్లి మండలం నిడిజింత గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం ఉదయం సందర్శించారు. విద్యార్థులతో కలిసి అల్పాహారాన్ని తీసుకొని ప్రేయర్ అసెంబ్లీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వ్యక్తిగతమైనటువంటి లక్ష్యాన్ని నిర్దేశించుకొని జీవితంలో ఎదగాలన్నారు. ఇష్టంతో కష్టపడి ఉన్నతమైనటువంటి చదువులను కొనసాగించాలని సూచించారు. అల్పాహారముతో విద్యార్థులతో పాటు పాఠశాల హాజరు శాతం పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగా ఉపాధ్యాయులు శ్రమించాలన్నారు. కష్టపడితే సాధించలేనిది ఏమీ లేదని ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ ని ఉద్దేశిస్తూ పేర్కొన్నారు. ప్రతి వ్యక్తికి రోజుకు 24 గంటల సమయమే ఉంటుందని, అందులో ఉన్న సమయాన్ని ప్రణాళిక బద్ధంగా ఉపయోగించుకుంటే జీవితంలో ఎదగొచ్చని సూచించారు. చెట్టు కింద కూర్చొని ఆలోచిస్తే ఎదగలేరని, కష్టపడి పని చేస్తే ఎదిగే అవకాశాలున్నాయన్నారు. లక్ష్యాన్ని ఛేదించే విషయములో ద్రోణాచార్యుడు విలువిద్యలో అర్జునుడికి చెట్టు మీది పిట్ట కథను వివరించి విద్యార్థులను ప్రేరేపించారు.



జీవితంలో ఎదగాలంటే జల్సాలకు వెచ్చించే సమయాన్ని త్యాగం చేయాలని పేర్కొన్నారు. ప్రేయర్ లో విద్యార్థుల ప్రదర్శనను చూసి తన బాల్య గత స్మృతులను నెమరు వేసుకున్నారు. పాఠశాల అసెంబ్లీ, స్పోర్ట్స్ యూనిఫామ్ విషయములో సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల ప్రవర్తన, క్రమశిక్షణ పై ప్రధానోపాధ్యాయులతోపాటు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో ఎనిమిది మండలాలకు గాను ఇరవై ఎనిమిది వేల మంది విద్యార్థులకు అల్పాహారాన్ని అందించడం జరుగుతుందన్నారు. హరే రామ హరే కృష్ణ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అల్పాహారం అందించడం అభినందనీయమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎలా అమలవుతుందోనని పరిశీలించారు. వాటి పనితీరుపై డిఇఓ ను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు తరగతిలో విద్యార్థులకు బోధించే విషయాన్ని తిలకించారు. అంతకుముందు పాఠశాలకు విచ్చేసిన రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా ను, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ను, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నవీన్ నికోలస్ ను, జాయింట్ డైరెక్టర్ మదన్మోహన్ ను,కాడ అధికారి వెంకట్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. బ్యాండ్ పార్టీతో విద్యార్థులంతా కూడా వరుస క్రమంలో నిలబడి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కవిత, డీఈవో గోవిందరాజులు, ఏఎమ్ఓ విద్యాసాగర్, సెక్టోరియల్ ఆఫీసర్ శ్రీనివాస్, రాజేంద్ర కుమార్,యాదయ్య శెట్టి, ఎంపీడీవో కృష్ణారావు,ఎమ్మార్వో జయరాములు, ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, పిఎస్ ప్రధానోపాధ్యాయులు నర్సింలు, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, మాజీ సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి, గ్రామస్తులు జగ్గప్ప, శ్రీనివాసరెడ్డి, విజయ్,ఉపాధ్యాయ బృందం, పంచాయతీ కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**వనపర్తి బ్యూరో, జూలై 17 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ అంటేనే వెనకబడిన ప్రాంతాలు, గల్లీల అభివృద్ధిని కోరుకునేదని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని రెండవ వార్డులో ఎమ్మెల్యే మేఘారెడ్డి మార్నింగ్ వాక్ చేశారు. వార్డులోని ప్రజలతో కలివిడిగా తిరుగుతూ వారి యోగక్షేమాలు, వార్డులోని సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కేవలం 19 నెలల్లోనే అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, అందులో భాగంగానే పేదలకు రేషన్ కార్డులు ఇవ్వడం, రేషన్ కార్డులతో పాటు సన్నబియ్యం పంపిణీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. ఒక్క వనపర్తి నియోజకవర్గంలోనే 3500 ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు అందించడం కాంగ్రెస్ ప్రభుత్వం ఘనత అని అన్నారు.గతంలో కొన్ని బిల్డింగ్స్ కట్టి అదే అభివృద్ధి అని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశారని, ప్రజలు మాత్రం కర్రు కాల్చి వాత పెట్టి ఇంట్లో కూర్చోబెట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్, మున్సిపల్ మాజీ చైర్మన్ పుట్టపాకల మహేష్, స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ రమాదేవి, మధుసూదన్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, బొంబాయి మన్నెంకొండ, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



# పేరపల్ల గ్రామ భూ నిర్వాసితుల భారీ ర్యాలీ

- ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, జూలై 17 (జనం సాక్షి) :** మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భూనిర్వశితులకు బహిరంగ మార్కెట్ ధర కనుగుణంగా న్యాయమైన పరిహారం అందివ్వాలని భూ నిర్వాసితుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి ,జిల్లా అధ్యక్షులు మచ్చేందర్ డిమాండ్ చేశారు. గురువారం నారాయణపేట మండల పరిధిలోని పేరపల్లా గ్రామస్తులు పట్టణ కేంద్రంలోని సుభాష్ రోడ్డు నుండి పాత బస్టాండ్ మీదుగా ఆర్డీవో కార్యాలయం చేరుకోని గంటపాటు ధర్నా నిర్వహించారు. ధర్నాలో వారు మాట్లాడుతూ కొడంగల్ ఎత్తిపోతల పథకంకి వ్యతిరేకం కాదని భూ నిర్వాసితులను పూర్తిస్థాయిలో ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు బహిరంగ మార్కెట్ ధరకు అనుగుణంగా బేసిక్ ధరను నిర్ణయించి 2013 భూసేకన చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఇస్తామన్న 14 లక్షలు రూపాయలు నష్టపరిహారం ఆమోదం కాదన్నారు. వివిధ గ్రామాలలో భూనిర్వశితులను అధికారులు బెదిరిస్తున్నారని అన్నారు.బెదిరింపులు మానుకోవాలని తెలిపారు.న్యాయమైన పరిహారం అందేదాకా ఈ పోరాటం కొనసాగుతుందని తెలిపారు.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రాం మాట్లాడారు రైతులను బలవంతంగా లేదంటే ప్రలోబాలకు గురిచేసి భూసేకరణ చేయడం అన్యాయమన్నారు.భూ నిర్వాసితులకు అన్యాయం చేయవద్దు అన్నారు. గ్రామానికి చెందిన నిర్వాసితుల నాయకులు ఆంజనేయులు, దామరగిద్ద తండా మాజీ సర్పంచ్ బాబు నాయక్ మాట్లాడారు అనంతరం ఆర్డీవో కార్యాలయం అధికారి అనిల్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు ఆ తర్వాత ర్యాలీగా మున్సిపల్ పార్కు దగ్గర జరుగుతున్న రిలే దీక్షలకు మద్దతు వెళ్లి కూర్చున్నారు. కార్యక్రమంలో గ్రామ రైతులు సామరగిద్ద తాండ రైతులు



# మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మ గౌరవంతో జీవించాలి

**నర్సాపూర్, జూలై 17 (జనం సాక్షి) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కోటి మంది మహిళలను కోటేశ్వరులుగా చేసే లక్ష్యంతో ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్లను సోలార్ విద్యుత్ కేంద్రాలు ఆర్టీసీ బస్సులు వంటి పథకాలను మహిళలకు అందిస్తూ వారందరి ఆర్థిక పరిస్థితులు మెరుగుపరుస్తూ కోటీశ్వరులను చేయాలన్న దృఢ సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు గురువారం మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ వెల్దుర్తి రోడ్ లోని సాయి కృష్ణ గార్డెన్లో ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో మంత్రి వివేక్ వెంకటస్వామి , జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, ఆర్డీవో మహిపాల్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శ్రీనివాసరావు తాసిల్దారులు, మహిళా సంఘ సభ్యులతో , కలసి మంత్రివర్యులు పాల్గొన్నారు. ముందుగా 183.75 లక్షలు అంచనా వ్యయంతో మెదక్ జిల్లా మాసాయిపేట మండలంలోని పిడబ్ల్యుడి రోడ్డు నుండి హకీంపేట వరకు బిటి రోడ్డు, రూ. 169.50 లక్షలు అంచనా వేయడంతో జడ్‌పీ రోడ్డు నుండి నాగసాన్‌పల్లి గ్రామం (మసాయిపేట మండలం) వరకు బీటీ రోడ్డు. అభివృద్ధి సంక్షేమ పథకాల ప్రారంభోత్సవాలు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా మహిళా సంఘాలకు 51.77 లక్షలు ప్రమాద బీమా 22 లక్షల రుణ బీమా బ్యాంకు లీకేజీ 47 కోట్లు 06 లక్షలు వడ్డీ లేని రుణాలు ఐదు కోట్ల 36 లక్షలు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మూడు కోట్ల ఒక లక్ష 36 వేల చెక్కులను మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వలేదని మహిళల శక్తిని గుర్తించి వ్యాపారవేతలుగా చేయాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ప్రజా పాలన ప్రభుత్వంలో కొత్తగా 13 వేల 8 రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని ఇందిరమ్మ ఇల్లు కొత్త రేషన్ కార్డులు మహిళల పేరు మీదనే మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు అదేవిధంగా నర్సాపూర్ పట్టణంలో మహిళా సంఘాలకు పెట్రోల్ బంకు నిర్వహణకు స్థలాన్ని గుర్తించి కేటాయించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,తహసిల్దార్లు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# యువతకు డిజిటల్ పబ్లిక్ లైబ్రరీ ఒక వరం

- నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి

**వనపర్తి బ్యూరో, జూలై 17 (జనంసాక్షి) :** పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే యువతకు డిజిటల్ పబ్లిక్ లైబ్రరీ ఒక వరమని నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సిఎస్ఆర్ లో భాగంగా ఏర్పాటుచేసిన డిజిటల్ లైబ్రరీని ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కటింగ్ తో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే యువతకు డిజిటల్ లైబ్రరీ ఒక వరమని అన్నారు. ఈ డిజిటల్ లైబ్రరీ ద్వారా పోటీ పరీక్షలకు సంబంధించిన అన్ని విషయాలను ఆన్లైన్ క్లాసెస్ ద్వారా వినవచ్చని చెప్పారు. అంతేకాకుండా, ఉన్నత విద్యకు సంబంధించిన అన్ని విషయాలు కూడా డిజిటల్ లైబ్రరీలో మిళితమై ఉన్నాయని వాటిని గ్రంథాలయానికి వచ్చే విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా గ్రంథాలయానికి చదువుకోవడానికి వచ్చిన విద్యార్థులతో మాట్లాడుతూ గ్రంథాలయంలోని పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రంథాలయంలో తాగునీటి సమస్య గురించి విద్యార్థులు ప్రస్తావించగా ఎమ్మెల్యే మెగా రెడ్డి స్పందిస్తూ త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే మెగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే తొలి డిజిటల్ లైబ్రరీ వనపర్తి లో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, డి ఆర్ డి ఓ ఉమాదేవి, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిజిఎం భాస్కరరావు, రీజనల్ హెడ్ సత్యనారాయణ, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




# స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాలు యువతకు ఉపయోగం

- నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి

**వనపర్తి బ్యూరో, జూలై 17 (జనంసాక్షి) :** గ్రామీణ ప్రాంత ప్రజలకు, యువతకు నైపుణ్యాలు అందించేందుకు స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి అన్నారు. వనపర్తి ప్రభుత్వ మెడికల్ కాలేజ్ సమీపంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ రిస్టి ను నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి శాసన సభ్యులు మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, డీసీసీబీ ఛైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ గ్రామీణ యువతకు నైపుణ్యాలు అందించేందుకు రూరల్ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయి. ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు ఈ శిక్షణ సంస్థల పాత్ర కీలకం అని పేర్కొన్నారు. స్వయం ఉపాధి కోసం వచ్చేవారికి వేగంగా శిక్షణ కల్పించి ఉపాధి మార్గం చూపించాలని నిర్వాహకులకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో యువతకు నైపుణ్యవంతమైన శిక్షణలు అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటోంది అని తెలిపారు.ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి శిక్షణ కేంద్రాల ద్వారా యువతలో ఆత్మవిశ్వాసం పెరిగి, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు మాట్లాడుతూ గ్రామీణ స్థాయి వారికి స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించే విధంగా వివిధ రంగాల్లో ఉచిత శిక్షణ కల్పిస్తున్నట్లు చెప్పారు. వనపర్తి లోని మొట్టమొదటి గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం నెలకొలుపుతున్నట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ సహకారంతోనే ఇంత వేగంగా ప్రారంభించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, డి ఆర్ డి ఓ ఉమాదేవి, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిజిఎం భాస్కరరావు, రీజనల్ హెడ్ సత్యనారాయణ, ఎల్డి ఎం శివకుమార్, సాయి ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, శిక్షణ సంస్థ సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# భవిత కళాశాలలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు



**సదాశివపేట, జూలై 17 (జనం సాక్షి) :** ఆషాడ మాస బోనాల పండుగను పురస్కరించుకొని స్థానిక భవిత జూనియర్ కళాశాలలో గురువారం బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ బాలరాజు మాట్లాడుతూ బోనాల పండుగ అనేది తెలంగాణ సంస్కృతికి సూచిక అని అన్నారు. పండుగల వల్ల విద్యార్థులలో తెలంగాణ సంస్కృతి ఆచారాలను తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందని అందుకే ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా బోనాల పండుగ వేడుకలను నిర్వహించమన్నారు. ముందుగా విద్యార్థులు పెద్ద ఎత్తున బోనాల ఊరేగింపు కళాశాల నుండి పురవీధుల గుండా దుర్గా భవాని మందిరం వరకు నిర్వహించి, గ్రామ దేవతకు బోనాలను సమర్పించారు. పోతురాజుల విన్యాసాలు, విద్యార్థుల ఆటపాటలతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో భవిత కళాశాల డైరెక్టర్ మధుకర్ రెడ్డి, రాజు, శ్రీ సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీరంగం రవి, అధ్యాపకులు మల్లేశం వీరన్న చారి, గోపాల్, నీలోపత్తురెడ్డి ,కృష్ణ, సుజాత, సంతోషి, విజయలక్ష్మి, ఉమారాణి ,తేజస్విని, కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


# ముస్లిం మైనార్టీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి
- రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్ల కొత్వాల్
- 200 మంది మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, జూలై 17 (జనం సాక్షి) :** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు ప్రాధాన్యత కల్పిస్తూ సంక్షేమ పథకాలు అందిస్తున్నదని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం. పర్ణిక రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్ లు అన్నారు.గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జిల్లా మైనార్టీ కార్పొరేషన్ శాఖ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన 200 మంది ముస్లిం మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం.పర్ణిక రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ రెండేళ్లలో అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడం జరిగిందని రాబోయే మూడేళ్లలో మరిన్ని ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని పథకాలను అమలు చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీని ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ కొత్వాల్ మాట్లాడుతూ నిరుపేద ముస్లిం మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ఉచితంగా కుట్టుమిషన్లను అందించడం జరుగుతుందన్నారు. ముస్లిం మహిళలు ఆర్థికంగా బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కంకణబద్ధమై పనిచేస్తుందన్నారు.పట్టణంలో రూ.25 లక్షలతో బట్టల కటింగ్ మిషన్, బటన్ మిషన్ లు ఏర్పాటు కు నిధులు కేటాయిస్తామని ఆసక్తి ఉన్న ముస్లిం మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మిషన్లు రానివారికి మరిన్ని మిషిన్లు కేటాయించి వారికి అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎండి సలీం, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మహమూద్ ఖురేషి, నాయకులు యూసుఫ్ తాజ్,అమీరుద్దీన్, తఖి బాబా దర్గా పీఠాధిపతులు సయ్యద్ గయాసుద్దీన్ ఖాదిరి,గందే చంద్రకాంత్, మనోహర్ గౌడ్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, జూలై 17 (జనం సాక్షి) :** చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న జీతాలను వెంటనే మంజూరు చేయాల ని దామరగిద్ద మండల ఎంపీడీఓ కు ఉపాధి హామీ ఏపిఓ జయమ్మ ఆధ్వర్యం లో గురువారం వినతి పత్రాన్ని అందేశారు. ఈ సందర్భగా ఎపిఓ జయమ్మ మాట్లాడుతూ జీతాలు రాక ఎన్నో ఇబ్బందు లు పడుతున్నామని కుటుం బ పోషన చాలా భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.పిల్లల చదువులకు ఫీజులు కట్టలేక పోతున్నమ న్నారు .ఉన్నత అధికారులు వెంటనే స్పంధించి పెండింగ్ లో ఉన్న జీతాలను వెంటనే మంజూరు చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సర్మి రవి కుమార్ స్వామి ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# షట్టర్ లిఫ్టింగ్ దొంగల ముఠా అరెస్టు




**నిర్మల్ బ్యూరో, జులై 17 (జనంసాక్షి) :** ఈ నెల 12న లక్ష్మణ్ చందా మండలంలోని కనకపూర్ గ్రామంలో దొంగ తనానికి పాల్పడిన ముగ్గురు దొంగలను పట్టుకొని అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. గురువారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహారాష్ట్రలోని ఉమ్రి గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు రాజు సింగ్, సేవక్ సింగ్, సూర్థిప్ సింగ్ లు మద్యానికి, జల్సాలకు బానిసలుగా మారి, కూలీగా పనిచేస్తూ వచ్చిన డబ్బులు సరిపోక దొంగతనాలు చేయడం ద్వారా సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో ఈ ముగ్గురు కలిసి రూపొందించిన పథకం ప్రకారం, 12.07.2025 రాత్రి 09:00 గంటల సమయంలో, మోటార్ సైకిల్ పై ఉమ్రి నుండి భైంసా మీదుగా నిర్మల్ వస్తూ, కొండాపూర్ బ్రిడ్జి నుంచి కనకాపూర్ గ్రామానికి చేరుకున్నారు. అక్కడ పెట్రోల్ బంక్ సమీపంలోని ఇంటి ముందు నిలుపుదల చేయబడిన బైక్‌ను దొంగిలించి, అదే గ్రామంలో ఉన్న బస్‌స్టాండ్ ఏరియాలోని ఓ గోల్డ్ షాప్ కు వెళ్లి, తాళాన్ని ఇనుప రాడ్‌తో పగులగొట్టి, షట్టర్‌ను పైకి లేపి షాప్‌లో ఉన్న బంగారు, వెండి ఆభరణాలు దొంగతనం చేశారు. అదే రాత్రి ఉమ్రికి తిరిగి వెళ్తున్న సమయంలో, మార్గమధ్యలో కుంటాల మండలం, కల్లూరు గ్రామం బస్‌స్టాండ్ సమీపంలో బైక్‌ను ఆపి, అక్కడి రెండు షాపుల తాళాలను ఇనుప రాడ్‌తో పగులగొట్టి, ఒక్క షాప్‌లో రూ.1,000, మరొక షాప్‌లో రూ.1,500 నగదును దొంగతనం చేశారని తెలిపారు. నిందితులు బంగారం దుకాణంలో విక్రయించడానికి వచ్చిన సందర్భంగా గాంధీచౌక్ లో అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని తెలిపారు. ఈ కేసు చేదనలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సి ఐ గోవర్ధన్ రెడ్డి, లక్ష్మణ్ చందా ఏసై శ్రీనివాస్, ప్ర దీప్ కుమార్, మామడ ఎస్ ఐ. అశోక్, సిబ్బంది సందీప్, ప్రమోద్, జగన్ సింగ్, తిరుపతి, సుబాష్, సతీష్ రెడ్డి, సంతోష్, కిరణ్, గణేష్, వినోద్ లను నిర్మల్ జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# నర్సంపేటలో షీ టీం కార్యాలయం ప్రారంభం




**నర్సంపేట, జూలై 17 (జనం సాక్షి):** నర్సంపేట పట్టణంలో "షీ టీమ్' కార్యాలయాన్ని వరంగల్ సీపి సంప్రీత్ సింగ్ ప్రారంభించారు. 'షీ టీమ్ ఎస్ఐగా స్వాతికి బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, నర్సంపేట ఏసిపి రవీందర్ రెడ్డి, వరంగల్ క్రైమ్స్ ఏసిపి సదయ్య , సీఐ లు రఘుపతి రెడ్డి, సాయి రమణ, శ్రీనివాస్, సుజాత మేడం డివిజన్ ఎస్ఐ లు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధికి పెద్దపీట

- వ్యాపారుల్లో మహిళలు ఆర్థికంగా ఎదుగాలి
- మహిళల పేరు మీదే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు
- మహిళా సంఘాలలో నూతన సభ్యులను చేర్పించాలి
- మంత్రి సీతక్క



**ములుగు ప్రతినిధి, జులై 17(జనంసాక్షి) :** రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ రూపొందించి ఆర్థికంగా ఎదగడానికి కృషి చేస్తున్నదని, మహిళలు ఆర్థికంగా లబ్ధి పొందడానికి ప్రతి మహిళను సంఘాలలో సభ్యులుగా చేర్పించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అదనపు సిఈఓ సేర్ప్ పి కట్యాయని దేవి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలిసి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద చెక్కులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఇందిరమ్మ కళలను నెరవేర్చడానికి పలు పథకాలను అమలు చేయడం జరుగుతుందని, మహిళా జీవితాల్లో వచ్చిన మార్పును గుర్తు చేసుకుంటూ సంబరాలు చేసుకునేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళా సంఘాలకు దాదాపు 26 వేల కోట్ల రూపాయలు బ్యాంక్ లింకేజ్ రుణాలు పంపిణీ చేశామని అన్నారు. రాష్ట్రంలోని మహిళా సంఘాలకు లక్షల కోట్లు కేటాయించడంతో పాటు వడ్డీ రుణమాఫీ చేసిన ఘనత తమ దేనని, మహిళలు అన్ని రంగాలలో రాణించడానికి పలు సంక్షేమ ఫలాలను అమలు చేయడంతో పాటు పలు రంగాలలో రాణించడానికి ప్రత్యేక కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల కన్నా ప్రైవేట్ రంగంలో పలు వ్యాపారంలో మహిళలు రాణించడానికి అవకాశం ఉందని, ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ములుగు జియోజకవర్గం లో 9 మండల సమాఖ్యలు, 330 గ్రామ సమాఖ్యలు, 6 వేల 904 స్వయం సహాయక సంఘాలు, 69,736 స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొంటున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా కృషి చేయడానికి బ్యాంకు లింకేజీల ద్వారా 2024- 25 ఆర్థిక సంవత్సరంలో 249.07 కోట్ల రూపాయల రుణాలను అందించడం జరిగిందని, 2025- 26 ఆర్థిక సంవత్సరానికి గాను 618 స్వయం సహాయక సంఘాలకు 54.79 కోట్ల రుణాలను అందించడం జరిగిందని వివరించారు. మహిళల ఆర్థిక స్వలంబం కోసం ఇప్పటికే ఆర్టీసీ బస్సులను అందజేయడంతోపాటు లోన్ బీమా పథకం, ప్రమాద బీమా పథకం ఏర్పాట్లు, కొత్త సంఘాల ప్రారంభం, స్త్రీ నిధి రుణాలు అందజేయడం, మైక్రో ఎంటర్ప్రైజెస్, పాడి గేదెల పెంపకం, పెరటి కోళ్ల పెంపకం, పౌల్ట్రీ మదర్ యూనిట్, సంచార చేపల విక్రయ కేంద్రం, వ్యవసాయ అనుబంధ జీవనోపాధి కల్పన కోసం, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లో ఏర్పాటు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాట్లు తదితర కార్యక్రమాలను మహిళా సంఘాలచే నిర్వహించడం జరుగుతుందని వివరించారు. గతంలో ఎన్నడు లేని విధంగా మహిళలు అన్ని రంగాలలో ఆర్థిక అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిక్షత తో ఉందని మంత్రి తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే ఆ కుటుంబం ఎదగడానికి దోరపడుతుందని ప్రతి మహిళ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డీ లేని రుణాలను ప్రజా ప్రభుత్వంలో పునరుద్దరించామని అన్నారు. మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. అనంతరం ఇంద్ర మహిళా శక్తి సంఘ సభ్యులకు వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద చెక్కులను పంపిణీ చేసారు. మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో 4 గురికి కుట్టు మిషన్లను మంత్రి సీతక్క అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, సంబంధిత అధికారులు, మండల సమాఖ్య సభ్యులు, ఏపిఎం లు, మహిళలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కోటి మహిళలను కోటీశ్వరులను చేస్తాం

**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా**



**జనగామ ప్రతినిధి, జూలై17(జనంసాక్షి):** కోటి మహిళలను కోటీశ్వరులను చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఉందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో స్థానిక ఓం సాయి గార్డెన్స్ లో జనగామ నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాల వేడుకల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోటి మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రధాన ఉద్దేశంతో ముందుకు కొనసాగుతుందని, అందుకు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఈ ప్రజా ప్రభుత్వంలో మహిళలకు అన్ని రకాల మేలు చేస్తున్న ప్రభుత్వం ఏకైక ప్రభుత్వం ఈ ప్రజా ప్రభుత్వం అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ వసంత, ప్రభుత్వ అధికారులు, ఏపీఎం లు, మహిళా సమాఖ్య నాయకురాలు, విఓ లు, మహిళా సంఘాల నాయకురాలు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర క్రీడా పాఠశాలకు కాళేశ్వరం విద్యార్థులు



**కాళేశ్వరం (జనంసాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామానికి చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర క్రీడా పాఠశాలకు ఎంపికయ్యారు. ఈనెల 1నుండి 8వరకు హైదరాబాదులోని హకీంపేట్ క్రీడా పాఠశాల ఆవరణలో జరిగిన ఎంపిక పోటీలలో జిల్లా నుండి ముగ్గురు విద్యార్థినీలు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నాలుగవ తరగతి లో తమ స్థానాలను సుస్థిరం చేసుకున్నారు. కోల శాన్వి, గంట హరిచందన, నాగుల తులసి అనే ముగ్గురు చిన్నారులు కాళేశ్వర గ్రామం నుండి ఎంపికయ్యారు. ముగ్గురిలో ఇద్దరు చిన్నారులు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చిన్నారులకు అభినందనలు తెలిపారు . రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రాతినిధ్యం వహిస్తున్న మంథని నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతమైన కాళేశ్వరం నుండి ముగ్గురు విద్యార్థులు క్రీడా పాఠశాలకు ఎంపిక అవ్వడం పట్ల మంత్రి శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. దీనితోపాటు స్థానికంగా కూడా గ్రామస్తుల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకుంటున్నారు.

# వానమ్మ.. కరుణించు



**నెరడిగొండ, జూలై17 (జనంసాక్షి) :** రైతన్న ఆశలు వర్షంపైనే ఉన్నాయి. జూన్ లో కురిసిన వర్షాలు జూలై నెలలో వారం పది రోజులుగా ముఖం చాటేసిన వరుణుడితో రైతన్నల ఆశలు ఆవిరైపోతున్నాయి. రైతులందరు వర్షాలు లేక దిగులు చెందుతున్నారు. ఇందులో భాగంగా గురువారం రోజున వానమ్మ..కరుణించి రావమ్మా..! అంటూ నెరడిగొండ మండల కేంద్రంలో గ్రామస్తులు కప్పతల్లి ఆట ఆడుతూ పాడుతూ డప్పు చప్పట్ల మధ్య గ్రామ దేవతలకుఆంజనేయస్వామి కి నీళ్ల బిందెలతో జలాభిషేకలు చేసి ప్రత్యేక పూజలు చేశారు.

# విద్యార్థులు చదువుల్లో రాణించాలి

- నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా పనిచేయాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**చిట్యాల, జులై 17 (జనంసాక్షి) :** విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలోను రాణించి నెంబర్ వన్ స్థాయికి చేరాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని (కేజీబీవీ) జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. 10వ తరగతి గదిని పరిశీలించి విద్యార్థులతో హిందీ పాఠం చదివించి అభినందించారు. పాఠశాల నిర్వహణ, స్టోర్ రూమ్, వంటగదిని పరిశీలించారు. నాణ్యత, పరిశుభ్రత నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేసి విద్యార్థులతో భోజనం చేశారు. విద్యార్థులకు వసతి, భోజనంతో విద్యాభ్యాసానికి మంచి వాతావరణం కల్పించడంలో ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించారు. భోజన సమయంలో విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడు వారి అభిప్రాయాలను, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో మురుగునీరు వెళ్ళేందుకు అవుట్ లెట్, కాంపౌండ్ వాల్ ,సోలార్ విద్యుత్తు సౌకర్యం కల్పించాలని ప్రిన్సిపాల్ కోరగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో బాగా రాణించాలంటే ఉదయం, సాయంత్రం అదనపు తరగతులు నిర్వహించి నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా పనిచేయాలని ప్రిన్సిపల్ కు సూచించారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా ఉండాలని, తల్లిదండ్రులు నుండి దూరం వచ్చి చదువుకుంటున్నారని, విద్యార్థులను మన పిల్లలుగా భావించి వారిలో ఆత్మ స్థైరాన్ని నింపుతూ విద్యాప్రగతికి బాటలు వేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, ఎంపీడీవో జయశ్రీ, ప్రిన్సిపల్ సుమలత తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పథకంలో వేగం పెంచాలి

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



**మహబూబాబాద్ బ్యూరో, జూలై 17 (జనం సాక్షి):** గురువారం కలెక్టరేట్ లోని ఎన్ఐసి హాలులో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, జడ్పీ సీఈవో పురుషోత్తం, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్, జిల్లాలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో వేగం పెంచాలని ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇప్పటికే మంజూరు అయిన లబ్ధిదారుల యొక్క వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి నిర్మాణం దశలవారీగా బిల్లులు మంజూరు చేయుటకు సంబంధిత సిబ్బంది ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. మండలాల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ దశలను తనిఖీ చేయాలని అవసరం ఉన్నచోట తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వయం సహాయక బృందాలలో ఉన్న మహిళల ఇందిరమ్మ లబ్ధిదారులకు వడ్డీ లేని రుణాల ద్వారా ఇంటి నిర్మాణానికి సహకరించాలని సూచించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ పథకం లో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఆయన సూచించారు.







# కల్వర్టును మాయం చేసిన కేటుగాళ్లు

**నిర్మల్ పట్టణం జూలై 17 (జనం సాక్షి) :** రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆర్ అండ్ బి పరిధిలో ఉన్న కల్వర్టు ని మాయం చేశారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో నిత్యం జనాలు ఉండే ప్రాంతంలో మధ్యా హ్నం ఆర్ అండ్ బి వారు నిర్మించిన కల్వర్టు తన కాంప్లెక్స్‌కు అడ్డువస్తుందని ఏకంగా బ్రిడ్జి నే మాయం చేసిన ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి ప్రభుత్వ ఆస్తి అని కూడా లెక్కచేయకుండా తన ధనబలం రాజకీయ భలం ఉపయోగించి కల్వర్టు ని తొలగించేసారు. ఈ విషయం పై అధికారులు స్పందించలేదు.

# దోపిడీ దొంగలు అరెస్ట్

- 24 గంటల్లో కేసు చేదించిన పోలీసులు
- అభినందించిన ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్



కొత్తగూడ జూలై 17 జనంసాక్షి:మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ పోలీస్ స్టేషన్ లో గూడూరు సిఐ సూర్య ప్రకాష్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశాల మేరకు డిఎస్పి ఆధ్వర్యంలో మూడు పోలీస్ బృందాలుగా ఏర్పడి 24 గంటలలో కేసు చేదించడం జరిగిందని అన్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్ళగా మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం మర్రితండకు చెందిన వా%శీ%కుడోతు సునీల్ కొత్తగూడ ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో ద్వితీయ సంవత్సరం పూర్తి చేశారు. డిగ్రీ చదువుకోవడం కోసం కొత్తగూడ కాలేజీలో సర్టిఫికెట్లు తీసుకెళ్లడం కోసం రాగా ఉపాధ్యాయులు టైం పెట్టడంతో తిరిగి బస్సు కోసం అంగడి సెంటర్ వద్ద నీలబడగా ద్విచక్ర వాహనంపై ఇద్దరు వ్యక్తులు వచ్చి మా నాన్నతో ఫోన్ మాట్లాడాలి అని కోరగా ఫోన్ ఇవ్వగా ఫోన్ మాట్లాడకుండా ముందుకు వెళ్లడం జరిగింది. నువ్వు బండి ఎక్కు నీకు అక్కడ ఇస్తాం మని చేప్పాగా సునీల్ ద్విచక్రవాహనం ఎక్కడం తో పెగడపల్లి వైపు తీసుకెళ్లారు. అడవిలోకి తీసుకెళ్లి సునీల్ వద్ద 200 రూపాయలు బలవంతంగా తీసుకొని అతనిని విపరీతంగా కొడుతూ ఉండడంతో గొర్రెల కాపరి చూడగా వదిలేసి వెళ్లారు. కాపరి సాయంతో కొత్తగూడ చేరుకొని కాలేజీ ఉపాధ్యాయునికి సమాచారం ఇవ్వగా సునీల్ తండ్రి కి సమాచారం అందించారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు పట్టుకున్న నిందితుల వివరాలు పెగడపల్లి గ్రామానికి చెందిన మడిపల్లి వినయ్, నర్సంపేట చెంద్రయి పల్లికి చెందిన భోగి రఘు, భానుజీపేట కు చెందిన పెరమండ్ల బాలాజీ గా గుర్తించారు. ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ ఆధ్వర్యంలో మూడు బృందాలుగా ఏర్పడి గాలింపు చేస్తుండగా పొగళ్లపల్లి క్రాస్ వద్ద ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా ఉండడంతో అనుమానించి అదుపులో తీసుకొనగా విచారించగా నిందితులు వీరే అని నిర్ధారిస్తున్నారు. వారి వద్ద నుండి ఒక టు వీలర్ సెల్ఫోన్ బ్యాగు నగదు వంద రూపాయలు స్వాధీన పరుచుకున్నారు. గతంలో వినయ్ హనుమకొండ పోలీస్ స్టేషన్ లో గంజా కేసులో అరెస్టు కండిషన్ బెయిల్ పై రావడం జరిగింది. గంజాయి కి అలవాటు పడి ఇలాంటి సంఘటనకు పాల్పడుతున్నారు. ముగ్గురు పై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు సీఐ సూర్య ప్రకాష్ తెలిపారు. ఎస్సై కుశ కుమార్, పోలీస్ సిబ్బంది లు పాల్గొన్నారు.

# పిల్లల అశ్లీలచిత్రాలు చూసినా ఆన్‌లైన్‌లో వెతికినా నేరమే



**భూపాలపల్లి, జూలై 17 (జనం సాక్షి):** ఒక ప్రముఖ మీడియా సంస్థ ఆధ్వర్యంలో మంజూరు నగర్ లోని మైనారిటీ గురుకుల పాఠశాల యందు నిర్వహించిన సైబర్ నేరాలు మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా భూపాలపల్లి అడ్మిన్ ఎస్ఐ సాంబమూర్తి హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మాట్లాడుతూ చిన్న చిన్న పిల్లలకు సంబంధించిన అశ్లీల చిత్రాలను ఆన్లైన్ చూసిన, వాటికోసం వెతికినా, సోషల్ మీడియా ద్వారా ఇతరులకు పంపినా నేరమే అని, ఇలా చేసిన వారి వివరాలను జాతీయ ట్రిప్లిన్ వారు సేకరించి నేరుగా పోలీస్ స్టేషన్ కి పంపుతారని, దాని ఆధారంగా వారిపైన కేసు నమోదు చేయబడుతుందని, కావున వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా సైబర్ వేదికగా జరిగే ఆన్లైన్ గేమ్స్ నేరాలు, ఓటిపి ఆధారిత నేరాలు, ఏపీకె యాప్ నేరాలు, పార్ట్ టైం జాబ్ నేరాలపైన అవగాహన కల్పించారు. సైబర్ నేరం జరిగిన మొదటి గంటలోపు(గోల్డెన్ అవర్) 1930 కి గానీ లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లో లాగిన్ అయి పిర్యాదు నమోదు చేసి పోలీస్ స్టేషన్ యందు సంప్రదించనచో.. పోగొట్టుకున్న డబ్బులను తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. అలాగే విద్యార్థులు మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి అని, వాటికి బానిసయ్యి బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని సూచించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం 18 జూలై 2025

## మొల్కచర్ల గ్రామంలో భూ వివాదాన్ని పరిష్కరించాలి

- పురుగుల మందు డబ్బాలతో సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు బాధిత కుటుంబాల ఆందోళన



**మిర్యాలగూడ, జూలై 17 (జనం సాక్షి) :** కొన్నేళ్లుగా తాము కబ్జాలో ఉన్న ఇనాం భూమిని వేరే వ్యక్తి పేరు పై పట్టా చేశారని ఆరోపిస్తూ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎదుట దళిత కుటుంబం పెట్రోల్ మరియు మందు డబ్బాలతో నిరసన వ్యక్తం చేశారు. ఆడదేవులపల్లి మండలం మొల్కచర్ల గ్రామానికి చెందిన దైద రమణమ్మ దైద బుచ్చమ్మ, దైద మల్లీశ్వరి వారికి సర్వే నెంబర్లు 153 ఒక్కొక్కరికి ఎకరం చొప్పున వారి కుటుంబీకులకు రెండు ఎకరాలు వైయస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలనలో ప్రభుత్వం ఈనామ్ పట్టాలు జారీ చేసింది. తాము కబ్జాలో ఉన్న భూమిని వేరే వ్యక్తి పేరుపై పట్టజేశారని... అధికారుల నిలదీయడంతో మీకు అక్కడ పట్టా లేదు మీకు కలెక్టర్ ఆఫీస్ లో చెప్పుకోపోండి అంటూ పట్టించుకోవడంలేదని తమకు ఆత్మహత్య తప్ప గత్యంతరం లేదని అక్కడ నిరసన చేస్తున్న వారిని పోలీసులు రెవెన్యూ ఉద్యోగులు అతనిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబీకులు మాట్లాడుతూ మాకు కొన్నేళ్లుగా మొల్కచర్ల గ్రామపంచాయతీ పరిధిలో 153 సర్వే నెంబర్లు మేము కబ్జాలో ఉన్న ఐదు ఎకరాల భూమికి రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ఇనాం పట్టాలు ఇచ్చారు ఆనాటి నుండి అట్టి భూమిని మేము సేద్యం చేసుకుంటున్నాము. అదే గ్రామానికి రామ్ కోటి అనే బ్యాంకు ఉద్యోగి సంబంధిత అధికారులను మచ్చుక చేసుకుని ఆర్డిఓ ఆఫీస్ లో ఉన్నటువంటి డి ఆర్ బుక్ లో తమ పేర్లను తొలగించి వారి పేరు నమోదు చేసినారు. మాకు తెలియకుండా ఎమ్మార్వో ఆర్ఐ మరియు సర్వేయర్ కలిసి మా భూమిని వాళ్ల కొన్నట్టుగా రికార్డులు తయారు చేసినారు. మాకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా సర్వే నిర్వహించారు. సదరు మా దగ్గర నుంచి కొన్నట్టుగా రామకోటి కి అనుకూలంగా వ్యవహరిస్తూ మమ్మల్ని ఎమ్మార్వో ఆఫీస్‌కు పిలిపించి ఈ భూమి మొత్తం రామకోటి మరియు వారి బంధువులదే మీకు లేదు అంటూ మేము నిర్వహించిన సర్వే కాగితాలపై సంతకం చేయాలంటూ హుకుం జారీ చేశాడు. బలవంతంగా పంచనామా పై నాతో నా తమ్ముడుతో సంతకం పెట్టించినారు. అక్కడికి మా కుటుంబం వారిని పిలవగా సదరు ఎమ్మార్వో అడవిదేవులపల్లి పోలీస్ స్టేషన్లో కేసు పెట్టించి మమ్ములను బెదిరింపులకు పాల్పడ్డాడు. సదరు ఎస్సై మీరు ఎవరిపైన ఫిర్యాదు చేయాలనుకుంటే మిర్యాలగూడ సబ్ కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయమని సద్ది చెప్పడంతో అక్కడి నుంచి వచ్చినాము. ఎమ్మార్వో మరియు ఆర్ ఐ మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి మేము వాళ్లకు పట్టా చేసినాం మీకు హక్కు లేదు మీ దిక్కున చోట చెప్పుకో పో అనడంతో మాకు గత్యంతరం లేక ఈరోజు కలెక్టర్ ఆఫ్ ముందు ఆత్మహత్య తప్ప మాకు పరిష్కారం లేదంటూ సబ్ కలెక్టర్ సార్ వద్దకు రావడం జరిగింది అని తెలిపారు. అడవిదేవులపల్లి మండలం ఎమ్మార్వో ఆర్ఐ చేస్తున్నటువంటి ఆకృత్యాలని అడ్డుకట్ట వేసి సబ్ కలెక్టర్ పూర్తి విచారణ చేసి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## బడుగు, బలహీన వర్గాలకు అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- జిల్లా ఇన్చార్జి మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి



**మెదక్ జిల్లా బ్యూరో, జూలై 17 (జనం సాక్షి) :** మెదక్ కలెక్టరేట్‌లో నిర్వహించిన ఇందిర మహిళ శక్తి సంబరాలలో కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి,మెదక్ ఎంపీ రఘునందన్ రావు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు. ముందుగా ఇందిరా మహిళా శక్తి సంబరాలను మంత్రివర్యులు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వాలంబన కోసం ఇచ్చిన ఆరు గ్యారెంటీల కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు ఉచిత మహిళ బస్సు, గ్యాస్. సబ్సిడీ. తదితర సంక్షేమ కార్యక్రమాలు ఉన్నాయన్నారు. మహిళలకు మహిళ క్యాంటీన్లో ఎలక్ట్రిక్ బస్సులు పెట్రోల్ పంపులు ఇస్తున్నామన్నారు. మహిళలు పట్టుదలతో పని చేస్తారు అనుకున్నది సాధిస్తారు బ్యాంకులు అందుకే ముందుకు రావడం జరిగిందని వివరించారు.వడ్డీ లేని రుణాలు మహిళలకే వెళ్లినప్పుడు కుటుంబం బాగుపడుతుంది తదనంతరం రాష్ట్రం బాగుపడుతుంది దేశం బాగుపడుతుందని చెప్పారు. 6 గ్యారంటీలు సరిగా అమలు చేస్తున్నారా లేదా అనేది రివ్యూ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు.ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు మహిళలకు మేలు చేయాలనే గరీబి హటావో స్కీం తీసుకొచ్చిందన్నారు. ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ మాట్లాడుతూ మహిళా పురోభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని.బ్యాంక్ లింకేజ్ ద్వారా 35 కోట్లు మెదక్ నియోజకవర్గంలో వడ్డీ లేని రుణాలు నాలుగు కోట్ల ఇవ్వడం జరుగుతుంది అన్నారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ. సునీత విలియమ్స మల్లోతు పూర్ణను ఆదర్శంగా తీసుకోవాలని స్వయం సహాయక సంఘాల మహిళలు ఇంటికి పరిమితం కావద్దన్నారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ మహిళా సంఘాలు ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ ,డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, అడిషనల్ పిడి సరస్వతి,మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, మెదక్ తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, హవేలీఘనపూర్ తాసిల్దార్ సింధూ రేణుక,స్వయం సహాయక సంఘ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## విధులలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదు

- ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలి
- సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్



**కోదాడ, జూలై 17 (జనం సాక్షి) :** కోదాడ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం కోదాడలోని ప్రభుత్వ 30 పడకల దవాఖానాలను పరిశీలించారు. ఓపి రిజిస్టర్లు పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు, గైనకాలజిస్ట్ పద్మావతి లేకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు, ఆసుపత్రిని పరిశీలనకు వచ్చిన ప్రతిసారి గైనకాలజిస్ట్ విధులలో కనిపించడం లేదని ఆసుపత్రి సూపర్డెంట్ దశరథ ను నివేదిక సమర్పించాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. ఔషధాల స్టాక్ రిజిస్టర్లు పరిశీలించారు, విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆర్డిఓ సూర్యనారాయణ, తహసిల్దార్ వాజిద్ అలి, డిసిహెచ్ఎస్ యస్. వెంకటేశ్వర్లు , సిబ్బంది పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ప్రిన్సిపల్ వి. మురళి సస్పెండ్



**మేళ్లచెరువు, జూలై 17 (జనం సాక్షి) :** ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల మేళ్లచెరువు గురుకులంలో విద్యార్థులు నీళ్లు లేవని అధికారుల దృష్టికి తీసుకురాగా గురువారం ట్రైబల్ వెల్ఫేర్ సెక్రెటరీ సీతాలక్ష్మి పరిశీలనకు వచ్చారు ముందుగా పిల్లలతో గురుకులంలో జరుగుతున్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. గురుకులంలో ఉన్న సమస్యలన్నింటిని త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు గురుకుల భవనాన్ని పరిశీలించారు గురుకులం ప్రైవేట్ భవనంలో ఉన్నందున పార్టీ యజమాని అహ్మదును పిలిచి సెక్రెటరీ మాట్లాడారు అన్ని మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు విధులలో నిర్లక్ష్యం వహించినందున గురుకుల నిర్వహణ విద్యార్థుల నుండి వచ్చిన వివిధ ఆరోపణలపై గురుకుల ప్రిన్సిపల్ వి మురళిని సెక్రెటరీ సీతాలక్ష్మి సస్పెండ్ చేశారు వైస్ ప్రిన్సిపల్ డి మధుకర్ కు తాత్కాలిక ప్రిన్సిపల్‌గా బాధ్యతలు ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలనుసారం మిషన్ భగీరథ అధికారులు గురుకులం పరిశీలించి త్రాగునీటి కల్పనకు కావలసిన పైపులైన్లను అంచనా వేయగా పరిశీలించిన సెక్రెటరీ రెండు లక్షల రూపాయలు మిషన్ భగీరథ నేటి కొరకు మంజూరు చేశారు అనంతరం విద్యార్థులకు స్పోర్ట్స్ మెటీరియల్ ఆటోల సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ రీజియన్ సమన్వయకర్త బలరాం, వైస్ ప్రిన్సిపల్ మురళీధర్, విజిలెన్స్ ఆఫీసర్ నటరాజ్ , అకౌంట్ సెక్షన్ రవికుమార్, స్పోర్ట్స్ ఆఫీసర్ కాంతా రాజు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడిగా మారిన జిల్లా కలెక్టర్



**కోదాడ, జూలై 17 (జనం సాక్షి) :** సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయుడుగా మారి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకోని రావాలని కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ అన్నారు. గురువారం కోదాడలో మైనార్టీ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరము విద్యార్థులతో మాట్లాడి వారి సామర్థ్యాలను పరిశీలించి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలేజీ మౌలిక సదుపాయాలు,, విద్యా విధానం, కళాశాలలో భోజన, ప్రతిరోజు మెనూ ఏర్పాట్ల గురించి ప్రత్యేకంగా విద్యార్థులని అడిగి తెలుసుకున్నారు. విద్య పట్ల ప్రేరణ, ఆసక్తి కలిగేలా ఉద్బోధించారు. పాఠశాల హాస్టల్ నిర్వహణను పరిశీలించారు. స్టోర్ రూమ్ నందు బియ్యం, కూరగాయలను పరిశీలించి మెను ప్రకారం వండిన అన్నం,కూరలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆర్డీవో సూర్యనారాయణ,మండల విద్యాధికారి సలీం షరీఫ్, మైనారిటీ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ మాధురి, ఉపాధ్యాయురాలు ఆకుల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కోటి మంది మహిళా మణులు కోటేశ్వరులవ్వాలి

- ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి



**శామీర్‌పేట్, జూలై 17 (జనంసాక్షి) :** శామీర్‌పేట్ మండలంలోని శుభం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి హాజరయ్యారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద లబ్ధిదారులకు చెందిన 619 ఎస్ హెచ్ జి సంఘా లకు 38 కోట్ల 86 లక్షలు, 3698 గ్రామ సంఘాలకు కోటీ 79 లక్షలు, 5 మంది మహిళలకు లోన్ భీమా కింద 3 లక్షల 19 వేల చెక్కుల పంపిణీ చేశారు. అతిథులుగా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్ రాధిక, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వజ్రెష్ యాదవ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ..మహిళా సాధికారిత కోసం గతంలో ఎప్పుడు లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళలను అన్ని రంగాలలో, ఆర్థికంగా అభివృద్ధి పరిచే లక్ష్యంగా కృషి చేస్తుంది. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే దిశగా శిక్షణ, ఉపాధి, స్వావ లంబన దిశగా మహిళలు అడుగులు వేసేందుకు అవసరమైన చర్యలను తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు యాదవ్, జిల్లా గ్రంథాలయం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్టీ ఏ మెంబర్ జైపాల్ రెడ్డి, మహిళ సమైక్య జిల్లా అధ్యక్షురాలు అజయ్ లక్ష్మి, ఎమ్మార్వో యాదగిరి రెడ్డి, ఎంపీడీఓ మమత భాయి,ఏ పి ఎం సురేష్ రెడ్డి,పలు శాఖాల అధికారులు, నాయకులు, మహిళ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

## కరీంనగర్ ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై కఠిన చర్యలు

- కరీంనగర్ పోలీస్ కమీషనర్ హెచ్చరిక



**కరీంనగర్ జిల్లా బ్యూరో, జూలై 17 (జనంసాక్షి) :** కరీంనగర్ పట్టణ ప్రజలకు పోలీస్ కమీషనర్ ఒక ముఖ్యమైన విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్‌లో భాగంగా కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన 769 సీసీటీవీ కెమెరాలు 2025 జూన్ 27 నుండి పూర్తిగా అందుబాటులోకి వచ్చాయని, ఈ కెమెరాల ద్వారా ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను పర్యవేక్షిస్తామని, తదనుగుణంగా చలాన్లు జారీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు ఈ చర్యల ప్రధాన లక్ష్యం పౌరుల భద్రతను పెంచడం, రోడ్డు ప్రమాదాలను నివారించడం నగరంలో ట్రాఫిక్‌ను నియంత్రించడం అని కమిషనర్ పేర్కొన్నారు.

ట్రాఫిక్ సిగ్నల్ దాటి ముందుకు వెళ్లడం, ద్విచక్ర వాహనం నడుపుతున్నప్పుడు హెల్మెట్ ధరించకపోవడం, కారు నడుపుతున్నప్పుడు సీట్ బెల్ట్ ధరించకపోవడం, వ్యతిరేక దిశలో డ్రైవింగ్, వాహనం నడుపుతున్నప్పుడు సెల్ ఫోన్ ఉపయోగించడం, ఒకే ద్విచక్ర వాహనంపై ముగ్గురు వ్యక్తులు ప్రయాణించడం, చాలా వేగంగా లేదా ప్రమాదకరమైన వేగంతో వాహనాన్ని నడపడం పైన పేర్కొన్న ట్రాఫిక్ నిబంధనలలో దేనినైనా ఉల్లంఘించినందుకు వాహనదారులకు ట్రాఫిక్ చలాన్లు జారీ చేయబడతాయని కమిషనర్ హెచ్చరించారు. అందువల్ల కరీంనగర్ నగర పౌరులు, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, పోలీసులకు సహకరించాలని పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ట్రాఫిక్ ఏసీపీ యాదగిరిస్వామి, ఇన్‌స్పెక్టర్లు ఖరీముల్లా ఖాన్, రమేష్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా పంపిణీ వ్యవస్థలో లోటుపాట్లకు తావుండొద్దు

- అధికారులను ఆదేశించిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో, జూలై 17 (జనం సాక్షి) :** జిల్లాలోని అన్ని రేషన్ షాపులు, మీ-సేవా కేంద్రాలను క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలని, ప్రజా పంపిణి వ్యవస్థలో లోటు పాట్లకు తావు లేకుండా చూడాలని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ గురువారం వీడియో కాన్ఫరెన్సు ద్వారా వివిధ అంశాలపై తహసిల్దార్లు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో లోటుపాట్లకు తావులేకుండా ఉండేందుకుగాను క్షేత్రస్థాయిలో చౌక ధరల దుకాణాలను సందర్శించి, వాటి పనితీరును పరిశీలించాలని సూచించారు. అన్ని రేషన్ షాపులలో పక్కాగా నిబంధనలు అమలయ్యేలా, సక్రమంగా నిత్యావసర సరుకుల పంపిణి నిర్వహణ జరిగేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా మీ-సేవా కేంద్రాలలో దరఖాస్తుదారుల నుండి నిర్ణీత రుసుము మాత్రమే వసూలు చేయాల్సి ఉంటుందని, అధిక డబ్బులు వసూలు చేసే కేంద్రాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారుల నుండి ఎక్కువ డబ్బులు డిమాండ్ చేస్తున్నారంటూ ఎక్కడ కూడా ఫిర్యాదులు రాకూడదని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, హౌసింగ్ శాఖ అధికారి నివర్తి, అన్ని మండలాల తహసిల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల కనీస సామర్థ్యాలు పెంపొందించాలి

- 20 లక్షల కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం
- 7 లక్షలతో మౌలిక సదుపాయాలు
- జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్



**కోదాడ, జూలై 17 (జనం సాక్షి) :** విద్యార్థులు కనీస సామర్థ్యాలు ఆగస్టు 15 నాటికి జిల్లాలోని అన్ని పాఠశాలలో సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గురువారం కోదాడ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు పదవ తరగతి విద్యార్థుల పఠన నైపుణ్యాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల హాజరు పట్టికను తనిఖీ చేసి, గత సంవత్సరం నిర్వహించిన కార్యక్రమాలను, ఈ విద్యా సంవత్సరం నిర్వహించే అకాడమిక్ పట్టికను పరిశీలించారు. బేస్ లైన్ టెస్ట్ ఫలితాలను సమీక్షించి విద్యార్థుల్లో ఇంకా సామర్థ్యాల పెంపుదలకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. పాఠశాలలో 20 లక్షలతో నిర్మించబడుతున్న ప్రత్యేక కంప్యూటర్ ల్యాబ్ పనుల పురోగతిని, నూతనంగా నిర్మిస్తున్న గదుల నిర్మాణాన్ని పరిశీలించారు. బాలికలకు ప్రత్యేకంగా టాయిలెట్ల నిర్మాణానికి 7 లక్షల రూపాయలు మంజూరు చేస్తూ వాటి నిర్మాణానికి ఆదేశించారు. అలాగే బాలుర టాయిలెట్స్ నిర్మాణానికి, పాఠశాలలో అసంపూర్తిగా నిర్మించబడి ఉన్న తరగతి గదులను పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకోవడానికి ఇంజనీరింగ్ శాఖ వారికి పలు సూచనలు చేశారు. ప్రత్యేకంగా బడి తోటను పరిశీలించి అభివృద్ధి గురించి పలు సూచనలు చేస్తూ పాఠశాలలో పెద్ద ఎత్తున మొక్కలను నాటి సంరక్షించాలని అందుకు గాను మున్సిపల్ శాఖ సహకారాన్ని తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, తాసిల్దార్ వాజిద్ అలీ, మండల విద్యాధికారి సలీం షరీఫ్, ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులు మార్కండేయ, ఉపాధ్యాయులు జానకి రాములు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్లు దేవుళ్లతో సమానం

- రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం



**నిజామాబాద్ జిల్లా బ్యూరో, జూలై 17 (జనం సాక్షి) :** పేద ప్రజల దృష్టిలో కానీ నా దృష్టిలో కానీ ఈ ఆసుపత్రి ఒక దేవాలయమని, అందులో పని చేస్తున్న డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది దేవుళ్ళని, అత్యవసర పరిస్థితిలో ప్రాణాలు కాపాడేది ఎమ్మెల్యేలు, మంత్రులు కాదని, అస్పత్రిలో పనిచేసే డాక్టర్లు, సిబ్బంది మాత్రమే ప్రాణాలను కాపాడతారని, అలాంటి డాక్టర్లను గౌరవించుకుందామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణ కేంద్రంలోని ఏరియా ఆసుపత్రి, మాత శిశు సంక్షేమ ఆసుపత్రి నిర్వహణ, పనితీరుపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు, ఆసుపత్రి అడ్వైసరి కమిటీ అధ్యక్షులు పోచారం శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పోచారం మాట్లాడుతూ బాన్సువాడ పట్టణంలో 1997 లో 100 పడకల ఆసుపత్రిని నిర్మించుకున్నామని, ఆస్పత్రి నిర్మించుకున్న తర్వాత ప్రత్యేక శ్రమతో ఆస్పత్రికి మంచి పేరు వచ్చిందన్నారు. ఈ ఆస్పత్రి చాలా పెద్దదని, అన్ని ఎసీహెచ్, ఏరియా ఆసుపత్రి దయాలసిస్తో కలిపితే 230 పడకల ఆసుపత్రి ఇంత పెద్ద ఆసుపత్రికి ఒక ఔట్ పోస్టు పెట్టించమని కమిటీ సభ్యులు అడిగారని, దానికి జిల్లా ఎస్పీతో మాట్లాడగా సానుకూలంగా స్పందించారని అన్నారు. ఈ ఆస్పత్రిలో దయాలసిస్ కూడా అందుబాటులో ఉందని, వారంలో మూడుసార్లు రోగులు దయాలసిస్ చేయించుకుంటున్నారని తెలిపారు. గత ఆరు నెలలలో ఆసుపత్రిలో 348 ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్లు జరిగాయని, ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ మన ఆసుపత్రిలో అందుబాటులో ఉందన్నారు. ప్రైవేట్ అంబులెన్సుల సమస్య పోలీసు వారితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ కాసుల బాలరాజ్, బాన్సువాడ సబ్ కలెక్టర్ శ్రీమతి కిరణ్మయి, ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీమతి డా. విజయ లక్ష్మి, అడ్వైజరి కమిటీ సభ్యులు, పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.




# మళ్లీ నష్టాల్లోకి..

## నిఫ్టీ 25,150 దిగువకు నిఫ్టీ

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మళ్లీ నష్టాల బాట పట్టాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. చివరికి నష్టాల్లో ముగిశాయి. భారత్–అమెరికా మధ్య ట్రేడ్ డీల్‌పై ఇంకా స్పష్టత రాకపోవడం, నిరాశజనక త్రైమాసిక ఫలితాలు ఇందుకు కారణంగా నిలిచాయి. ముఖ్యంగా ఇన్ఫోసిస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్ షేర్లలో అమ్మకాలు సూచీలపై ప్రభావం చూపాయి. సెన్సెక్స్ ఉదయం 82,753.53 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,634.48) లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 82,219.27 వద్ద



కనిష్ఠాన్ని తాకింది. చివరికి 375.24 పాయింట్ల నష్టంతో 82,259.24 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 100.60 పాయింట్ల నష్టంతో 25,111 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.07గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఎటర్నల్, ఎల్‌అండ్‌టీ షేర్లు ప్రధానంగా నష్టాలు చవిచూశాయి. టాటా స్టీల్, ట్రెంట్, టైటాన్, టాటా మోటార్స్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 68.62 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3,332.10 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## పోస్టాఫీసుల్లో కొత్త రూల్స్.. ఆ అకౌంట్లన్నీ ఫ్రీజ్

**జనంసాక్షి:** చిన్న మొత్తాల పొదుపు పథకాల (ఎస్‌సీఎస్) ఖాతాలకు తపాలా శాఖ కొత్త నిబంధనలను జారీ చేసింది. వీటికి అనుగుణంగా లేని ఖాతాలను మూసివేసే అవకాశం ఉంది. ముఖ్యంగా మెచ్యూరిటీ పీరియడ్ ముగిసిన తర్వాత మూడేళ్లు దాటినా కూడా క్లోజ్ చేయని ఖాతాలను అధికారులు ఇప్పుడు స్తంభింపజేయనున్నారు. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ (ఎస్‌సీఎస్ఎస్), నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ (ఎన్ఎస్‌సీ), కిసాన్ వికాస్ పత్ర (కేవీపీ), పోస్ట్ ఆఫీస్ మంత్లీ ఇన్కమ్ స్కీమ్ (ఎంఐఎస్), పోస్ట్ ఆఫీస్ టైమ్ డిపాజిట్ (టీడీ), పోస్ట్ ఆఫీస్ రికరింగ్ డిపాజిట్ (ఆర్‌డీ) వంటి చిన్న పొదుపు పథకాల ఖాతాలకు ఈ కొత్త నిబంధనలు వర్తిస్తాయి. మూడేళ్ల మెచ్యూరిటీ తర్వాత కూడా క్లోజ్ చేయని స్మాల్ సేవింగ్స్ స్కీమ్ ఖాతాలను స్తంభింపజేస్తూ తపాలా శాఖ జులై 15న ఉత్తర్వులు జారీ చేసింది. ఇన్వెస్టర్ల సొమ్మును కాపాడటమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకుంది. కొత్త నిబంధనల ప్రకారం, ఇన్ యాక్టివ్, మెచ్యూరిటీ తీరిపోయిన పొదుపు పథకాల అకౌంట్లను ఖాతాదారులు అధికారికంగా పొడిగించుకోకపోతే పోస్టాఫీస్ ఇప్పుడు సంవత్సరానికి రెండుసార్లు గుర్తించి స్తంభింపజేస్తుంది. డిపాజిటర్లు కష్టపడి సంపాదించి పొదుపు చేసుకున్న డబ్బుకు భద్రతను మరింత పెంచడానికి ఈ ఫ్రీజింగ్ యాక్టివిటీని సంవత్సరానికి రెండుసార్లు నిరంతర చక్రంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు పోస్టల్ డిపార్ట్మెంట్ తెలిపింది. ఏటా జనవరి 1, అలాగే జూలై 1న రెండు సార్లు ఈ ప్రక్రియ జరగనుంది. ఈ తేదీల నుంచి 15 రోజుల్లో ఇలాంటి ఖతాలను గుర్తించడం, స్తంభింపజేయడం పూర్తవుతుంది. ఏటా జూన్ 30, డిసెంబర్ 31 నాటికి మూడేళ్ల మెచ్యూరిటీ పూర్తి చేసుకున్న ఖాతాలను గుర్తించి స్తంభింపజేస్తామని తపాలా శాఖ తెలిపింది. మెచ్యూరిటీ తీరిన తమ పొదుపు పథకాల ఖాతాలు స్తంభింపజేయకుండా ఉండటానికి, ఖాతాదారులు డిపాజిట్ పథకాన్ని అధికారికంగా పొడిగించడానికి అభ్యర్థనలను సమర్పించాల్సి ఉంటుంది. ఒక వేళ పొడిగింపు వద్దనుకుంటే ఖాతా మూసివేతకు దరఖాస్తు చేయాలి. కాగా 2025–26 ఆర్థిక సంవత్సరం జులై–సెప్టెంబర్ త్రైమాసికానికి అన్ని చిన్న పొదుపు పథకాల వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించిన కొద్ది రోజులకే ఈ నిబంధనలు వచ్చాయి.






## హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ బోనస్ బొనాంజా!

**జనంసాక్షి:** హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వాటాదారులకు బోనస్ షేర్ల జారీ సహా.. ప్రత్యేక మధ్యంతర డివిడెండ్ చెల్లింపునకు ప్రతిపాదించింది. ఈ నెల 19న(శనివారం) నిర్వహించనున్న సమావేశంలో బోర్డు ఈ అంశాన్ని పరిశీలించనున్నట్లు బ్యాంక్ స్టాక్ ఎక్స్ఛేంజీలకు వెల్లడించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) తొలి త్రైమాసిక (ఏప్రిల్–జూన్) ఫలితాలను సైతం శనివారం సమావేశంలో బ్యాంక్ ప్రకటించనుంది. కాగా.. గతేడాది(2024–25)కి ప్రచురించిన వార్షిక నివేదికలో పరిశ్రమకు అనుగుణంగా ఈ ఏడాది రుణాల్లో వృద్ధి నమోదుకానున్నట్లు బ్యాంక్ ఎండీ, సీఈవో శశిధర్ జగదీశన్ పేర్కొన్నారు. ప్రభుత్వరంగ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ (ఐవోబీ) మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ ఆధారిత రుణ రేటును (ఎంసీఎల్ఆర్) 10 బేసిస్ పాయింట్ల (0.10 శాతం) మేర తగ్గించినట్టు ప్రకటించింది. అన్ని రకాల కాలవ్యవధి కలిగిన ఎంసీఎల్ఆర్ రుణాలకు ఇది వర్తిస్తుందని తెలిపింది. జూలై 15 నుంచే ఇది అమల్లోకి వచ్చినట్టు పేర్కొంది. సవరణ అనంతరం ఓవర్‌నైట్ కాల వ్యవధి ఎంసీఎల్ఆర్ 8.15 శాతం, ఒక నెల ఎంసీఎల్ఆర్ 8.40%, మూడు నెలల ఎంసీఎల్ఆర్ 8.55 శాతం, ఆరు నెలల ఎంసీఎల్ఆర్ 8.80 శాతం, ఏడాది ఎంసీఎల్ఆర్ 9 శాతానికి దిగొచ్చాయి. ఆటో, వ్యక్తిగత తదితర కన్స్యూమర్ రుణాలకు ఎంసీఎల్ఆర్‌ను బ్యాంకులు అమలు చేస్తుంటాయి.


## భారత్‌లో ఒకటొస్తే.. యూఎస్‌లో రెండొస్తాయ్..

టెస్లా కొత్త మోడల్ వై ఈవీని ఇటీవలే భారత్‌లో ప్రవేశపెట్టింది. దీని ధరను రూ.61 లక్షలుగా నిర్ణయించింది. టెస్లా వ్యాపారం సాగిస్తున్న ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో ధరలు అధికంగా ఉన్నాయనే వాదనలున్నాయి. అయితే అందుకు నిబంధనల ప్రకారం ప్రభుత్వం విధిస్తున్న ట్యాక్స్‌లు, కంపెనీ మార్జిన్లు, ఉత్పత్తి వ్యయం అంతా తోడైందని నిపుణులు చెబుతున్నారు. ఆటోమొబైల్ విశ్లేషకులు సంజయ్ లింక్డ్ఇన్ పోస్ట్‌లో తెలిపిన వివరాల ప్రకారం..'టెస్లా మీ నిజమైన కొనుగోలు కారు కాదు. ఇది ఒక టాక్స్ స్లిప్. ఇదే మోడల్ వై అమెరికాలో దాదాపు రూ.32 లక్షలకు అమ్ముడవుతుండగా, భారతీయ కొనుగోలుదారులు దాదాపు రెట్టింపు వెచ్చిస్తున్నారు. అందులో 28% జీఎస్టీ, లార్జ్ వాహనాలకు 22% పరిహార సెస్, 10% రహదారి పన్ను, బీమాపై 18% జీఎస్టీ, దిగుమతి సుంకాలు, షిప్పింగ్, రిజిస్ట్రేషన్ ఫీజులున్నాయి' అన్నారు. ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోని మేకర్ మ్యాక్సిటీ మాల్‌లో టెస్లా తన మొదటి షోరూమ్‌ను మంగళవారం ప్రారంభించింది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఈ షోరూమ్ ప్రారంభోత్సవానికి హాజరయ్యారు. భారత్ ఇప్పటికే ప్రకటించిన ఈవీ పాలసీ ప్రకారం దిగుమతి సుంకాల తగ్గింపు, ప్రపంచ ఎలక్ట్రిక్ వాహన తయారీదారులకు ప్రోత్సాహకాలు అందించడం వంటివి టెస్లాకు భవిష్యత్తులో మరింత మద్దతు ఇవ్వొచ్చని నిపుణులు చెబుతున్నారు. ఫిబ్రవరిలో ప్రధాని మోదీ అమెరికా పర్యటన సందర్భంగా వ్యక్తిగతంగా సమావేశం అ?య్యారు. అనంతరం మోదీ, ఎలాన్ మస్క్ ఏప్రిల్‌లో ఫోన్ కాల్‌లో టెక్నాలజీ, ఇన్నోవేషన్‌లో సాధ్యాసాధ్యాలపై చర్చించారు.



## జియో బ్లాక్ రాక్ నుంచి ఐదు కొత్త ఫండ్స్

**జనంసాక్షి:** జియో బ్లార్‌రాక్ అస్సెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ కొత్తగా ఐదు మ్యూచువల్ ఫండ్స్ పథకాల ఎన్ఎఫ్‌వోలను చేపట్టేందుకు సెబీ అనుమతి మంజూరు చేసింది. జియో బ్లాక్‌రాక్ నిఫ్టీ 50 ఇండెక్స్ ఫండ్, జియో బ్లాక్‌రాక్ నిఫ్టీ 8–13 జీ–సెక్ ఇండెక్స్ ఫండ్, జియో బ్లాక్‌రాక్ నిఫ్టీ స్మాల్‌క్యాప్ 250 ఇండెక్స్ ఫండ్, జియో బ్లాక్‌రాక్ నిఫ్టీనెక్ట్స్ 50 ఇండెక్స్ ఫండ్, జియో బ్లాక్‌రాక్ నిఫ్టీ మిడ్‌క్యాప్ 150 ఇండెక్స్ ఫండ్‌కు అనుమతి లభించింది. వీటిల్లో నాలుగు ఈక్విటీ ఆధారిత ఇండెక్స్ పథకాలు కాగా, ఒక్కటి డెట్ ఆధారిత ఇండెక్స్ ఫండ్. జియో బ్లాక్‌రాక్ అస్సెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ మొదటిసారి 3 డెట్ ఫండ్స్ ఎన్ఎఫ్‌వోల (లిక్విడ్ ఫండ్, ఓవర్‌నైట్ ఫండ్, మనీ మార్కెట్ ఫండ్) రూపంలో రూ.17,800 కోట్లను సమీకరించినట్టు ఈ నెల 7న ప్రకటించడం తెలిసిందే.




# అమెరికాపై తగ్గుతున్న మక్కువ

## చైనాను సానుకూలంగా చూస్తున్న ప్రపంచం

వాషింగ్టన్: ప్రపంచవ్యాప్తంగా ప్రజాభిప్రాయంలో మార్పు వస్తోంది. అందరి హాట్ ఫేవరెట్‌గా ఉన్న అమెరికా ఇమేజ్ తగ్గిపోతోంది. అంతేకాదు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పట్ల సానుకూలత గణనీయంగా తగ్గిపోతోంది. చైనా, ఆ దేశ అధ్యక్షుడు జిన్‌పింగ్ పట్ల ఆదారణ పెరుగుతోంది. ప్యూ రీసెర్చ్ సెంటర్ నిర్వహించిన కొత్త సర్వే ఈ విషయాలు వెల్లడించింది. గతంలో నిర్వహించిన సర్వేల్లో అమెరికా అగ్రస్థానంలో ఉండగా.. చైనా పట్ల వ్యతిరేకత ఉండేది. కానీ.. తీరు మారుతోంది. ఇటీవలి సంవత్సరాలతో పోలిస్తే.. ఇప్పుడు రెండు అగ్రరాజ్యాలు సమానంగా అభిమానాన్ని సంపాదించుకుంటున్నాయి. జనవరి 8 నుంచి ఏప్రిల్ 26 వరకు యూఎస్ సహా 25 దేశాలలో 30,000 మందికి పైగా వ్యక్తులను ప్యూ సర్వే చేసింది. 24 దేశాల్లో నిర్వహించిన తాజా సర్వేలో, ఎనిమిది దేశాలలో అమెరికాను గొప్పగా అభివర్ణించారు. ఏడు దేశాలలో చైనాను పొగిడారు. మిగిలిన



దేశాల్లో రెండింటికీ సమాన గౌరవం లభించింది. ముఖ్యంగా, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీతో సహా 10 అధిక ఆదాయ దేశాల్లో 35% మంది మాత్రమే అమెరికా పట్ల సానుకూల అభిప్రాయాన్ని కలిగి ఉన్నారు. గత సంవత్సరం 51% ఉండగా.. ఇప్పుడది 35 శాతానికి పడిపోయింది. ఈ ధనిక దేశాల్లో 32% మంది చైనా పట్ల సానుకూల అభిప్రాయాన్ని కలిగి ఉన్నారు. ఇది గత సంవత్సరం 23% మాత్రమే ఉంది. అంటే తొమ్మిది శాతం పెరిగింది. ఇక అధ్యక్షుడు జిన్‌పింగ్‌పై తమకు నమ్మకం ఉందని 22% మంది చెప్పారు. ఇది గత సంవత్సరం 17%గానే ఉంది. అంటే ఈ ఏడాదికి 5శాతం పెరిగింది. ఈ మార్పునకు కారణమేంటనేదీ ప్యూ రీసెర్చ్ సెంటర్ తేల్చలేకపోయింది. అయితే.. అభివృద్ధి చెందుతున్న భౌగోళిక రాజకీయ మార్పులు, నాయకత్వం అవగాహన ఈ ఫలితాలకు కారణమై ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అధ్యక్షుడు ట్రంప్ పరిపాలన విదేశాంగ విధాన నిర్ణయాలపై విమర్శలు పెరుగుతున్న తరుణంలో ఈ ఫలితాలు వెలువడ్డాయి. విదేశీ సహాయాన్ని తగ్గించడం, సాంప్రదాయ మిత్రదేశాలపై సుంకాలను విధించడం, అంతర్జాతీయ విద్యార్థులను ప్రభావితం చేసే వలస విధానాలను కఠినతరం చేయడం వంటి వరుస విధాన చర్యలు అమెరికా పట్ల విశ్వసనీయతను పోగొడుతున్నాయని డెమొక్రాట్ సెనేటర్ల బృందం ఆరోపించింది. ఇక.. ఇజ్రాయెల్ ప్రజలు మాత్రం.. పాలస్తీనా, ఇరాన్‌లపై తమ యుద్ధానికి మద్దతు ఇచ్చిన అమెరికా పట్లనే ఎక్కువ సానుకూలంగా ఉన్నారు. 83% మంది ఇజ్రాయేలీలు అమెరికాను ఇష్టపడుతుండగా.. 33% మంది చైనా పట్ల తమ సానుకూలతను తెలిపారు. వారిలో 69% మంది ట్రంప్‌పై తమకు నమ్మకం ఉందని చెబుతుండగా, 9% మంది మాత్రమే జిన్‌పింగ్ పట్ల విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.




## ఎరువుల కోసం రైతన్న పడిగాపులు

వ్యవసాయం దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకంగా నిలుస్తోంది. దేశంలో అధిక జనాభా జీవనోపాధి వ్యవసాయంపైనే ఆధారపడి ఉంది. మారుతున్న వాతావరణ పరిస్థితులు, క్రిమిసంహారకాల వాడకం పెరుగుతుండడం వల్ల సాగుభూమి క్రమంగా సారం కోల్పోతుందని చాలా నివేదికలు చెబుతున్నాయి. పంటల దిగుబడి పెంచాలంటే సహజ ఎరువులు వాడాలని అధికారాలు ఎంత ఊదరగొడుతున్నా అందుకు సరిపడా బడ్జెట్ కేటాయించకపోవడంతో ఆ లక్ష్యం నీరుగారుతోంది. రైతులు ఏ పంట వేసినా దాదాపు యూరియా వాడకం తప్పనిసరైంది. కానీ సాగుకు సరిపడా యూరియా తయారీలో యాంత్రాంగాలు జాప్యం చేస్తున్నాయనే వాదనలున్నాయి. అందుకు కొన్ని కారణాలను కింద తెలియజేశాం. యూరియా పంట దిగుబడి పెంచడంలో, ఆహార భద్రతను నిర్ధారించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. అంతటి ప్రాముఖ్యత ఉన్నప్పటికీ ప్రభుత్వాలు తరచు దీని తయారీ ప్లాంట్లను స్థాపించడంలో లేదా ఇప్పటికే ఉన్న వాటిలో ఉత్పాదకతను విస్తరించడంలో గణనీయమైన జాప్యాన్ని ఎదుర్కొంటున్నాయి. దాంతో రైతులకు పంట సమయానికి ఎరువుల దుకాణాల ముందు పడిగాపులు తప్పడంలేదు. ఈ ఏడాది ఎంత మొత్తంలో ఎరువులు అవసరం అవుతాయో ముందే నిర్ధారించుకున్న ప్రణాళిక ప్రకారం ప్రభుత్వం ఎరువులు తయారు చేయాల్సి ఉంటుంది. లేదా దిగుమతి చేసుకోవాలి. ఇప్పటికే ప్రభుత్వ గోదాముల్లో ఎరువులు నిల్వ ఉంచి అవసరాలకు తగ్గట్టుగా వెంటనే సరఫరా చేసే వ్యవస్థగా ఏర్పాటు చేయాలి. కానీ ప్రస్తుత పరిస్థితులు అందుకు పూర్తి భిన్నంగా ఉన్నాయి. ఎరువుల తయారీలో, వాటి సరఫరాలో జాప్యానికి చాలానే కారణాలున్నాయి. యూరియా తయారీ అనేది మూలధన ఆధారిత ప్రక్రియ. కొత్తగా ఎరువుల కర్మాగారాన్ని నిర్మించడానికి వేలాది కోట్ల రూపాయలు ఖర్చవుతాయి. దాన్ని పూర్తిస్థాయిలో అందుబాటులో తీసుకురావడానికి చాలా ఏళ్లు పట్టవచ్చు. భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ప్రభుత్వాలు ఇప్పటికే పరిమిత ఆర్థిక వసతులతో పోరాడుతున్నాయి. ఫలితంగా ఇటువంటి దీర్ఘకాలిక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు నిధులు కేటాయించడం కష్టమవుతుంది. అడపాదడపా బడ్జెట్‌లో వ్యవసాయానికి కేటాయించిన మొత్తం నుంచి ఇలాంటి ప్రాజెక్టులకు నిధులు వెచ్చించడంలేదు.

నిర్మాణ వ్యయంతోపాటు యూరియా తయారీకి భారీగా సబ్సిడీ ఇస్తున్నారు. భారత్ వంటి దేశాల్లో రైతులు యూరియాను దాని వాస్తవ ఉత్పత్తి వ్యయంలో కొంత ధరలకే కొనుగోలు చేస్తున్నారు. ఈ వ్యత్యాసాన్ని ప్రభుత్వం రాయితీలతో పూడుస్తోంది. దేశీయంగా ఉత్పాదకతను పెంచితే అందుకు అనుగుణంగా ప్రైవేట్ కంపెనీలకు అధిక సబ్సిడీ బిల్లులు చెల్లించాల్సి ఉంటుంది. ఇది ప్రభుత్వాలకు భారం. కొన్నిసార్లు నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ బ్యూరోక్రటిక్ నిబంధనల కారణంగా యూరియా ప్రాజెక్టుల అమలుకు చాలా ఆలస్యం అవుతుంది. భూసేకరణ, పర్యావరణ అనుమతులు పొందడం, వివిధ ప్రభుత్వ శాఖల నుంచి అనుమతులు రావడం, కఠిన నిబంధనలు పాటించడం వంటి చర్యలతో ఏళ్లకుఏళ్లు ఈ ప్రక్రియ వాయిదా పడుతోంది. అంతేగాక రసాయనాలు, ఎరువులు, పర్యావరణం, పెట్రోలియం ఫైనాన్స్ వంటి వివిధ మంత్రిత్వ శాఖల మధ్య సమన్వయం లోపిస్తుంది. ఏదైనా విభాగంలో ఆలస్యం జరిగితే మొత్తం ప్రాజెక్టు పురోగతి ఆగిపోతుంది.

## స్వల్పంగా పెరిగిన బంగారం ధర

**జనంసాక్షి:** ఇటీవల కాలంలో స్థిర ఆదాయం సమకూర్చే కమోడిటీ మార్కెట్లపైపు పెట్టుబడిదారులు మొగ్గు చూపుతున్నారు. అందులో భాగంగా బంగారం ధరల్లో మార్పులు వస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. గత కొన్ని రోజులుగా భారీగా పెరిగిన బంగారం ధరలు ఊగిసలాడు తున్నాయి. నిన్న తగ్గిన పసిడి ధరలు బుధవారంతో పోలిస్తే గురువారం మళ్లీ స్వల్పంగా పెరిగాయి.



## ఇజ్రాయెల్ దెబ్బకు వెనక్కి తగ్గిన సిరియా.. 'డ్రూజ్'తో కాల్పుల విరమణ

దమాస్కస్: సిరియా దక్షిణ ప్రాంతంలో గత కొంతకాలంగా జాతి ఘర్షణలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఇంతలో ఇజ్రాయెల్.. ఇరాన్ రాజధాని దమాస్కస్‌లోని సిరియన్ ఆర్మీ ప్రధాన కార్యాలయంపై వైమానిక దాడి చేసింది. డ్రూజ్ కమ్యూనిటీ, సిరియన్ అధికారుల మధ్య తాజాగా కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన తరుణంలో ఈ దాడి జరిగింది. దీంతో ఇజ్రాయెల్– సిరియా మధ్య ఘర్షణలు మరింతగా పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. సిరియాలో నివసిస్తున్న మైనారిటీ డ్రూజ్ కమ్యూనిటీని రక్షించేందుకే దాడులకు దిగినట్లు ఇజ్రాయెల్ పేర్కొంది. ప్రభుత్వ దళాలు– సున్నీ బెడౌయిన్ తెగల మధ్య చోటుచేసుకున్న హింసాత్మక ఘర్షణల్లో డ్రూజ్ కమ్యూనిటీ విలవిలలాడుతోంది. సీఎన్ఎన్ నివేదిక ప్రకారం ఇజ్రాయెల్ దాడుల్లో ముగ్గురు మరణించారు. 34 మంది గాయపడ్డారని సిరియన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ దాడికి ముందు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కాట్జ్.. సిరియా అధ్యక్షుడు అహ్మద్ అల్–షారాతో.. డ్రూజ్ కమ్యూనిటీని విడిచిపెట్టాలని, లేదంటే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవలసి ఉంటుందని హెచ్చరించారు. సిరియాలోని స్వీడా ప్రావిన్స్‌లోని డ్రూజ్ కమ్యూనిటీ, సున్నీ బెడౌయిన్ తెగల మధ్య గత కొంతకాలంగా జరిగిన ఘర్షణల్లో ఇప్పటివరకు 248 మందికి పైగా జనం మరణించారు. వారిలో 92 మంది డ్రూజ్ కమ్యూనిటీకి చెందినవారు కావడం గమనార్హం. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఇప్పటికే దక్షిణ సిరియా నుండి సైన్యాన్ని పూర్తిగా ఉపసంహరించుకోవాలని హెచ్చరించారు. తరువాత ఇజ్రాయెల్ సైన్యం దమాస్కస్‌లోని గోలన్ హైట్స్ సరిహద్దులో అదనపు సైనిక మోహరింపును ప్రారంభించింది. ఈ పరిణామాల నేపథ్యంలో సిరియన్ ప్రభుత్వ అధికారులు వెనక్కి తగ్గి, డ్రూజ్ కమ్యూనిటీతో కాల్పుల విరమణ ప్రకటించారు.

## యూపీలో తుపాకీ రాజ్యం..

తమకు నచ్చని ఒకవర్గానికి చెందినవారినే లక్ష్యంగా చేసుకున్నట్టు తెలుస్తోంది. ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రిగా యోగి ఆదిత్యనాథ్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఎన్‌కౌంటర్ విధానాలు కొనసాగిస్తున్నారు. 2017 నుంచి ఇప్పటివరకు 15వేల ఎన్ కౌంటర్ ఘటనలు నమోదైనట్లు తాజాగా యూపీ పోలీసులు వెల్లడించడం పరిస్థితి తీవ్రతకు అద్దంపడుతోంది. ఈ క్రమంలో దాదాపు 30 వేలమందికి పైగా నిందితులను అరెస్టు చేశారు. పోలీసులపై దాడియత్నం చేశారనే పేరిట జరిపిన ఎన్‌కౌంటర్లలో 9వేల మంది కాళ్లకు తుపాకీ గాయాలయ్యాయి. పరారీలో ఉన్నవారు, తరచూ నేరాలకు పాల్పడుతున్నారనే వారిని పట్టుకునేందుకు జరిపిన ఆపరేషన్లలో 238 మంది చనిపోయారు. అయితే సీఎం యోగి ఆదిత్యనాథ్ ఆదేశాల మేరకే నేరస్తులను పట్టుకునేందుకు ఉక్కుపాదం మోపుతున్నట్టు డీజీపీ రాజీవ్ కృష్ణ వెల్లడించారు. గడిచిన ఎనిమిదేళ్లలో 14,973 ఆపరేషన్లు చేపట్టి 30,694 మంది నేరస్థులను అరెస్టు చేశామని, ఇందులో పోలీసులపై దాడులకు పాల్పడిన 9467 మంది కాళ్లకు తూటా గాయాలయ్యాయని తెలిపారు. ఈ ఎన్కౌంటర్లలో మొత్తంగా 238 మంది చనిపోయారని డీజీపీ రాజీవ్ కృష్ణ తెలిపారు. రాష్ట్రంలో ఎన్‌కౌంటర్ల సంస్కృతి, బుల్ డోజర్ల సంస్కృతి పెరిగిపోయిందని, సుప్రీంకోర్టు ఇటీవలే తీవ్ర విమర్శలు చేయగా తాజాగా ఈ వివరాలు వెల్లడించడం, తప్పు తమది కాదని పరోక్షంగా చెప్పడం గమనార్హం.

**స్పందించిన సుప్రీం కోర్టు..!**

మేరఠ్ జోన్లో అత్యధికంగా ఎన్‌కౌంటర్లు చోటుచేసుకోగా.. 7969 మంది నేరస్థులను అరెస్టు చేశామని డీజీపి తెలిపారు. అందులో ఆగ్రా జోన్లో 5529 మంది, బరేలీ జోన్లో 4383, వారణాసిలో 2029 మంది నేరస్థులను అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు. గౌతమబుద్ధ నగర్ కమిషనరేట్ పరిధిలో అత్యధికంగా 1983 మంది నేరస్థులను అరెస్టు చేయగా 1180 మందికి గాయాలయ్యాయి. ఘాజియాబాద్‌లో 1133 మందిని అరెస్టు చేశామని డీజీపీ తెలిపారు. అయితే తరచూ ఎన్‌కౌంటర్లపై సుప్రీం కోర్టు, ఎన్‌హెచ్‌ఆర్‌సీ అభ్యంతరాలు వ్యక్తం చేయడం గమనార్హం. 'నేరస్థులను చంపుకుంటూపోవడం అంటే, శాంతి భద్రతలను కాపాడినట్టా? పోలీసులకు ఇక, రూల్స్ ఎందుకు? లాఠీలు ఎందుకు? విచారణలు ఎందుకు? తుపాకీలు ఇచ్చేస్తే సరిపోతుంది. జైళ్లు కూడా అవసరం లేదు" అని గతేడాది సుప్రీం కోర్టు పేర్కొంది. బుల్ డోజర్ల సంస్కృతిపైనా నిలదీసింది. ఈ నేపథ్యంలోనే ఇళ్లు నేలమట్టమైనవారు కోర్టును ఆశ్రయించగా.. సర్కారు సొంత ఖర్చులతో ఇళ్లు కట్టివ్వాలని న్యాయస్థానం ఆదేశించింది. ఇటీవలే దీనికి సంబంధించిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై స్పందించిన సుప్రీంకోర్టు.. యూపీలో గత 8 సంవత్సరాల్లో ఎన్ని ఎన్‌కౌంటర్లు జరిగాయో వివరించాలని డీజీపీని ఆదేశించింది. తాజాగా ఆయన బహిరంగంగా దీనిపై వివరణ ఇవ్వడం వివాదానికి దారితీసింది. ఈ వ్యవహారంపై ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు, పౌరసంఘాలు తీవ్ర విమర్శలు గుప్పించడం చర్చకు తావిస్తోంది.

## పోలీసుల సాక్షిగా.. ఎమ్మెల్యే ఇంట్లోకి
# కాంగ్రెస్ నాయకుడు

- బీఆర్ఎస్ కార్యకర్తల దాడి
- విఫలమైన పోలీస్ బందోబస్తు



**నిజామాబాద్ జిల్లా బ్యూరో జులై 17 (జనం సాక్షి) :** కాంగ్రెస్ కనువిప్పు కార్యక్రమం దేవుడెరుగు. వేల్పూర్ లో పోలీస్ బందోబస్త్ మాత్రం అందరినీ కనువిప్పు కలిగించింది. కనువిప్పు కార్యక్రమంలో భాగంగా గల్ఫ్ సంక్షేమ సంఘం నాయకుడు, కాంగ్రెస్ నాయకుడు నంగి దేవేందర్ రెడ్డి పోలీసుల సాక్షిగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఇంట్లో చొరబడడం గమనార్హం. తీరా తరువాత కాంగ్రెస్ కార్యకర్తలు అయనపై దాడి చేశారు. వేల్పూర్ మండల కేంద్రంలో 163 బీ ఎన్ యస్ యస్ అమలులో ఉండగా, ఎమ్మెల్యే ఇంటి చుట్టూ పోలీసుల పహార ఉండగా అందరి కన్నులు కప్పి ఎమ్మెల్యే ఇంట్లో తన అనుచరుడితో కలిసి అయన చొరబడడం. వారిద్దరు బీఆర్ఎస్ శ్రేణుల్లో కలిసిపోయి వారికి తెలియకుండా అక్కడ జరుగుతున్న విషయాలను కాంగ్రెస్ నాయకులకు లైవ్ పెట్టి వీడియో చూపించే ప్రయత్నం చేయడం లాంటివి జరిగాయి. ఇంతలో బీఆర్ఎస్ నాయకులు అయనను పట్టుకొని చితికబాదారు. దీంతో అల్లరి శబ్దం విన్న ఎమ్మెల్యే పై అంతస్తు నుండి చూసి ఆయనను ఏమీ అనకండి. వదిలేయండని శ్రేణులకు సూచించారు. దాంతో నాయకులు అయనను వదిలేశారు. అంతట్లో పోలీసులు వచ్చి జోక్యం చేసుకొని నంగి దేవేందర్ రెడ్డిని బీఆర్యస్ కార్యకర్తల నుంచి విడిపించుకొని బయటకు తీసుకెళ్లారు. నిషిద్ద సెక్షన్ అమలులో ఉండగా, పోలీసులు కాపాల ఉండగా ఎమ్మెల్యే ఇంట్లో చొరబడి వీడియో తీస్తూ లైవ్ పెట్టె ప్రయత్నం చేయడం అంటే పోలీసులు అధికార పార్టీ వారికి కొమ్ము కాస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఎమ్మెల్యే ఇంట్లో చొరబడ్డ వ్యక్తిపై కేసు నమోదు చెయ్యాలని, సెక్షన్ అమలులో ఉండగా పోలీసుల ఆదేశాలను బేఖతార్ చేసిన ఆయన్ని కఠినంగా శిక్షించాలని బీఆర్ఎస్ నాయకులు పోలీసులను డిమాండ్ చేశారు.

## వెనుకబడిన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూలై 17 (జనంసాక్షి) :** వేములవాడలోనీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం జిల్లా బీసీ సంఘం నేతలు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ క్యాబినెట్ ఆమోదం తెలపడం చారిత్రాత్మక నిర్ణయనన్నారు. వెనుకబడిన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు.
తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేయాలనీ రాహులు గాంధీ ఆలోచనను ప్రజా ప్రభుత్వం అమలు చేసిందన్నారు.దేశం లోని అందరికీ సమాన హక్కులు ఉండాలని రాహుల్ గాంధీ సంకల్పించారని,బీజేపీ ప్రభుత్వంలో మూడు సంవత్సరాల క్రితం రాజ్ నాథ్ సింగ్ మేమూ కుల గణనకు వ్యతిరేకం అని కోర్టులో కేస్ వేశారన్నారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర,భారత్ జోడో యాత్ర చేసి దేశ ప్రజల ఆకాంక్షలను రాహుల్ గాంధీ తెలుసుకున్నారని, తాము అధికారంలోకి వస్తే కుల గణన చేపడతామని ఆయన ప్రకటించారన్నారు. రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షునిగా ఉన్నప్పుడు ఎన్నికల మేనిఫెస్టోలో కామారెడ్డి డిక్లరేషన్ చేశమన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సిఎం కామారెడ్డి డిక్లరేషన్‌కు అనుగుణంగా సామాజిక,ఆర్థిక,విద్యా, ఆర్థిక, ఉద్యోగ రాజకీయ, కుల సర్వే ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాలకు తెలంగాణ ఒక రోల్ మోడల్‌గా ఉందన్నారు.కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించడంలో రాష్ట్ర బీజేపీ ఎంపిలు విఫలం అయ్యారనీ,బిజేపి వారు షెడ్యూల్ 9 లో బీసీ బిల్లు చేర్చి మి చిత్త శుద్దినీ నిరూపించుకోవాలన్నారు. తెలంగాణ రోల్ మోడల్ అయ్యాక బిజేపి దిగి వచ్చిందని,ఈ మధ్య బిజేపి, బిఆర్ఎస్ వారు కొత్తపల్లవి ఎత్తుకున్నారన్నారు.బీజేపీ వారిని ఏమన్నా అంటే దేశాన్ని, మతాన్ని అన్నట్లు, బిఆర్ఎస్ వారిని అంటే తెలంగాణ ప్రజలను అన్నట్లాఇదెక్కడి విడ్డూరనన్నారు. టీఆర్ఎస్ నుండి తెలంగాణ పదాన్ని మి పార్టీ నుండి తొలగించిన నాడే మీకు తెలంగాణ ప్రజలతో ఉన్నా బంధం తెగిపోయిందన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నమని,2018 పంచాయతీ రాజ్ చట్టాన్ని సవరిస్తూ నూతన చట్ట చేస్తున్నమన్నారు. రాబోవు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఆశీర్వాదాలు అందజేయాలన్నారు.

## దశాబ్ద కాలంగా పార్టీ కోసం కష్టపడుతున్న నాయకులకు న్యాయం చేయాలి

- జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోరుతూ అద్దంకి దయాకర్‌కు దరఖాస్తు సమర్పించిన కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి



**కరీంనగర్ జిల్లా బ్యూరో, జులై 17 (జనంసాక్షి) :** దాదాపు దశాబ్ద కాలానికి పైగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడుతూ పార్టీ అధికారంలో ఉన్నా , ప్రతిపక్షంలో ఉన్న నిత్యం ప్రజా సంక్షేమం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడంతో పాటు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం శ్రమించిన పార్టీ క్రియాశీలక కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని వారి రాజకీయ ఎదుగుదలకు సహకరించాలని జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి బుధవారం రోజు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థ గత పునర్నిర్మాణ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాసనమండలి సభ్యులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా టిపిసిసి ఇన్చార్జ్ అద్దంకి దయాకర్‌కి అందజేసిన వినతిపత్రం ద్వారా కోరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో ఎన్ఎస్‌యుఐ నుండి ప్రస్తుత డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ గా కొనసాగుతూ, గతంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా, మాజీ సింగిల్ విండో చైర్మన్‌గా మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా కాంగ్రెస్ పార్టీలో దాదాపు రెండు దశాబ్దాల నుండి కష్టపడుతున్నా నని మా కష్టాన్ని గుర్తించి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి అవకాశం కల్పించాలని కోరుతూ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి అద్దంకి దయాకర్ కి దరఖాస్తు ఫారం అందజేసినారు.

## విపత్తును ఎదుర్కోవడంలో "ఆపద మిత్ర" వాలంటీర్లు ముందుండాలి

### కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ జిల్లా బ్యూరో, జులై 17 (జనంసాక్షి) :** ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏర్పడే విపత్తుల నుండి ప్రజలను రక్షించేందుకు ఆపద మిత్ర వాలంటీర్లు ముందుండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రెవెన్యూ శాఖ విపత్తుల నిర్వహణ విభాగం ఆధ్వర్యంలో 142 మంది డిగ్రీ విద్యార్థులు, ఎన్సిసి వాలంటీర్లకు బీసీ స్టడీ సర్కిల్లో 12 రోజులపాటు ఆపదమిత్ర శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ ముగింపు కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆపదమిత్ర వాలంటీర్లకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అవగాహన లేకపోవడం వల్ల నిత్యం ఎక్కడో ఒకచోట ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ ప్రమాదాలు ఎదుర్కొనేందుకు గ్రామాల్లో, పట్టణాల్లో పనిచేసే ప్రభుత్వ రంగ ఉద్యోగులతో పాటు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వాలంటీర్లకు మొదటి విడతలో ఆపద మిత్ర శిక్షణ ఇచ్చామని తెలిపారు. రెండో విడతలో డిగ్రీ విద్యార్థులు, ఎన్సీసీ వాలంటీర్లు విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్నారని అన్నారు. శిక్షణలో భాగంగా ఫైర్, పోలీస్, పంచాయతీరాజ్, వైద్యశాఖ, పశుసంవర్ధక శాఖ అధికారుల ఆధ్వర్యంలో ప్రతి విపత్తునూ ఎదుర్కొనే విధంగా శిక్షణ ఇచ్చామని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు, పాము, కుక్క పాటు, అగ్నిప్రమాదం, సిపిఆర్, షాట్ సర్క్యూట్, వరదలు, రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు ఆపదమిత్ర వాలంటీర్లు ముందుండి ప్రజల ప్రాణాలను రక్షించాలని అన్నారు. నైపుణ్యాలతో కూడిన ఆపదమిత్ర శిక్షణ వల్ల తమను రక్షించుకోవడంతో పాటు పది మంది ప్రాణాలు కాపాడగలరని పేర్కొన్నారు. శిక్షణకు హాజరైన వారు నేర్చుకున్న నైపుణ్యాలను, మెళకువలను మరో పదిమందికి నేర్పించాలని సూచించారు. ఆపద ఎప్పుడైనా రావచ్చని, ఆ ప్రమాదాన్ని ఎదుర్కొనేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని సూచించారు. రానున్న రోజుల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించడంలోనూ ఆపద మిత్రులకు శిక్షణ ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి ఎం.శ్రీనివాసరెడ్డి, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.



## దివ్యాంగులకు సబ్సిడీ రుణాలు

**నిజామాబాద్ జిల్లా బ్యూరో (జనం సాక్షి) :** నిజామాబాద్ జిల్లాలోని వివిధ రకాల దివ్యాంగులకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 21 సంవత్సరాల నుండి 55 సం.ల మధ్య వయస్సు కలిగిన దివ్యాంగులకు స్వయం ఉపాధి నిమిత్తం నెల కొల్పబోయే చిన్న పాటి వ్యాపారాలకు ఋణాలను మంజూరుచేస్తున్నట్లు మహిళ, శిశు, దివ్యంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి శ్రీమతి ఎస్. కే.రసూల్ బీ తెలిపారు. ఈ పథకం విలువ సబ్సిడీ శాతం సబ్సిడీ బ్యాంకు వాటా మొత్తము యూనిట్ల వారీగా 1. 33 యూనిట్లు రూ. 50 వేలు, 100 % సబ్సిడీ రూ. 50 వేలు, 2 . ఒక యూనిట్ రూ. లక్ష 80% సబ్సిడీ రూ. 80 వేలు, రూ. 20 వేలు, 3 . ఒక యూనిట్ రూ. 2 లక్షలు 70% సబ్సిడీ రూ. లక్ష 40 వేలు, రూ. 60 వేలు, 4 . ఒక యూనిట్ రూ. 3 లక్షలు 60% సబ్సిడీ రూ. లక్ష 80 వేలు రూ. లక్ష 20 వేలు, మొత్తం 36 యూనిట్లు ఉన్నాయని, కావున 21 సంవత్సరముల నుండి 55 సం. ల వయస్సు కలిగిన దివ్యాంగ సోదరసోదరీమణులు ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని https://tsobmms.cgg.gov.in/ వెబ్ సైట్ నందు తేది: 31-07-2025 లోపు సంబందిత అన్ని ధ్రువపత్రములతో దరఖాస్తు చేసుకున్న యెడల ప్రభుత్వ నియమ నిభంధనల మేరకు పథకములు గ్రౌండు చేయబడునని తెలియజేశారు. ఇతర వివరాలకై జిల్లా సంక్షేమ అధికారి, మహిళ, శిశు దివ్యాంగుల మరియు వయో వృద్దుల సంక్షేమ శాఖ, నిజామాబాద్ ని అన్ని కార్యాలయ పనివేళలలో నేరుగా గానీ ఫోన్ నం. 08462-251690 ద్వారా గానీ సంప్రదించగలరని తెలియజేశారు.

## నాలా వెడల్పును కొనసాగించండి

- బంజారాహిల్స్ నాలాలను పరిశీలించిన హైడ్రా కమిషనర్



**హైదరాబాద్, జులై 17 (జనంసాక్షి) :** బంజారా హిల్స్లో నాలాలను హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ పరిశీలించారు. రోడ్డు నంబరు 14, 3లలో తలెత్తుతున్న వరద సమస్యకు గల కారణాలను క్షేత్ర స్థాయిలో తెలుసుకున్నారు. రోడ్డు నంబరు 3లోని జ్యోతి నెస్ట్ నివాసితులు ఫిర్యాదు చేయడంతో హైడ్రా కమిషనర్శ్రీ ఏవీ రంగనాథ్ గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కేబీఆర్ పార్కు, నందినగర్ మీదుగా బంజారా హిల్స్ నుంచి జలగం వెంగళరావు పార్కులోని చెరువులోకి చేరే వరద కాలువను పరిశీలించారు. పైన 4 మీటర్ల వెడల్పుతో ఉన్న నాలా బంజారాహిల్స్రోడ్డు నంబరు 3 వద్దకు వచ్చేసరికి కొన్నిచోట్ల 2 మీటర్లకే పరిమితమవ్వడాన్ని చూశారు. బంజారాహిల్స్ రోడ్డు నంబరు 14తో పాటు 3 లోనూ నాలాలు కుంచించుకుపోవడాన్ని పరిశీలించారు. పైన 4 మీటర్ల వెడల్పుతో ఉన్న బాక్సు డ్రైన్ రోడ్డు నంబరు 3కి వచ్చేసరికి 2 మీటర్ల వెడల్పునకు పరిమితమైంది. అలాగే ఒక మీటరు వెడల్పు ఉన్న పైపు లైను ఏర్పాటు చేయడంతో ఎగువ నుంచి భారీ మొత్తంలో వస్తున్నవరద పోటెత్తే పరిస్థితి ఏర్పడుతోందని హైడ్రా కమిషనర్కు అధికారులు చెప్పారు. బఫర్ లేకుండా చేయడమే కాకుండా నాలాను కూడా ఆక్రమించడం పట్ల కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పైనుంచి చివరి వరకూ నాలా వెడల్పును పరిశీలించి వరద ప్రవాహానికి ఆటంకాలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

## సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలి

### డిఎంహెచ్‌వో అన్నప్రాసన కుమారి



**ముత్తారం జూలై 17(జనంసాక్షి) :** ముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి గురువారం రోజున సందర్శించారు. అనంతరం మండల వైద్యాధి కారి అమరేందర్ రావు ఆధ్వర్యంలో పారుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంను వైద్య ఆరోగ్య శాఖ అధికారి అన్న ప్రసన్న జిల్లా క్షయ అధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ సార్ జిల్లా మలేరియా అధికారి డాక్టర్ శ్రీరాములు జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ వాణిశ్రీ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని పుట్టినరోజు రోజునుండి ఐదు సంవత్సరాలను పిల్లల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నీటి నిల్వ ఉన్న ప్రాదేశాల శానిటేషన్ పరిసరాల పరిశుభ్రత గవర్నమెంట్ డెలివరీ టీబి కేసులను పెంచాలని గ్రామీణ ప్రాంతాల్లో వ్యాధులు రాకుండా క్యాంపులను ఏర్పాటు చెయాలని తెలిపారు.గురువారం క్యాంపులో 82 మందికి ఓపి చూడగా 12 మంది రక్త నమూనాల సేకరించి ది అందరికీ ఆరోగ్య విద్యా బోధన చేయడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పిస్తూ మందులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్య సిబ్బంది గ్రేస్మని, శ్రీనివాస్, రామ, స్వప్న, సంధ్య, విజయ, పాల్గొన్నారు

# మూఢనమ్మకాలు వీడండి

- రోడ్లపై క్షుద్ర పూజల వస్తువులతో కలవరం
- అటువైపు వెళ్లాలంటే జంకుతున్న వాహనదారులు
- క్షుద్ర పూజలతో రోగాలు తగ్గేనా..ఉన్న పీడ పోయేనా ?
- అనారోగ్య సమస్యలు ఉంటే ఆసుపత్రికి వెళ్ళండి



**రాజోలి, జులై 17 (జనంసాక్షి) :** టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో ప్రపంచం వేగంగా దూసుకుపోతున్నా.. సైన్స్ అభివృద్ధి చెంది అంతరిక్షంలో అడుగు పెడుతున్నా..కొన్ని గుడ్డి నమ్మకాలు మాత్రం ప్రజలను ఇంకా వెంటాడుతూనే ఉన్నాయి. దెయ్యాలు, భూతాలు అంటూ కొందరు మూఢ విశ్వాసంలో నిండా మునిగి తేలుతున్నారు. క్షుద్ర పూజల పేరుతో సామాన్య ప్రజలను భయాభ్రాంతులకు గురి చేస్తున్నారు. నిత్యం ఎక్కడో ఓ చోట ఇలాంటి ఘటనలు వెలుగు చూస్తూనే ఉన్నాయి. తాజాగా రాజోలి మండల కేంద్రంలోని తుమ్మలపల్లి ప్రభుత్వ పాఠశాల సమీపంలోని మూడు రహదారుల వద్ద క్షుద్ర పూజలతో చేసిన కొబ్బరికాయలు, నిమ్మకాయలు, పసుపు, కుంకుమ, గుడ్లతోపాటు పూజల చేసిన ఇతర వస్తువుల దృశ్యాలతో కలకలం రేపుతున్నాయి. దీంతో గురువారం ఉదయం వాహనదారులు, ప్రజలు మూడు రహదారుల వద్ద ఉన్న వీటిని చూసి జంకుతున్నారు. రోడ్డుపై ఎవరు ఈ పూజలు చేశారో..? ఏంటి అని రోడ్డు పై నుంచి వెళ్లే పలువురు గుసగుసలు పెట్టుకుంటున్నారు. ముఖ్యంగా అమావాస్య, పౌర్ణమి, ఆదివారం, గురువారాల్లో మూడు, నాలుగు రోడ్ల కూడలి వద్ద క్షుద్రపూజల ఆనవాళ్లు చూసి జనం బెంబేలెత్తిపోతున్నారు.

**5జీ కాలంలో కూడా మూఢనమ్మకాల ?**

నేటి సాంకేతిక రంగంలో 5జీ కాలంలో కూడా కొన్ని చోట్ల ఇలాంటి మూఢ నమ్మకాల పట్ల విశ్వాసం ఏంటని పలువురు చర్చించుకుంటున్నారు. మనిషి గుండె తీసి గుండె అమర్చే టెక్నాలజీ సైన్స్ ప్రపంచంతో పోటీ పడుతున్న విషయం అందరికీ తెలుసు. కానీ ఇప్పటికి కూడా కొన్ని చోట్ల ఇలాంటి మూఢ నమ్మకాలను మాత్రం వదలట్లేదు. దీనికి కారణం వారిలో సరైన అవగాహన లేకపోవడం..? లేక ఇప్పుడున్న సాంకేతిక రంగం గురించి తెలియక పోవడమా..? లేకపోతే కారణం ఏంటి..? ప్రతి ఒక్కరి చేతిలోకి 5జీ ఫోన్ నెట్ వర్క్ అందుబాటులోకి వచ్చింది. అయినా కూడా కొందరి ఈ మూఢనమ్మకాల పట్ల మార్పు రావడం లేదు. ఇప్పటికైన ఇలాంటి మూఢ నమ్మకాలను నమ్మే వారు వాటిని నుండి బయట వచ్చి ఇప్పుడున్న 5జి టెక్నాలజీతో పాటు ప్రపంచంతో పోటీ పడాలని పలువురు చర్చించుకుంటున్నారు.

### మూఢనమ్మకాలను విశ్వసించొద్దు



నమ్మకం అనేది మనిషి ఎదుగుదలకు పునాది లాంటిది. మూఢనమ్మకం అనేది మనిషి ఎదుగుదలకు అడ్డగోడ లాంటిది. మూఢనమ్మకాలను నమ్మడం వల్ల ప్రజలు మోసపోయే అవకాశం ఉంది. మూఢనమ్మకాల కారణంగా ప్రాణాపాయాలు కూడా జరిగే అవకాశం ఉంది. ప్రజలు చైతన్యవంతులై, మూఢనమ్మకాలను వీడి, శాస్త్రీయ దృక్పథంతో ముందుకుసాగాలి. గ్రామస్థులకు ఏమైనా అనారోగ్య సమస్యలుంటే ఆస్పత్రికి వెళ్లి చికిత్స పొందాలి. ఎవరితోనైనా ఇబ్బందికర సమస్యలుంటే పోలీస్ స్టేషన్‌కు వచ్చి సంప్రందించాలి.

**- రాజోలి ఎస్ఐ, కె.గోకారి**

### దెయ్యాలు, భూతాలు అన్నీ బూటకమే :

**ఏదుల నాగరాజు**



దెయ్యాలు, భూతాలు మంత్రాలు, తంత్రాలు అన్నీ బూటకమే అని, గ్రామాల్లో మూఢ నమ్మకాలపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మూఢనమ్మ కాల నిర్మూలన సంఘం జిల్లా అధ్యక్షులు ఏదుల నాగరాజు అన్నారు. గ్రామాలల్లో స్వాముల పేరుతో ప్రజలను నమ్మించి డబ్బు దోచుకోవడమే తప్ప ప్రయో జనం లేదన్నారు. విద్యార్థులు మూఢ నమ్మకా లపై అవగాహన కలిగి ఉండి అజ్ఞానంలో నడవకుండా విజ్ఞానంతో మంచి చదువులు చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. తాజాగా మంగళవారం ఏదుల నాగరాజు తన వ్యక్తిగత పనుల నిమిత్తం కొరకు తాటికుంట గ్రామానికి వెళ్లే క్రమంలో మూడు రహదారుల వద్ద క్షుద్ర పూజలతో చేసిన టెంకాయలు, నిమ్మకాయలు కనిపించగా వాటిని తీసుకొని టెంకాయలోని పాలను, నిమ్మకాయల్లోని రసాన్ని తాగి ప్రజల్లో ఆదర్శంగా నిలిచాడు.

## మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి





- మహిళల ఆర్థిక అభివృద్ధితోనే దేశ ప్రగతి సాధ్యం
- మహిళల పేరు మీదే రేషన్ కార్డు,ఇందిరమ్మ ఇండ్ల జారీ
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూలై 17 (జనంసాక్షి) :** మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని, మహిళలు ఆర్థిక అభివృద్ధి తోనే దేశ ప్రగతి సాధ్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం వేములవాడలో డిఆర్డిఏ, సేర్ప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.మహిళల సమైక్య సంఘాలకు వడ్డీ లేని రుణాలు, బ్యాంక్ లింకేజి, ఇటీవల మరణించిన మహిళా సంఘ సభ్యుల ప్రమాద బీమా చెక్కులను వారి కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే సంకల్పంతో ముందుకు పోతున్నారన్నారు. అందులో భాగంగా రాష్ట్రంలో ఇందిరా మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించడం జరిగిందని తద్వారా మహిళలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసి వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి సంకల్పించారన్నారు.
అనాడు ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు మేలు జరిగితే మళ్లీ రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో మహిళా తల్లిలకు పేద్దపీఠ వేయడం జరుగుతుందన్నారు.గతంలో వైఎస్ పావలా వడ్డీకే రుణాలు మంజూరు చేశారని, ఐకేపీ కేంద్రాలను ప్రారంభం చేసి మహిళలకు ఆర్థిక స్వావలంబన దిశగా ప్రోత్సాహం అందించాలని తెలిపారు.. ప్రజా ప్రభుత్వంలో మహిళలకు 20 వేల పైచిలుకు కోట్లను కేటాయించడం జరిగిందన్నారు.గత ప్రభుత్వం మహిళా సంఘంలను ఏ మాత్రం పట్టించుకోలేదని చివరికి మూడు సంవత్సరాల వడ్డీని ఎగ్గొట్టినట్లు తెలిపారు.మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు, పెట్రోల్ పంప్, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్ వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం నూతనంగా అందించే రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లను కూడా మహిళల పేరు మీద మంజూరు చేస్తుందన్నారు. గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డి లేని రుణాలను ప్రజా ప్రభుత్వంలో పునరుద్దరించామన్నారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలకు వారు ఆర్థికంగా ఎదగాలని మైక్రో ఎంటర్ప్రైజేషన్, మహిళా శక్తి స్టిచ్చింగ్ సెంటర్స్, ఈవెంట్ మేనేజ్మెంట్ యూనిట్లో, సోలార్ పవర్ ప్లాంట్, డైరీ యూనిట్స్ వంటి వాటిని ఎర్పాటు చేయడం కోసం బ్యాంకు లింకేజీ వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. వేములవాడ నియోజకవర్గం పరిధిలోని కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో అయ్యప్ప, శ్రీ ఆదర్శ గ్రామ సంఘాలకు సంబంధించి నాలుగు ఎకరాల భూమిలో నాలుగు కోట్లతో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు.రూ 36 లక్షలతో మహిళా సమైక్య సంఘానికి ఆర్టిసి బస్సు కొనుగోలు చేసి అందజేయడం జరిగిందని తెలిపారు.
2024,25 ఆర్థిక సంవత్సరానికి బ్యాంకు లింకేజీ ద్వారా రూ 20084 కోట్లు, 2025-26 సంవత్సరానికి రూ 58 కోట్లు బ్యాంకు లింకేజీ అందజేయడం జరిగిందని తెలిపారు.4350 సంఘాలకు 5 కోట్ల 72 లక్షల వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగిందన్నారు.మహిళా సంఘాల సభ్యురాళ్లకి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన లోన్ బీమా, ప్రమాద బీమా స్కీం వలన ఎంతో మందికి ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.. ప్రమాదవశాత్తు ఎవరైనా సంఘ సభ్యులు చనిపోతే వారు తీసుకున్న రుణం మాఫీ తో పాటు పదిలక్షల వరకు ఇన్సూరెన్స్ చెల్లించడం జరుగుతుందని తెలిపారు.లోన్ బీమా,ప్రమాద బీమా వంటి పథకాలను గతంలో ఏ ప్రభుత్వం కూడా ఆలోచించ లేదన్నారు.ఇప్పటివరకు వేములవాడ నియోజకవర్గంలో 37 మందికి రూ 40.43 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికీ ఆశీర్వాదాలు అందజేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ శేషాద్రి, మార్కెట్ కమిటీ చైర్మన్లు రొండి రాజు,చెలకల తిరుపతి, కచకాయల ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, మాజీ కౌన్సిలర్లు,అన్ని మండల ఏపీఎంలు, మహిళా సమైక్య సంఘ అధ్యక్షురాలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# క్రికెట్‌కు ఆండ్రీ రస్సెల్ వీడ్కోలు

- అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై
- సిరీస్ మధ్యలో రిటైర్మెంట్ ప్రకటన



వెస్ట్ ఇండీస్ ఆల్‌రౌండర్ ఆండ్రీ రస్సెల్ అంతర్జాతీయ క్రికెట్ నుంచి తప్పుకునే సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ఆస్ట్రేలియాతో జరిగే టీ20 సిరీస్ మధ్యలో రిటైర్మెంట్ ప్రకటించాడు. జులై 21 నుంచి వెస్ట్ ఇండీస్, ఆస్ట్రేలియా మధ్య 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో రస్సెల్‌ను ఎంపిక చేశారు, కానీ అతను రెండో మ్యాచ్ తర్వాత రిటైర్ అవుతాడు. రెండో మ్యాచ్ జులై 23న జమైకాలోని సబీనా పార్క్, కింగ్‌స్టన్‌లో జరుగుతుంది, ఇదే అతని చివరి అంతర్జాతీయ మ్యాచ్ అవుతుంది. 37 ఏళ్ల రస్సెల్ 2010లో శ్రీలంకతో తన తొలి మరియు ఏకైక టెస్ట్ మ్యాచ్ ఆడాడు. 2011లో టీ20, వన్డేల్లో అరంగేట్రం చేశాడు. వన్డేల్లో 4, టీ20ల్లో 3 అర్ధ సెంచరీలు సాధించాడు. వన్డేల్లో అతని అత్యుత్తమ స్కోరు 92 నాటౌట్, ఇది తొమ్మిదో స్థానంలో బ్యాటింగ్ చేసిన ఆటగాడిగా రికార్డు. వచ్చే ఏడాది భారత్, శ్రీలంకలో జరిగే టీ20 ప్రపంచకప్‌కు ముందే అతను రిటైర్ అవుతున్నాడు. రస్సెల్ 2012, 2016లో వెస్ట్ ఇండీస్ టీ20 ప్రపంచకప్ గెలిచిన జట్టులో కీలక పాత్ర పోషించాడు. 2016 సెమీ-ఫైనల్‌లో భారత్‌పై 20 బంతుల్లో 43 పరుగులు, ఫైనల్‌లో ఇంగ్లండ్‌పై 4 ఓవర్లలో 21 పరుగులు ఇచ్చి అద్భుత ప్రదర్శన కనబరిచాడు.



# సాత్విక్ - చిరాగ్ జోడీకి షాక్

జపాన్ ఓపెన్ సూపర్ 750 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్లకు వరుసగా పరాజయాలు ఎదురయ్యాయి. మహిళల సింగిల్స్ లో పీవీ సింధు తొలి రౌండ్‌లోనే నిష్క్రమించగా, లక్ష్యసేన్, సాత్విక్ సాయి రాజ్ - చిరాగ్ శెట్టి జోడీ కూడా ఇంటిదారి పట్టారు. గురువారం జరిగిన పురుషుల సింగిల్స్ రెండో రౌండ్‌లో ఎనిమిదో ర్యాంకర్ లక్ష్య సేన్ స్థానిక ఆటగాడు కొడాయ్ నరౌకా చేతిలో 19-21, 11-21 స్కోరుతో అనూహ్యంగా ఓడిపోయాడు. డబుల్స్‌లో ఫేవరెట్లుగా బరిలోకి దిగిన సాత్విక్ - చిరాగ్ జంట తొలి రౌండ్‌లో అద్భుత విజయం సాధించినప్పటికీ, రెండో రౌండ్‌లో ఐదో సీడ్ జంట లియాంగ్ వీ కెంగ్-వాంగ్‌చాంగ్ (చైనా) ధాటికి చేతులెత్తేసింది. హోరాహోరీగా సాగిన ఈ పోరులో తొలి సెట్‌లో 22-24తో వెనకబడిన భారత జోడీ, రెండో సెట్‌లో బలహీనమైన డిఫెన్స్ కారణంగా 14-21తో దారుణ ఓటమి చవిచూసింది. ఈ పరాజయంతో చైనీస్ షట్లర్లు భారత స్టార్లపై తమ విజయాల ఆధిక్యాన్ని 7-2కు పెంచు కున్నారు.

# వృద్ధిమాన్.. కోచ్‌గా సెకండ్ ఇన్నింగ్స్

భారత మాజీ క్రికెటర్ వృద్ధిమాన్ సాహా క్రికెట్‌లో సెకండ్ ఇన్నింగ్స్‌ను కోచ్‌గా ప్రారంభించనున్నాడు. ఆరు నెలల క్రితం అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన అతడు, బెంగాల్ అండర్-23 జట్టుకు కోచ్‌గా సేవలందించేందుకు సిద్ధమవుతున్నాడు. దేశవాళీ, ఐపీఎల్‌లో సుదీర్ఘ అనుభవం కలిగిన సాహా, ఓపెనర్‌గా, వికెట్ కీపర్‌గా చెరగని ముద్ర వేశాడు. బెంగాల్ క్రికెట్ సంఘం (క్యాబ్) అతడితో ఒప్పందం కోసం ఆసక్తి చూపుతోంది. అయితే, బీసీసీఐ, క్యాబ్ మాజీ అధ్యక్షుడు సౌరభ్ గంగూలీ, పంకజ్ రాయ్‌ల నుంచి అతడికి పోటీ ఎదురవుతోంది. వచ్చే వారం క్యాబ్ అధికారులు ప్రత్యేక సమావేశం నిర్వహించి, కోచ్‌గా సాహా, గంగూలీ, రాయ్‌లలో ఒకరిని ఎంపిక చేయనున్నారు. సాహా భారత జట్టు తరఫున 40 టెస్టులు, 9 వన్డేలు ఆడాడు. 2021లో జట్టుకు దూరమై, ఐపీఎల్‌కే పరిమితమైన అతడు, గుజరాత్ టైటాన్స్ తరఫున విధ్వంసక ఇన్నింగ్స్‌లు ఆడాడు. అయితే, 18వ సీజన్‌కు ముందు గుజరాత్ అతడిని వదిలించుకుంది. రంజీ ట్రోఫీలో బెంగాల్ లీగ్ దశలో నిష్క్రమించడంతో, జనవరిలో సాహా ఫస్ట్ క్లాస్ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు.

# థ్యాంక్యూ ఫుట్‌బాల్ ఆట చిరస్మరణీయం

## తొలి మహిళా గోల్‌కీపర్ అదితీ భావోద్వేగ పోస్ట్..!



భారత ఫుట్‌బాల్‌లో తొలి మహిళా గోల్‌కీపర్‌గా చరిత్ర సృష్టించిన అదితీ చౌహాన్ తన ఇష్టమైన ఆటకు వీడ్కోలు పలికింది. 17 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌లో పదేళ్లు గోల్‌కీపర్‌గా జట్టుకు అమూల్యమైన సేవలందించిన ఆమె గురువారం రిటైర్మెంట్ ప్రకటించింది. ఎన్నో ఒడిదొడుకులు, చిరస్మరణీయ విజయాలతో సగర్వంగా ఫుట్‌బాల్‌కు అల్విదా చెప్పింది. సోషల్ మీడియాలో భావోద్వేగ పోస్ట్ ద్వారా ఈ విషయాన్ని అభిమానులతో పంచుకుంది. థ్యాంక్యూ ఫుట్‌బాల్, నన్ను ఈ స్థాయికి చేర్చినందుకు, ఎన్నో పరీక్షలు పెట్టి, గుర్తింపు ఇచ్చినందుకు, మరపురాని 17 ఏళ్ల ప్రయాణాన్ని ముగిస్తున్నాను అని ఎక్స్‌లో పోస్ట్ చేసింది. ఫుట్‌బాల్ తనకు కెరీర్ మాత్రమే కాక, తొలి మహిళా గోల్‌కీపర్‌గా గుర్తింపు తెచ్చిందని, ఢిల్లీ నుంచి కలల్ని సాకారం చేసుకుంటూ లండన్ వరకు వెళ్లి, అక్కడ స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్‌లో మాస్టర్స్ చేస్తూ వెస్ట్ హ్యామ్ యునైటెడ్ తరఫున ఆడినట్లు తెలిపింది. చదువు, ఫుట్‌బాల్ రెండూ ముఖ్యమని, వాటిని సమతుల్యం చేయడానికి కష్టపడినట్లు చెప్పింది. రెండుసార్లు మోకాలి లిగమెంట్స్ గాయంతో బాధపడినా, ఆటపై ఇష్టంతో త్వరగా కోలుకుని మైదానంలో అడుగుపెట్టింది. ఇతరులకు ఆదర్శంగా నిలిచేందుకు గుండె నిబ్బరంతో గాయాల్ని అధిగమించి గోల్‌కీపింగ్ చేసినట్లు వెల్లడించింది. కుటుంబం, కోచ్, సహచరుల సహకారం మరువలేనిదని పేర్కొంది. తమిళనాడు నుంచి ఢిల్లీకి మకాం మారిన ఆమె, చిన్నప్పటి నుంచి ఫుట్‌బాల్‌పై ఇష్టంతో గోల్‌కీపర్‌గా మారి, భారత తొలి మహిళా గోల్‌కీపర్‌గా రికార్డు సృష్టించింది. 2012, 2016, 2019లో సీనియర్ టీమ్ ఎస్ఏఎఫ్ఎఫ్ ఛాంపియన్‌షిప్ గెలవడంలో కీలక పాత్ర పోషించింది. గోకులం కేరళ ఎఫ్‌సీ తరఫున ఇండియన్ ఉమెన్స్ లీగ్ టైటిల్ సాధించింది.



# ప్రజ్ఞానందం!

## క్వార్టర్స్‌లో సంచలనం విజయం

### వరల్డ్ నంబర్ 1 ఆట కట్టించిన తెలంగాణ కెరటం

భారత గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద విశ్వ వేదికపై మరోసారి సంచలన ప్రదర్శనతో అదరగొట్టాడు. లాస్ వెగాస్‌లో జరుగుతున్న ఫ్రీస్టయిల్ గ్రాండ్ స్లామ్ టూర్‌లో వరల్డ్ నంబర్ 1 మాగ్నస్ కార్ల్‌సన్‌ను మట్టికరిపించి క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లాడు. తెలంగాణ కుర్రాడు అర్జున్ ఎరిగేసి కూడా అద్భుత విజయంతో క్వార్టర్స్ చేరుకున్నాడు. ఇటీవల దొమ్మరాజు గుకేశ్ చేతిలో కార్ల్‌సన్ ఓడిపోయిన షాక్ నుంచి తేరుకోకముందే, ప్రజ్ఞానంద అతడిని మరోసారి ఓడించాడు. తెల్ల పావులతో ఆడిన ఈ కేరళ కుర్రాడు వ్యూహాత్మక దాడితో కార్ల్‌సన్‌ను ఉక్కిరిబిక్కిరి చేశాడు. ఒక దశలో నార్వే దిగ్గజానికి పుంజుకునే అవకాశం వచ్చినా, ప్రజ్ఞానంద అతడికి ఏమాత్రం ఛాన్స్ ఇవ్వకుండా చెక్‌మేట్ చేశాడు. ఇదివరకే వెస్లే సో చేతిలో ఓడిన కార్ల్‌సన్ ఇప్పుడు మూడో స్థానం కోసం పోటీపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఫ్రీస్టయిల్ గ్రాండ్ స్లామ్ టూర్‌లో 16 మంది గ్రాండ్‌మాస్టర్లు రెండు గ్రూపులుగా విభజించబడి పోటీపడుతున్నారు. గ్రూప్‌ల నుంచి టాప్-4లో నిలిచినవారు క్వార్టర్ ఫైనల్‌కు అర్హత సాధిస్తారు. విజేతకు 750,000 యూఎస్ డాలర్లు (సుమారు రూ. 6.45 కోట్లు) ప్రైజ్‌మనీ దక్కనుంది.




# మన బోల్ట్.. దూసుకొస్తున్నాడు

## అథ్లెటిక్స్‌లో కొత్త చరిత్ర సృష్టిస్తాడా..!

నీరజ్ చోప్రా రాకతో జావెలిన్ త్రోలో భారత్ విశ్వవేదికపై సత్తా చాటుతున్నప్పటికీ, అథ్లెటిక్స్‌లో మన ఆటగాళ్ల విజయాలు ఆసియా క్రీడలకే పరిమితమయ్యాయి. కరణం మల్లీశ్వరీ, పీటీ ఉష, అంజూ బీజార్జ్, కుంజరాణి వంటి వారు దేశ ప్రతిష్టను పెంచినప్పటికీ, ఆ తర్వాతి తరం వారసత్వాన్ని కొనసాగించలేకపోయింది. అవినాష్ సబ్లే, పరుల్ చౌదరీ, జ్యోతి ఎర్రాజీలు ఆకట్టుకున్నా, ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో చిరుతాల వేగంతో పతకాలు కొల్లగొట్టే అథ్లెట్లు కరువయ్యారు. అయితే, అనిమేశ్ కుజుర్ రూపంలో భారత్‌కు 'ఉసేన్ బోల్ట్' లాంటి పరుగుల వీరుడు దొరికాడు. బుల్లెట్ వేగంతో జాతీయ రికార్డులు బద్దలు కొడుతూ, టోక్యోలో జరిగే వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌పై గురి పెట్టాడు. ఛత్తీస్‌గఢ్‌లోని మారుమూల గ్రామానికి చెందిన ఆరడుగుల రెండు అంగుళాల ఈ యువ అథ్లెట్, టీనేజ్ నుంచే తన స్పీడ్‌తో ఆశ్చర్యపరుస్తున్నాడు. ఇటీవల 100 మీటర్ల దూరాన్ని 10.18 సెకన్లలో చేరి, గురిందెర్వీర్ (10.20 సెకన్లు) రికార్డును బద్దలు కొట్టి, 'ఫాస్టెస్ట్ మ్యాన్ ఆఫ్ ఇండియా'గా నిలిచాడు. 22 ఏళ్లకే దేశం గర్వించదగ్గ అథ్లెట్‌గా మారిన అనిమేశ్, మొనాకో డైమండ్ లీగ్‌లో అండర్-23 విభాగంలో 200 మీటర్ల పరుగులో ఆస్ట్రేలియా స్టార్ గౌట్ గౌట్‌తో పోటీపడి అద్భుత ప్రదర్శన చేశాడు. సెకనులో పదో వంతుతో పోడియం అవకాశం కోల్పోయినా, నిరాశకు లోనవకుండా 100, 200 మీటర్ల పరుగులో అంతర్జాతీయ వేదికలపై భారత జెండాను రెపరెపలాడించేందుకు సిద్ధమవుతున్నాడు. సెప్టెంబర్‌లో టోక్యోలో జరిగే వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ కోసం క్వాలిఫై అవుతానని ఆత్మవిశ్వాసంతో చెబుతున్నాడు.

*భావోద్వేగాల సముద్రంలో మునిగి, హృదయ స్పందనలతో ఊగిసలాడే క్షణాలు మన జీవితానికి రంగులు పులమాలని, ఆనందం, ఆవేదన, ఆశ, నిరాశల మధ్య సంచరిస్తూ మనల్ని మనం కనుగొనే ప్రయాణం అద్భుతమైనది. ఒక్కోసారి కన్నీళ్లు మనసును తడమగలవు, మరోసారి నవ్వులు ఆకాశాన్ని అందుకుంటాయి. ప్రేమ, స్నేహం, కోపం, గర్వంఈ భావనలన్నీ మనలోని మానవత్వాన్ని ప్రతిబింబిస్తాయి. ఒక చిన్న జ్ఞాపకం గుండెను కదిలించగలదు, ఒక కల సాధించిన క్షణం ఆకాశమే అందినట్లు చేస్తుంది. ఈ భావోద్వేగాలే మనలో ఉత్సాహాన్ని నింపి, జీవితాన్ని ముందుకు నడిపిస్తాయి. మనం పంచుకునే కథలు, కలలు, ఆశలుఇవన్నీ హృదయ స్పర్శతో జీవం పొందుతాయి. ఈ భావనల పరిమళంలో మునిగితే, ప్రతి క్షణం ఒక కొత్త అనుభవంగా మారుతుంది. రండి, ఈ భావోద్వేగాల సౌరభంలో కలిసి సాగుదాం, జీవితాన్ని మరింత గాఢంగా ఆస్వాదిద్దాం!*

# పాఠశాల ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ..
- అంతర్గాం మండలంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్



**గోదావరిఖని, జనంసాక్షి :** పాఠశాల ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అంతర్గాం మండలంలో విస్తృతంగా పర్యటించారు. అంతర్గాం మండలం మద్దిరాల గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు, అంగన్వాడీ కేంద్రం, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల,పోట్యాల గ్రామంలోని ఎంపిపిఎస్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బ్రాహ్మణపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల,గోలివాడ గ్రామంలో ని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల,మండల కేంద్రం లోని తహసిల్దార్ కార్యాలయంను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యత కల్పించాలని, ఎక్కడా గడ్డి, పిచ్చి మొక్కలు పెరగకుండా జాగ్రత్త వహించాలని, పాఠశాలల్లోని పిల్లలకు విష జ్వరాలు రాకుండా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు.పాఠశాలలకు ఎటువంటి సమస్యలు వచ్చిన వెంటనే స్పందించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, రాబోయే 5 సంవత్సరాల పాటు ఎటువంటి అవసరాలు లేకుండా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు అందించాలని, వాటిని వెను వెంటనే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మద్దిరాల గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన సంపూర్ణ సహకారం అధికారులు అందించాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట అంతర్గాం ఎంపిడిఓ వేణుమాధవ్, ఈఈ హౌసింగ్ రాజేశ్వర్, డీఈ హౌసింగ్ దస్తగిరి, డీఈ పంచాయతీ రాజ్ అప్పల్ నాయుడు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మహిళలకు పెద్దపీట




**నారాయణపేట జిల్లా బ్యూరో( జనం సాక్షి):** తెలంగాణ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసి ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నదని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి తెలిపారు. గురువారం ఎమ్మెల్యే అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి మహిళలకు ఆర్టీసీ బస్సులు పెట్రోల్ బంకులు ఇంకా అనేక పరిశ్రమల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలకు బస్సులు కొని బస్సులకు యజమానులను చేసిందన్నారు ఆర్టీసీకి బస్సు అద్దెనిచ్చి ప్రతినెల అసలు 50,000 వడ్డీ 19650 మొత్తం 69,650 85 నెలలలో చెల్లిస్తుంది. ప్రతి బస్సు విలువ 36 లక్షలు. పెట్రోల్ బంక్ దేశంలోనే మొదటిసారిగా మహిళల చేత నిర్వహించడం జరుగుతున్నది. దాని విలువ 1. 30 కోట్లు. ఇది తెలంగాణ రాష్ట్రానికి ఒక మైలురాయి దీని ఆధారంగా మిగతా 32 జిల్లాల్లో కూడా పెట్రోల్ బంకులు నిర్వహించాలని ముఖ్యమంత్రి కంకణం కట్టుకున్నారని తెలిపారు. జిల్లాలో ఐదు కోట్లతో మహిళా సమాఖ్య భవనం మంజూర అయిందని బేస్మెంట్ లెవల్ పూర్తికాగా నవంబర్ నాటికి పోస్ట్ చేయాలన్నారు. మహిళలకు బ్యాంకు నుండి తీసుకున్న అప్పు సక్రమంగా కట్టినా కూడా పైసా రాలేదని ప్రస్తుత ప్రభుత్వం జిల్లాకు 8.38 కోట్ల వడ్డీ మాఫీ చేసి స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 8.38 కోట్ల వడ్డీ మాఫీ చేసి జన చేయడం జరిగిందన్నారు. మొబైల్ ఫిష్ అవుట్ లెట్ ద్వారా మహిళలు వ్యాపారవేత్తలను చేయాలని ప్రభుత్వం సంకల్పించిందని తెలిపారు.

ప్రస్తుతం కోయిలకొండ లో ఉందని మిగతా మండలాలలో కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. రైతులు ధాన్యం నిల్వ చేయుటకు గోదాముల నిర్మా ణం తదితర కార్యక్రమాల ద్వారా కోటి మందిని కోటీశ్వరులను చేయడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ సదాశివరెడ్డి డైరెక్టర్ శరణప్ప డిఆర్డిఓ మొగులప్ప ఆర్డిఓ రామచందర్ సెర్ప్ హైదరాబాద్ కాశీ విశ్వేశ్వరరావు డీపీఎం జయన్న మాసన్న గోవిందు ఏపీఎంలో మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి కార్యదర్శి సుజాత కోశాధికారి అంజమ్మ సభ్యులు పాల్గొన్నారు.

# భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెక్కుల అందజేత



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాలోని రైతులకు సాగు నీరందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. అందులో భాగంగా మక్తల్ మండలం మంథన్ గోడు గ్రామంలో భూములు కోల్పోతున్న రైతులకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో గురువారం ఆర్డీవో రామచందర్ నాయక్ నష్టపరిహారం చెక్కులను అందించారు. మొత్తం 27 మంది రైతులకు కోటి 22 లక్షల రూపాయలు అందించినట్లు ఆయన తెలిపారు. ఎత్తిపోతల పథకంలో భూములు, ఇతర ఆస్తులు కోల్పోయిన ప్రతి ఒక్కరికి నష్టపరిహారం అందిస్తామని ఎవరు ఆందోళన చెందవద్దని ఆయన సూచించారు. భూములు అందించిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని పథకం పూర్తి చేయడానికి సహకరించాలని ముఖ్యంగా భూములు కోల్పోయే రైతులు ప్రభుత్వానికి సహకరించాలని ఆర్డీఓ కోరారు.

# ఎస్సారెస్పీ కెనాల్ వద్ద రైతులతో కలిసి నిరసన

## మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత...

**రాయికల్ జూలై (జనం సాక్షి):** మండలంలోని అల్లీపూర్ ఎస్సారెస్పీ కెనాల్ వద్ద రైతులతో కలిసి పెద్దమ్మ తల్లి ఆలయం సమీపంలో గురువారం మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ముక్కోటి దేవుళ్లపై ప్రమాణాలు చేసి, అబద్దపు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డికి జ్ఞానోదయం కలిగి, హామీలు అమలు చేసేలా బుద్దిని ప్రసాదించాలని పెద్దమ్మ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గద్దెనెక్కిన 20 నెలల పాలనలో రైతుల పరిస్థితి అత్యత దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆరెస్,కేసీఆర్ హయాంలో కెనాల్ లు, చెరువులు, కుంటలు జల కళతో నిండి ఉండేవని, చెరువులు మత్తళ్లు దుంకిన పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. రైతులను ఆదుకునేందుకు తక్షణమే ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయాలని లేకుంటే రైతులతో కలిసి నీటీ విడుదలకు బీఆర్ఎస్ పక్షాన ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాయికల్ మండల,పట్టణ పార్టీ అధ్యక్షులు బర్కం మల్లేష్ యాదవ్, ఎలిగేటి అనిల్,కో-ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి, మండల, పట్టణ ప్రధాన కార్యదర్శులు కొండపల్కుల రత్నాకర్ రావు మహేష్ గౌడ్, రైతులు పాల్గొన్నారు.

# బండి సంజయ్‌కి సిట్ నోటీసులు జారీ

- 24న విచారణకు రావాలని కోరుతూ కేంద్ర మంత్రికి పిలుపు
- ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని తొలిసారి తెరపైకి తీసుకొచ్చిన నేత బండి సంజయ్
- కేంద్ర మంత్రితోపాటు పీఆర్వో, పీఏలకూ నోటీసులు



**కరీంనగర్ జిల్లా బ్యూరో, జులై 17 (జనంసాక్షి) :** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం క్లైమాక్స్‌కు చేరిందని బీఆర్ఎస్ పాలనలో అనేక మంది ప్రముఖుల ఫోన్లు ట్యాప్ అయ్యాయనే అంశంపై విచారణ జరుపుతున్న స్పెషల్ ఇన్వెస్ట్ గేషన్ టీం (సిట్) అధికారులు ఇప్పటికే పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాజకీయ నాయకులు, ప్రముఖులను విచారణకు పిలిచి స్టేట్ రికార్డ్ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని తొలుత తెరపైకి తీసుకొచ్చిన నాటి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ప్రస్తుత కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు సిట్ నోటీసులు జారీ చేసింది. బండి సంజయ్ తోపాటు ఆయన పీఆర్వో పసునూరు మధు, పీఏ బోయినిపల్లి ప్రవీణ్ రావు, మాజీ పీఏ పోగుల తిరుపతికి నోటీసులు అందజేసింది. ఈనెల 24న ఉదయం 11 గంటలకు విచారణకు హాజరు కావాలని పేర్కొంది. బండి సంజయ్ కేంద్ర మంత్రిగా కొనసాగుతున్నందున ఆయన వద్దకే వచ్చి స్టేట్ మెంట్‌ను రికార్డు చేయాలని పోలీసులు నిర్ణయించారు. అందులో భాగంగా బండి సంజయ్ సూచన మేరకు హైదరాబాద్ లోని దిల్ కుష్ ప్రభుత్వ అతిథి గృహంలో విచారణ జరపాలని పోలీసులు నిర్ణయించారు. బండి సంజయ్ తోపాటు పీఆర్వో పసునూరు మధు, పీఏ బోయినిపల్లి ప్రవీణ్ రావు, మాజీ పీఏ పోగుల తిరుపతి స్టేట్ మెంట్లను రికార్డు చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు వీరంతా అదే రోజు విచారణకు సిద్ధంగా ఉండాలని పేర్కొంటూ సిట్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. మరోవైపు కొద్దిరోజుల క్రితమే బండి సంజయ్ వ్యక్తిగత డ్రైవర్ రమేశ్ ను సిట్ పోలీసులు విచారణకు పిలిచి స్టేట్ మెంట్ రికార్డు చేసుకున్న సంగతి విదితమే అని మరోవైపు కేంద్ర మంత్రి బండి సంజయ్ సైతం తన వద్ద ఉన్న సమాచారాన్ని సిట్ ముందుంచాలని భావిస్తున్నారని వారు తెలిపారు.

# స్వచ్ఛ సర్వేక్షన్‌లో.. రామగుండం కార్పొరేషన్ ఉత్తమ ర్యాంక్




**గోదావరిఖని, జనంసాక్షి :** కేంద్ర ప్రభుత్వం గురువారం విడుదల చేసిన స్వచ్ఛ సర్వేక్షణ్ 2024-25 ర్యాంకుల్లో రామగుండం నగరం ఉత్తమ ర్యాంక్ సాధించింది. దేశవ్యాప్తంగా 4589 పట్టణాలతో పోటీ పడి 216 వ ర్యాంకు సాధించడం విశేషం. అలాగే తెలంగాణ రాష్ట్రం లోని 143 మునిసిపాలిటీలలో 28 వ స్థానంలో నిలిచింది. ఈ ఏడాది మల్కాపూర్ వద్ద నిర్మించిన ఎఫ్‌సిటిపి ఉపయోగంలోకి తీసుకు రావడంతో రామగుండం నగరంకు ఓడిఎఫ్ ప్లస్ ప్లస్ హోదా దక్కింది. రామగుండం నగరం మెరుగైన ర్యాంకు సాధించడానికి ఈ హోదా తోడ్పడింది. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుదలకు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కమిషనర్ (ఎఫ్ఎసి) జె. అరుణశ్రీ తీసుకున్న చర్యలు సత్ఫలితాలు ఇచ్చాయి. కాగా రామగుండం నగరం ఉత్తమ ర్యాంక్ సాధించడానికి కృషి చేసిన అధికారులు, సిబ్బందిని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కమిషనర్ (ఎఫ్ఎసి) జె. అరుణశ్రీ అభినందించారు.

జనంసాక్షి www.janamsakshi.org
శుక్రవారం 18 జూలై 2025

# బీహార్‌లో ఆందోళన కలిగిస్తున్న హత్యలు

- పట్టపగలే ఆస్పత్రిలో నేరస్తుడిని హతమార్చిన దుండగులు



పాట్నా, జూలై17 (జనంసాక్షి) : అసెంబ్లీ ఎన్నికల ముందు బీహార్‌లో హత్యల పరంపర ఆందోళన కలిగిస్తోంది. మొన్నటికి మొన్న బీజేపీ నేత, వ్యాపారవేత్త గోపాల్ ఖేమ్కా ఇంటి దగ్గరే హత్యకు గురయ్యారు. కారులో ఇంటికి చేరిన ఆయన్ను అతి సమీపం నుంచి తుపాకీతో కాల్చడంతో ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన నుంచి ఇంకా తేరుకోక ముందు తాజాగా గురువారం ఉదయం పట్టపగలు ఆస్పత్రిలో కరుడుగట్టిన ఒక నేరస్థుడ్ని ప్రత్యర్థి గ్యాంగ్ తుపాకులతో కాల్చి చంపింది. ఈ ఘటన రాష్ట్రాన్ని కుదిపేస్తోంది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నితీష్ ప్రభుత్వంలో ప్రజలకు భద్రత కరవైందని విపక్షాలు దుమ్మెత్తిపోస్తున్నాయి. కరుడుగట్టిన నేరస్థుడు చందన్ మిశ్రా వైద్యం నిమిత్తం పెరోల్‌పై జైలు నుంచి బయటకు వచ్చాడు. పాట్నాలోని పరాస్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. గురువారం ప్రత్యర్థి వర్గానికి ఐదుగురు సభ్యులు కలిగిన ముఠా ఆస్పత్రిలోని చందన్ మిశ్రా ఉన్న గదిలోకి ప్రవేశించి తుపాకులతో విరుచుకుపడ్డారు. బుల్లెట్లు దూసుకెళ్లడంతో చందన్ మిశ్రా అక్కడికక్కడే చనిపోయాడు. ఇక తుపాకీ శబ్దాలకు రోగులు, బంధువులు హడలెత్తిపోయారు. అనంతరం దుండుగులు అక్కడ నుంచి పరారయ్యారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీలో రికార్డ్ అయింది. బక్సర్ జిల్లా నివాసి అయిన చందన్ మిశ్రా కరుడు గట్టిన నేరస్థుడు. అతడిపై డజన్ల కొద్దీ కేసులున్నాయి. భాగల్పూర్ జైల్లో ఉంటున్నాడు. వైద్య చికిత్స కోసం పెరోల్‌పై పాట్నా ఆస్పత్రికి వచ్చాడు. అయితే ప్రత్యర్థి వర్గం కాల్చి చంపినట్లు పోలీసులు తెలిపారు. బాక్సర్ జిల్లా పోలీసుల సాయంతో నిందితులను గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ హత్యలో ఆస్పత్రి సిబ్బంది ప్రమేయం ఉందా? అన్న కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నట్లు సీనియర్ పోలీసు సూపరింటెండెంట్ కార్తీకాయ్ శర్మ పేర్కొన్నారు. చందన్ మిశ్రా గాయాలతో ప్రాణాలు కోల్పోయాడని చెప్పారు. నేరస్థులను పట్టుకుంటామని ఉప ముఖ్యమంత్రి విజయ్ సిన్హా హామీ ఇచ్చారు. ఇటువంటి సంఘటన దురదృష్టకరమని... దీనిపై సమగ్ర దర్యాప్తు జరుగుతుందని చెప్పారు. నేరస్థులను పట్టుకుని కఠినంగా శిక్షిస్తామని బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ అన్నారు. అయితే ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని, హత్యలకు సిఎం సమాదానం చెప్పాలని విపక్ష తేజస్వీ యాదవ్ డిమాండ్ చేశారు.

# శ్రీలక్ష్మి పిటిషన్‌పై విచారణ.. నేటికి వాయిదా

హైదరాబాద్, జూలై17 (జనంసాక్షి) : ఓబులాపురం అక్రమ మైనింగ్ కేసులో ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మి దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. సీబీఐ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్ కపాటియా వాదనలు వినిపించారు. ఓంఎసీకి అక్రమంగా మైనింగ్ లీజు అప్పగించారని అన్నారు. ఓఎంసీకి లీజు కేటాయించేలా శ్రీలక్ష్మి చొరవతీసుకున్నారని కోర్టుకు వివరించారు. పలు దరఖాస్తులు వచ్చినా ఓఎంసీకి లీజు వచ్చేలా చూశారని తెలిపారు. ఆమె అక్రమాలకు పాల్పడ్డారనడానికి ఆధారాలు ఉన్నాయని, సాక్ష్యాధారాలు పరిశీలించిన తర్వాతే సీబీఐ కోర్టు తీర్పు ఇచ్చిందని చెప్పారు. సబిత, కృపానందం కేసును తనకు అన్వయించుకోవడం సరికాదని.. శ్రీలక్ష్మి రివిజన్ పిటిషన్‌ను కొట్టివేయాలని కోరారు. వాదనలు విన్న ధర్మాసనం విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది.

# ప్రజల ప్రాణాలతో కల్తీకల్లు చెలగాటం

- కూకట్‌పల్లి ఘటనతో ప్రభుత్వం కళ్లు తెరవాలి
- కల్లు డిపోలకు లైసెన్సులు రద్దు చేయాలి
- దుకాణాలు మూసేయాలని ప్రజల డిమాండ్



హైదరాబాద్, జూలై 17 (జనంసాక్షి) : బిఆర్ఎస్ పాలకులు ముఖ్యంగా కెసిఆర్ పుణ్యమా అని హైదరాబాద్‌లో కల్లు దుకాణాలు తెరుచుకున్నాయి. ఎక్కడా కల్లు లేకున్నా హైదరాబాద్‌లో కల్తీకల్లు వ్యాపారం సాగుతోంది. దీనికి కెసిఆర్, బిఆర్ఎస్ పాలకులు బాధ్యులు. గ్రామాల్లో తాగడానికి కల్లు లేకున్నా హైదరాబాద్‌లో కల్తీకల్లు తాగి ఇటీవల పలువురు మృత్యువాత పడ్డారు. కూకట్‌పల్లి ఘటనతో కల్లు ఉత్పత్తిపై అనుమానాలు బలపడ్డాయి. గ్రామాల్లో సరిగా ఉత్పత్తి లేకున్నా హైదరాబాద్‌లో భారీగా కల్లు ఉన్నట్లు డిపోలు నడుపుతున్నారు. తాటి, ఈత చెట్ల నుంచి సీజన్ వారీగా మాత్రమే కల్లు వస్తుంది. ఒక్కో చెట్టు నుంచి గరిష్ఠంగా 12 లీటర్ల కల్లు తయారవుతుంది. వాస్తవానికి డిసెంబరు నుంచి కల్లు తీయడం మొదలు పెడతారు. జనవరి, ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల్లో కల్లు ఉత్పత్తి బాగా ఉంటుంది. మే, జూన్ నెలల్లో కల్లు ఉత్పత్తి తగ్గుతుంది. ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు నెలల్లో కల్లు ఉత్పత్తి ఉండదు. ఆ నాలుగు నెలల్లో గీత కార్మికులు తాటి, ఈత చెట్లను ఎక్కరు. కానీ.. నగరంలోని కల్లు డిపోల్లో మాత్రం అన్ని సీజన్‌లలోనూ నిరంతరాయంగా కల్లు అమ్మకాలు జరుగుతున్నాయి. సీజన్ లేనప్పుడు.. కల్లు ఉత్పత్తి కాకున్నా.. విక్రయాలు ఎలా సాధ్యమనేది ఎక్సైజ్ అధికారులకు తెలిసినా చెప్పడం లేదు. ఇటీవల కూకట్‌పల్లి ఘటనతో కల్లు దుకాణాలపై మళ్లీ ప్రజల్లో ఆందోళన వస్తోంది. వీటిని ఎత్తేయాలని కోరుకుంటున్నారు. ప్రజల ప్రాణాలు తీస్తున్న కల్లు దుకాణాలను నగరాల నుంచి ఎత్తేయాలని అంటున్నారు.

రాష్ట్రంలో 77.78 లక్షల ఈత, తాటి చెట్లు– ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. అత్యధిక చెట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లా రెండో స్థానంలో ఉంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అత్యధికంగా ఈత చెట్లు–న్నాయి. ఇక్కడ తాటిచెట్ల సంఖ్య తక్కువే. రాష్ట్రంలో 4,064 తాడి సహకార సంఘాలు ఉన్నాయి. వాటి పరిధిలో 4,697 కల్లు తయారీ కేంద్రాలున్నాయి. వీటిలో 1,95,391 మంది సభ్యులున్నారు. తాటిచెట్టు ఎక్కి కల్లు తీసి.. ఆ చెట్టుకిందనే విక్రయించుకోవడానికి ప్రభుత్వం ట్రీ ఫర్ ట్రేడ్‌లైసెన్స్‌లు ఇస్తుంది. ఇలాంటి లైసెన్స్‌లు పొందిన వాళ్లు రాష్ట్రంలో 29,272 మంది ఉండగా.. వాళ్లు 3,541 దుకాణాలను నడుపుతున్నారు. అధికారికంగా ఎక్సైజ్‌శాఖ ఈ లెక్కలు చెబుతున్నా.. అనుమతుల్లేని కల్లు దుకాణాలు అంతకు రెండింతలు ఉంటాయని అంచనా. రెండ్రోజులుగా జరుగుతున్న దాడుల్లోనూ హైదరాబాద్‌లో అనుమతి లేని కల్లు దుకాణాలు వెలుగులోకి వస్తున్నాయి. కల్తీకల్లు తయారీదారులు ఎక్సైజ్ సిబ్బందిని మామూళ్ల మత్తులో దింపుతున్నారు. దీంతో క్లోరల్ హైడ్రేడ్ మత్తులో కల్తీకల్లును తయారు చేసి ప్రజలను ముంచేస్తున్నారనే ఆరోపణలున్నాయి. గతంతో పోలిస్తే.. రాష్ట్ర వ్యాప్తంగా తాటి చెట్టు ఎక్కి.. కల్లు గీసే గీత కార్మికులు తగ్గిపోతున్నారు. 2023–24లో గీత కార్మికులకు 53 లక్షల తాటి, ఈత చెట్లు కేటాయించగా.. 2024–25లో కేటాయింపుల సంఖ్య 50 లక్షలకు పడిపోయింది. అంటే.. నిజాయితీగా కల్లు విక్రయించే వాళ్లకు పెద్దగా లాభాలు లేకపోవడంతో గీతకార్మికులు ప్రత్యామ్నాయాల వైపు దృష్టిసారిస్తున్నారు. కానీ, చెట్లే లేని చోట విచ్చలవిడిగా కల్లు కాంపౌండ్లు కొనసాగుతూ.. రూ.కోట్లలో వ్యాపారం సాగుతుండడాన్ని బట్టి.. కల్తీకల్లు ఏ స్థాయిలో విజృంభిస్తోందో అర్థం చేసుకోవచ్చు. అందుకు హైదరాబాద్ కల్లు దుకాణలే నిదర్శనం. వీటిని ఎత్తేస్తే తప్ప ప్రజల ప్రాణాలకు భరోసా లేదు.

# నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం

హైదరాబాద్, జూలై17 (జనంసాక్షి) : నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. దీంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. సాయంత్రం ప్రాంతంలో పలుచోట్ల వర్షం పడడంతో నగర ప్రజలు ఊరట చెందారు. కూకట్‌పల్లి, హైదర్‌నగర్, ఆల్విన్ కాలనీ, ప్రగతి నగర్, కాప్రా, ఈసీఐఎల్, సైనిక్‌పురి, మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్, తిరుమలగిరి, బొల్లారం, బోయిన్‌పల్లి, మారేడ్‌పల్లి, చిలకలగూడ, బేగంపేట, అల్వాల్ ప్రాంతాల్లో వర్షం పడింది. పలుచోట్ల రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వ, ప్రైవేటు– కార్యాలయాల నుంచి వచ్చే ఉద్యోగులు అసౌకర్యానికి గురయ్యారు.

## ఫోన్ ట్యాపింగ్‌పై వివరాలు ఇస్తా: బండి



హైదరాబాద్, జూలై 17 (జనంసాక్షి) : మాజీ సీఎం కేసీఆర్ చేసిన పాపాల వల్లే పోలీసుల నుంచి తనకు నోటీసులు వచ్చాయని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు రావాలని జూబ్లీహిల్స్ ఏసీపీ లేఖ రాసిన నేపథ్యంలో ఆయన స్పందించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో పోలీసుల నుంచి నోటీ–సులు వచ్చాయి. నాతో పాటు– నా కుటుంబం, సిబ్బంది ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. పడకగదిలో దంపతుల మాటలూ ట్యాప్ చేసి జీవితాలను నాశనం చేశారు. నాకు తెలిసిన, నా వద్ద ఉన్న సమాచారం పోలీసులకు తెలియజేస్తానని బండి సంజయ్ అన్నారు.

# దొంగ ఓటర్లను గుర్తిస్తారు

- పహల్గామం ఉగ్రవాదులను మాత్రం కనిపెట్టరు: ఓవైసీ



కామారెడ్డి, జూలై17 (జనంసాక్షి) : ఏఐఎంఐఎం అధ్యక్షుడు, పార్లమెంటరీ సభ్యుడు అసదుద్దీన్ ఒవైసీ జమ్మూ కాశ్మీర్ పహల్గాం ఉగ్రదాడి ఘటనపై మోదీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. తెలంగాణలోని బోధన్ పట్టణంలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడిన ఆయన.. కేంద్ర ఎన్నికల సంఘం బీహార్ ఓటర్ల జాబితాలో బంగ్లాదేశీయులు, రోహింగ్యాలు, నేపాలీలు ఉన్నట్టు– గుర్తించగలగినప్పుడు.. పహల్గాంలో 26 మంది హిందూ పర్యాటకులను దారుణంగా హత్య చేసిన ఉగ్రవాదుల్ని ఎలా కనుగొనలేకపోయారని ప్రశ్నించారు. బీహార్ లో విదేశీయులను గుర్తించగలుగుతారు.. కానీ, పహల్గాంలోకి ఉగ్రవాదులు ఎలా చొరబడ్డారు అనే దానిపై మాత్రం విచారణ ఉండదు. మీరు నిద్రపోతున్నారా..? మీ పరిపాలన కళ్లు మూసుకుని కూర్చున్నదా..? అని ఒవైసీ ప్రశ్నించారు. పహల్గాం దాడిపై దేశవ్యాప్తంగా జరిగిన 'ఆపరేషన్ సిందూర్' లో భాగంగా.. ప్రతినిధుల బృందంలో సభ్యుడిగా ఉన్న ఒవైసీ, ఈ ఆపరేషన్‌ను నిలిపి వేయకూడదని.. నలుగురు ఉగ్రవాదుల్ని గుర్తించే వరకూ ఆపరేషన్ కొనసాగాలని కోరారు. ప్రభుత్వం సమాధానం చెప్పే వరకూ తాను ఇలాంటి కఠిన ప్రశ్నలు అడగడం మానని హెచ్చరించారు. జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాపై కూడా విమర్శలు గుప్పించారు. జూలైలో మీరు మీ తప్పును ఒప్పుకుంటున్నారు. ఇది సెక్యూరిటీ– ఫెయిల్యూర్ అని చెబుతున్నారని మాకు తెలుసు. కానీ, దానికి పూర్తి బాధ్యత తీసుకుంటున్నారని చెప్పినట్టే సరిపోదు.. చర్యలు తీసుకోవాలని వ్యాఖ్యానించారు. ఉగ్రదాడిలో 26 మంది హిందూ పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని ఒవైసీ తీవ్రంగా తీసుకున్నారు. ఈ దాడిపై సమగ్ర విచారణ, దోషుల పట్ల కఠిన చర్యలు, భద్రతా లోపాలపై స్పష్టమైన సమాధానాలు ప్రభుత్వంతో అడుగుతానని స్పష్టం చేశారు.

# హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి ఊరట

- గచ్చిబౌలి పిఎస్ కేసు కొట్టివేత

హైదరాబాద్(జనంసాక్షి) : తెలంగాణ హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఊరట దక్కింది. రేవంత్ రెడ్డిపై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో నమోద్కెన ఓ కేసును హైకోర్టు కొట్టేసింది. కాగా, సొసైటి స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించారని 2016లో రేవంత్ రెడ్డి, ఆయన సోదరుడు కొండల్ రెడ్డిపై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లో పెద్దిరాజు అనే వ్యక్తి ఫిర్యాదు చేశాడు. పెద్దిరాజు ఫిర్యాదు మేరకు రేవంత్ రెడ్డి, కొండల్ రెడ్డిపై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టేయాలని రేవంత్ రెడ్డి 2020లో తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు జూన్ 20న తీర్పు రిజర్వ్ చేసింది. తాజాగా గురువారంఈ కేసు తీర్పు వెల్లడిరచింది హైకోర్టు. ఫిర్యాదుదారుడు చేసిన ఆరోపణల్లో సరైన సాక్ష్యాధారాలు లేకపోవడంతో రేవంత్ రెడ్డిపై గచ్చిబౌలి పీఎస్‌లో నమోద్కెన కేసును హైకోర్టు కొట్టేసింది.

# కాంగ్రెస్ పాలనలో రైతులకు తప్పని కష్టాలు



- ఎరువుల కొరతతో ఇబ్బందులు
- బ్లాక్ మార్కెట్లో విక్రయాలు
- బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ ప్రవీణ్ కుమార్

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో జులై 17 (జనం సాక్షి) : ఎరువుల కొరత వల్ల రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. గురువారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద రైతు సమస్యలపై ప్రవీణ్ కుమార్ మాట్లాడారు. రైతులు ముఖ్యంగా యూరియా కోసం రోజుల తరబడి నిరీక్షించిన యూరియా బస్తాలు దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదని విమర్శించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో కాంగ్రెస్ పార్టీ చెందిన డైరెక్టర్లు తమకు అనుకూలంగా ఉన్నవారికి ఎరువులు ఇప్పించుకుంటున్నారని పేర్కొన్నారు. అలాగే బ్లాక్ మార్కెట్లో యూరియా ఎరువులు అమ్ముతున్న వారు ఎవరైనా, రాజకీయాలకు అతీతంగా అలాంటి బ్లాక్ మార్కెట్లో వికరిస్తున్న వారిని గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు, పిడి యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగలేదని అన్నారు. కాంగ్రెస్ పాలన అంటేనే మోసపూరిత, రైతులను ఇబ్బందులకు గురి చేసే పార్టీ అని విమర్శించారు. రైతులకు వెంటనే సక్రమంగా యూరియా బస్తాలు సక్రమంగా పంపిణీ చేయకపోతే అన్ని మండలాల్లో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఎరువుల డీలర్ల షాపుల ముందు రైతులతో కలిసి ఉద్యమిస్తామన్నారు. అవసరమైతే జిల్లావ్యాప్తంగా రాస్తారోకో,ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అధికారులు హెచ్చరించారు.

# వల్లభనేని వంశీకి షాక్

- ముందస్తు బెయిల్‌పై మళ్లీ విచారించండి
- హైకోర్టుకు సుప్రీం ధర్మాసనం ఆదేశం



న్యూఢిల్లీ, జూలై17 (జనంసాక్షి) : అక్రమ మైనింగ్ కేసులో వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీం ధర్మాసనం పక్కన పెట్టేసింది. ఈ కేసులో వంశీకి ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేయాలంటూ ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ ధర్మాసనం అనుమతించింది. రాష్ట్ర ప్రభుత్వ వాదనలు వినకుండా ముందస్తు బెయిల్ ఇవ్వడాన్ని సుప్రీం తప్పుబట్టింది. ఈ క్రమంలో గన్నవరం వైసిపి నేత వల్లభనేని వంశీ ముందస్తు బెయిల్ పై మరోసారి హైకోర్టులో విచారణ చేపట్టాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. వంశీకి ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ ఏపీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు తప్పుబట్టింది. ఏపీ ప్రభుత్వ వాదనలు వినకుండా హైకోర్టు తీర్పు ఇచ్చినట్లు ప్రభుత్వం తరఫు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ సుప్రీంకోర్టుకు తెలిపారు. విచారించిన సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్ పై తాజాగా విచారణ చేపట్టాలని హైకోర్టును ఆదేశించింది. ఇరువురి వాదనలు విని మెరిట్స్ ఆధారంగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ప్రభుత్వం కౌంటరు దాఖలు చేసిన నాలుగు వారాల్లో విచారణ ముగించి తీర్పు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. వారం రోజుల్లో కౌంటరు దాఖలు చేస్తామని ఏపీ ప్రభుత్వం తరఫు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ తెలిపారు. ఈ పిటిషన్‌పై తాజాగా విచారణ చేపట్టాలని ధర్మాసనం ఆదేశించింది. కేసు మెరిట్స్‌లోకి, పీటీ–వారెంట్స్‌లోకి వెళ్లడం లేదని స్పష్టం చేసింది న్యాయస్థానం. ఇరువురు వాదనలు విని మెరిట్స్ ఆధారంగా నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర హైకోర్టును ఆదేశించింది సుప్రీం. వారం రోజుల్లో కౌంటర్ దాఖలు చేస్తామని ఏపీ ప్రభుత్వ తరఫు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ.. కోర్టుకు చెప్పారు. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసిన నాలుగు వారాల్లో విచారణ ముగించి తీర్పు ఇవ్వాలని ఏపీ హైకోర్టును సుప్రీం కోర్టు తేల్చిచెప్పింది. ఫిబ్రవరి 16న హైదరాబాద్‌లో ఉన్న వంశీని పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. గన్నవరంలో టీ–డీపీ కార్యాలయంపై దాడి, సత్యవర్ధన్ కిడ్నాప్ కేసు, భూ కబ్జా, నకిలీ ఇళ్ల పట్టాల కేసు ఇలా వివిధ కేసుల్లో దాదాపు 137 రోజుల పాటు– జైలులో ఉన్న వంశీ ఇటీ–వలే విడుదలయ్యారు. ఆయనపై నమోదైన కేసుల్లో కొన్నింటికి ముందస్తు బెయిల్, మరికొన్ని కేసుల్లో షరతులతో కూడిన బెయిల్ లభించడంతో ఈనెల 2న వంశీ విజయవాడ జైలు నుంచి బయటకు వచ్చారు.

# జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు

- అంతర్రాష్ట్ర బైక్ దొంగల ముఠా అరెస్టు
- నిందితుల్లో ఒక మైనర్
- 12 ద్విచక్ర వాహనాలు స్వాధీనం
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి): జల్సాలకు అలవాటు పడి బైక్ మెకానిక్ పేరుతో దొంగతనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర బైక్ దొంగల ముఠాను గురువారం జిల్లా పోలీసులు పట్టుకుని అరెస్టు చేశారు. ఇందులో భాగంగా ఎస్పీ అఖిల్ మహాజన్ జైనథ్ మండల కేంద్రంలో పలు విషయాలను వెల్లడించారు. జల్సాలకు అలవాటు పడి మెకానిక్ వృత్తిని అడ్డుగా ఉంచుకొని దొంగతనాలు చేస్తున్న ముఠాను పట్టుకోవడం జరిగిందన్నారు. బేల మండలానికి చెందిన సుమిత్ సకర్కర్ , ఇంకా సలీం మహారాష్ట్రకు చెందిన నఖతే కృష్ణతో కలిసి గ్యాంగ్‌గా ఏర్పడి ఆదిలాబాద్ వన్ టౌన్ బేల జైనథ్ కోర్పణ మండలాలలో దొంగతనాలు చేస్తూ, వాహనాలకు ఇంజన్లు మారుస్తూ ఇతరులకు అమ్ముతూ నేరాలకు పాల్పడడం జరిగిందని తెలిపారు. నిందితులందరినీ జైనథ్ పోలీసులు చాకచక్యంగా పట్టుకోవడం జరిగిందని అదేవిధంగా నిందితుల వద్ద నుండి వాహనాలను కొనుగోలు చేసిన వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం 12 వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.గురువారం ఉదయం 4:00 గంటల సమయంలో జైనథ్ ఎస్ఐ సిబ్బందితో కలిసి జైనథ్ మండల పరిధిలో రాత్రి గస్తీ నిర్వహిస్తున్న సమయంలో దీపాయిగూడా చౌరస్తా వద్ద ముగ్గురు వ్యక్తులు బైక్ పై అనుమానాస్పదంగా ప్రయాణిస్తూ కనిపించగా, పోలీసులు వారిని ఆపేందుకు ప్రయత్నించగా, వారు పారిపోవడానికి ప్రయత్నించారు. వెంటనే పోలీసులు వెంటపడుతూ వారిని పట్టుకుని వారిని విచారించగా ఏ–1 సుమిత్ సకర్కర్ (20) వృత్తి: మెకానిక్ గా పనిచేస్తూ, దహేగావ్ గ్రామానికి చెందిన మైనర్.

### స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలు

వీరితో పాటు ఏ 4 సలీం అనే వ్యక్తి తో కలిసి దొంగతనాలను చేయడం ప్రారంభించారు. అనంతరం వీరందరూ కలిసి గ్యాంగ్ గా ఏర్పడి మోటార్ సైకిల్‌లు చోరీ చేసి అవి డబ్బుగా అమ్మేలా ఒక పథకం రచించారు. ఏ–1 తన స్నేహితుడు మహారాష్ట్రకు చెందిన నఖతే కృష్ణ అనే మరో వ్యక్తిని కలిసి ఇదే పథకం వివరించి అతడిని కూడా చోరీలకు భాగస్వామిగా చేసుకున్నాడు. వారు మహారాష్ట్రలోని దుర్గడి గ్రామానికి వెళ్లి అక్కడి నుంచి కలిసి వివిధ ప్రాంతాలలో మోటార్ సైకిళ్లు దొంగిలించేవారు. దొంగిలించిన వాహనాలను స్క్రాప్ వ్యాపారులకు అమ్మే వారు. పోలీసులు మొత్తం 12 మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఏ–1,ఏ–3,ఏ–5 నిందితులను జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించడం జరిగిందని అదేవిధంగా ఒక మైనర్ ను జువెనైల్ హోమ్‌కు తరలించి ఏ–2,ఏ–6,ఏ–7,ఏ–8 నిందితులకు బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 35(3) ప్రకారం నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కేసు లో ప్రతిభ కనబరిచిన జైనథ్ సిఐడి సాయినాథ్, ఎస్ఐ గౌతమ్, సిబ్బంది వికాస్, నరేష్, లను ప్రత్యేకంగా ఎస్పీ అభినందించారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370